సంస్థాపకులు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

జ్యోతి

సంపుటి 20 | [illegible]బర్ 1982 | సంచిక 11

ఇదీ వరస...

హైజాకింగ్	8	డా॥ బి.ఎస్.ఎన్. మూర్తి
డబ్బు టు ది పవరాఫ్ డబ్బు (సీరియల్)	10	యండమూరి వీరేంద్రనాథ్
ఆ అనుభవం కావాలి	33	[illegible]. మోహన్ కుమార్
ని (శా) నీ (మినీ)	49	చెల్లూరి సీతారాజేశ్వరరావు
రేపు	51	సదానంద శారద
పందెం	63	మల్లాది వెంకట కృష్ణమూర్తి
మహా ఆకలి కథ	81	ప్రసేన్
చక్రభ్రమణం	84	ఓగేటి (సత్యవాద) ఇందిరాదేవి
కాంప్లికేటెడ్ కేస్	89	భాగవతుల సుబ్రహ్మణ్యం
స్త్రీ	97	ఎస్. సంజీవ్
సౌభాగ్యలత (సీరియల్)	110	కౌసల్యాదేవి రామశాస్త్రి


ఈ నెల నవలానుబంధం

జీవనరాగం

వై. శాంతి


జ్యోతి, పి. బి. నెం. 1824, హైదరాబాదు-20

ముఖచిత్రం : ఎస్ టి ఆర్ ప్రభ



అమృతాంజన్‌కే తెలుసు జలుబు బాధ
ఒక్కసారి రాసి చూస్తే
బాధ పూర్తిగా తగ్గిపోయి
నట్టు తెలిసి పోతుంది
బాధగా వుండే చోట
కొంచెం అమృతాంజన్
మర్దనా చేయండి మీ
జలుబు అప్పుడే తగ్గు
ముఖం పట్టేస్తుంది
మామూలైన ఇతర మందుల
లాగ కాక బాధవుండే చోట
అమృతాంజన్ పై చర్యవల్ల
శీఘ్రంగా గుణం అతి
త్వరగా ఇట్టే కలిగిస్తుంది
శక్తివంతమైన 10
ఔషధాలు చేరిన మందు
ఏ ఇతర బాధలను
కలిగించదు
85 సంవత్సరాల పైబడిన
ప్రసిద్ధిగల అమృతాంజన్
జలుబులు ఒంటి నొప్పులు
మరియు తల నొప్పులకు
కూడా బాగా పనిచేసి
అమోఘంగా నివారిస్తుంది
ఈ బాధలు అనుకోకుండా
వస్తాయి మరి అందుకే
చేతికి అందుబాటుగా
అమృతాంజన్ వుంచు
కోటం మంచిది ఎప్పుడు
అవసరమవుతుందో
మీ కసలు తెలియదు
AMRUTANJAN
PAIN BALM
అమృతాంజన్
శీఘ్రనివారిణి. నమ్మకమైనది. ఏ ఇతర బాధనూ కలుగచేయదు.
OBM 7654 TG

తొలిమాట



!! తుఫాను !!

జీవనదులకి వరదొస్తే కొన్ని వేల జీవాలు కొట్టుకుపోతాయి. తుఫానొస్తే పేద ప్రాంతాలన్నీ కొత్త నదులవుతాయి. క్షామం వస్తే మాడిపోతారు మిగతా జనం-ఆ రకంగా దేశ దారిద్ర్య నిర్మూలన జరుగుతోందిగాని మరోరకంగా జరిగే సూచనలే కనిపించడంలేదు....

కోటానుకోట్ల రూపాయల తుఫాను రుణ రూపంలో దేశాన్ని ముంచుతోంది మరోవైపు....రుణగ్రస్తమిదం దేశం....

అందరం సమానంగా చింతించే మరొకటి పెను (పార్టీ) తుఫాను.... తుఫాన్లో కొట్టుకుపోతూ, పోతూ, శవమైనా ఓటు పడేస్తుందేమోననే తాపత్రయపు తుఫాను ప్రచారం!! .... ప్రహసనమో ప్రమాదమో .... బాధ్యత మాత్రం అందరిదీ....

మహనీయుడు, కవి, పండితుడు, ఆంధ్ర సాహితీ సేవాలక్ష్య సాధకుడు శ్రీ నిడదవోలు వెంకటరావు గారికి జ్యోతి నివాళులర్పిస్తోంది.

తెలుగు వెలుగు, జ్యోతి దీపావళి ప్రత్యేక కాంతి పుంజం త్వరలో అచ్చయి మీ చేతుల్ని అలంకరిస్తుంది, చక్కని కథలతో మిమ్మల్ని ఆనంద పరుస్తుందని ఆశిస్తున్నాం.... ఎదురు చూడండి.... ..

చిరస్మరణీయమైన రోజు

ఆరు కోట్ల తెలుగు ప్రజలకు నవంబరు 1వ తేదీ చిరస్మరణీయమైన రోజు. 26 సంవత్సరాల క్రితం ఆ రోజున వారి చిరకాల కోరిక నెరవేరి తమదంటూ ఒక స్వంత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.

గత 25 సంవత్సరాల కాలంలో మనరాష్ట్రం వివిధ రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించింది.

1956లో కేవలం 56లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తికాగా, 1981-82 సంవత్సరంలో రెండు రెట్లకు పైగా 113 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించబడింది. ఈ కాలంలో బియ్యం సగటు హెక్టారు దిగుబడి కూడ రెండింతలుపెరిగి 4వేలకేజీలనుంచి 4,600కేజీలు ఉత్పత్తి అయింది.పారిశ్రామికరంగంలోకూడ గమనార్హమైన ప్రగతి సాధించబడింది. ప్రస్తుతం మనరాష్ట్రంలో 3 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. 1459 కోట్ల పెట్టుబడితో 341 భారీ, మధ్య పరిశ్రమలు పనిచేస్తున్నాయి. 1956లో 1200 లఘు పరిశ్రమలు ఉండగా ఈనాడు 2,53 లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ రు. 228 కోట్ల పెట్టుబడితో 23,000 లఘు పరిశ్రమలు పనిచేస్తున్నాయి.


బలహీన వర్గాలు, మహిళల సత్వర ఆర్థిక అభ్యున్నతి నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన కార్పొరేషనులు యిప్పటివరకు సంక్షేమ పథకాల నిమిత్తం రు. 148 కోట్లు ఖర్చుచేశాయి.

1978 నుంచి అనేక విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టారు. వాటిలో పంటల భీమా పథకం, పల్లెపల్లెకు బస్సు సౌకర్యం, ఉపాధి హామీపథకం, ఇంటింటికీ దీపం, గ్రామాలలో ఆదర్శ పాఠశాలలు, గుడిసెల భీమా పథకం మొదలైనవి ప్రముఖమైనవి. ఈ సంవత్సరం నవంబరు నుంచి ఎలిమెంటరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెడ్తున్నారు.

తెలుగు ప్రజల చరిత్రలో నవంబరు 1వ తేదీ ఒక కొత్త మలుపు. అది సౌభాగ్య సంపదలకు చిహ్నం.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధశాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్.

జ్యోతి



జ్యోతి నవంబర్ సంచిక ముఖచిత్రం ఆకర్షణీయంగా వుంది. కొత్త సీరియల్ చాలా హుషారుగా, చక్కగా వున్నది. డబ్బు టు ది పవర్ డబ్బు ఉత్సాహంగా సాగుతూ మంచి సస్పెన్స్‌లో సాగుతోంది. ఎపిలు బాగానే ఉన్నాయి.

సి.యస్. రాఘవరావు
మంచిర్యాల

జయసుధ ముఖచిత్రంతో వెలువడిన జ్యోతిలో శ్రీ పాలకోడేటి సత్యనారాయణరావుగారి నవల ఒక మాదిరిగా వున్నది. కొత్త సీరియల్ పాఠకులను హత్తుకోగలదనిపించింది. మొదటి భాగం చదివినే మర్డర్ కథ సందించిన జ్యోత్స్న ఇలియాస్ గారికి నా అభినందనలు. కథ చక్కని మలుపుతో సాగింది.

శ్యామల. ఎ.
విజయవాడ-2

నవంబర్ సంచికలో మర్డర్, స్మృతి మంటల్లో కథలు నాకు బాగా నచ్చాయి. హాండీకాప్ మినీ కథ శైలి బాగున్నది. యీ సారి కార్టూన్లు కడుపుబ్బ నవ్వించాయి. ఆణిముత్యాలు కవిత నా మనసులో నిలిచిపోయింది. నవలలో కొత్తదనం వున్నా అంతగా నచ్చలేదు.

కె. వి. రమణారావు
విశాఖపట్నం.

జ్యోతి మొత్తంమీద కథలు బాగున్నాయి. యీ సంచికలో కొత్త సీరియల్ సరదాగా సాగుతోంది. మీ (మా) జ్యోతి చిత్రకారులు శ్రీ గోపి, శ్రీ రాజేంద్రలకి నా అభినందనలు తెలుపవలసిందిగా కోరుచున్నాను. పాలకోడేటి తమ నవల్లో సారాంశమేమిటో స్పష్టంగా తెలియపరచలేదు. కథానాయకుడుకి కలలు అవసరమైనప్పుడే కాని మిగతా సమయాలలో కలలురావా? నాయకుడి భార్య కేరక్టర్‌ని గురించే కాదు, కథనం గురించే ఆయన ఉద్దేశం స్పష్టంగా లేదు.

కాటూరి రామశర్మ
తెనాలి.

మినీ కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ

హైజాకింగ్

బి.యస్.ఎన్. మూర్తి

తస్కర దేశానికీ, ముష్కర దేశానికీ మధ్య సరిహద్దు ప్రాంతంలో ఒక వజ్రం దొరికింది. తస్కర దేశం దాన్ని సొంతం చేసుకుంది. దాని గురించి ముష్కర దేశంలో ఆందోళన చెలరేగింది. పర్యవసానంగా కక్షలు. కావేశాలు, చిన్న చిన్న యుద్ధాలు రెండు దేశాల మధ్య చెలరేగాయి.

తస్కర దేశానికి రాజు 'దేశభక్త' అతను తన అనుచరులయిన కాకారావు కేకారావు, తోకారావులతో దేశాన్ని పరిపాలిస్తూండగా ఒక రోజు ఒక ఘోరం జరిగిపోయింది

దేశభక్తగారు దేశ సేవా కార్య నిర్వాహణలో మిత్రదేశాలు కొన్ని పర్యటిద్దామని విమానంలో బయలు దేరారు. దారిలో ముష్కర దేశానికి చెందిన దుండగులు కొందరు ఆ విమానాన్ని హైజాక్ చేసి తమ రాజ్యం చేర్చారు. ఒక్క దేశభక్తుని మాత్రం బందీగా ఉంచి మిగతా ప్రయాణీకుల నందరినీ వదిలిపెట్టేశారు.

సరిహద్దులో దొరికిన వజ్రాన్ని తమకిచ్చేస్తే దేశభక్తుడిని వదిలిపెడతామని వాళ్లు రాయబారం పంపించారు.

దేశభక్త అనుచరులు ముగ్గురూ తస్కర దేశంలో తర్వాత కార్యక్రమం గురించి చర్చించేందుకు అర్జంటుగా సమావేశమయ్యారు.

చర్చలు శిఖరాగ్రస్థాయిలో జరిగాయి.

దేశభక్తుని రక్షించుకోవటమా, వజ్రాన్ని దక్కించుకోవటమా అనే విషయంలో వివిధ రకాలయిన అభిప్రాయాలు వచ్చి వివాదం చెలరేగింది. ఎటూ తేలలేదు. ఆ గొడవ అలా అలా పెరిగి వజ్రం సంగతి ఎలా వున్నా ముందు సింహాసనం ఎవరు అధిష్ఠించాలన్న ఆలోచన వచ్చింది.

ఏదేమయినా ముందు ఈ విషయం ప్రజలకి తెలియజేసి వారి మద్దతుని సమీకరించాలన్న నిర్ణయానికొచ్చారు.

ఆకాశవాణిలో ఈ విషయం ప్రకటించబడింది. పత్రికలలో పతాక శీర్షికలతో ఈ వార్త ప్రచురింపబడింది. కాని- ప్రజల్లో ఎక్కడా ఎలాంటి అలజడి కలగలేదు. ఆసక్తి కనిపించలేదు.

దేశభక్తగారి అనుచరులు ఖంగు తిని ఏం చేయాలో పాలుపోక తలలు పట్టుకున్నారు.

బహిరంగ సభలు జరిపి ప్రజలకు నచ్చచెప్పే ప్రయత్నం కూడ చేశారు. ఆ ప్రయత్నమూ విఫలమయ్యింది. ప్రజలు పెదవి విరిచేశారు. దేశభక్త కాకపోతే మరొకడు రాజవుతాడని అరిచేరు. వజ్రం వున్నా పోయినా మా కడుపులు నింపేదేం లేదని తేల్చేశారు.

అనుచరులు ముగ్గురూ కాకా

లయ్యారు. మళ్ళీ రహస్య సమాలోచన చేశారు.

"మనం యుద్ధం ప్రకటిస్తే?"

"అమ్మో, వద్దు యుద్ధం అంటే ముందు వాళ్లు దేశభక్తని చంపేస్తారు. జీవుడు నిష్కారణంగా సెటిలయి పోతాడు. ఆ పాపం మనకొద్దు అలాగే కొన్నాళ్ళు వాళ్లకి బందీగా వుంటాడు. అంతే కదా!" అన్నాడు తోకారావు.

"మరి దేశానికి తక్షణం రాజు కావాలి. లేకపోతే పొరుగు దేశాలు మనమీద దాడిచేసే ప్రమాదం ఉంది.



అందుచేత నేను సింహాసనం ఎక్కి దేశాన్ని ఆ ఘోర విపత్తునుండి కాపాడు తాను." అన్నాడు కాకారావు.

అందుకుమిగతావాళ్లు వప్పుకోలేదు. దాంతో రాజు ఎన్నిక సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

ఈ వరస చూసి ముష్కరదేశ దుండగులకి విసుగెత్తి పోయింది. తస్కరదేశంవాళ్లు దేశభక్తని విడిపించుకునే ప్రయత్నం ఎంతకీ చేయక పోవడంతో అతన్నింక మేపడం అనవసరమనుకొని విడుదలచేసేశారు.

దేశభక్త జైల్లోంచి రాగానే అక్కడి నేలమీద మట్టిని తీసుకుని దాంతో నుదుట తిలకం దిద్దుకున్నాడు.

అక్కడివారు ఆశ్చర్యపోయి సంగతేమిటని అడిగారు.

"ఇన్నాళ్లూ మీ దేశంలో ఉన్నాను. మీ గాలి పీల్చాను. ఇక్కడి నీరు త్రాగాను. నాలో మీ దేశంమీద దేశభక్తి పెల్లుబికి పోయింది. అంచేత మీకు ద్రోహం చేయలేను. నన్ను మీరొదిలేసినాసరే యిక్కడే వుండి నా సర్వశక్తులూ వెచ్చించి మీ దేశానికి సేవ చేస్తాను" అన్నాడు దేశభక్త.

ఆ మాటలతో ముష్కరదేశ దుండగులకి మతి పోయింది. మా దేశంలో వద్దు. వజ్రంసంగతి దేవుడెరుగు. మా వజ్రాన్ని కాజేసినందుకు ముందు నిన్నక్కడికి పంపించెయ్యడమే నీ అనుచరులకీ, నీ ప్రజలకి తగినశిక్ష" అని అతడ్ని విమానం యెక్కించి మళ్లీ బలవంతంగా అతని దేశానికి పంపించేశారు.

యండమూరి వీరేంద్రనాథ్

సీరియల్

డబ్బు డబ్బు

జ్యోతి

(జరిగిన కథ)

(శివకైలాస్ బాంక్ సరికొత్త డైరక్టర్లలో టాటావాలా, రామ్మోహనరావు చేరిపోయారు. మొత్తం మునిగిపోయే వెబ్బతగల కండావుండాలని గాంధీని వుద్ధ రించడానికి అంజిరెడ్డి మహత్తరమైన ప్లాన్ వేసేడు— అంతే— గాంధీ పదో డైరెక్టరవడం — దాంతో బలాబలాల విషయమై ఓటింగ్- అందులో ఓటమి సమయంలో గాంధీకి లక్ష్మి సాయం లభించింది- టాటావాలా ఓటు రామ్మోహన రావుకి పడలేదు. గాంధీ మాటే గెల్చింది.... గాంధీ ఎదుట రామ్మోహనరావు!)

(ఇక చదవండి)

ఇద్దరూ వొకర్నొకరు చూసుకున్నారు. ఆ చూపుల్లో శతృత్వం లేదు. మిత్ర త్వమూ లేదు. ఆ రెండిటిలో ఏదున్నా-దాన్ని బైట పడనివ్వని లౌక్యం మాత్రం వుంది.

రామ్మోహనరావు ముందుకదిలి, "నీతో కొంచం మాట్లాడాలి, అలా బైటకి వెళ్దామా?" అన్నాడు గాంధీ తలూపాడు— అవతలి మనిషి మనసులో ఏ ముందో తెలుసుకోవాలంటే ఈ మాత్రం రిస్కు తప్పదు.

ఇద్దరూ కూర్చున్నాక కారు కదిలింది.

విదేశీ కారు అది.

తల్లి శవాన్ని బొద్దింకల బారినుంచి తప్పించటం ఎలా అని ఆలోచిస్తు న్నప్పుడు ఆస్పత్రికి వచ్చింది ఈ విదేశీ కారే. అందులోంచే హారిక దిగింది ఆరోజు. కలలో కూడా ఊహించలేదు ఆకారు ఎక్కుతానని! ఏమో-ఎవరు చెప్పొచ్చారు? ఇంకో మూడు నెలల్లో అల్లుడి హోదాలో ఆకారు తనదే అవు తుందేమో?.... అతడికి నవ్వొచ్చింది-

"ఎందుకు నీలో నువ్వే నవ్వుకుంటున్నావ్?"

"ఏం లేదు"

"గాంధీ-అసలు విషయంలోకి డైరెక్టుగా వస్తాను. ఈ రోజు బ్యాంక్‌లో జరిగిన విషయాలు మనిద్దరికీ అంత లాభసాటి అయినవి కావనే విషయం నీకు

తెలుసు. కేవలం వ్యక్తిగతమైన పట్టుదలతో ఇద్దరం ఇలా రెచ్చిపోతే నష్టపోయేది చివరకి మనిద్దరమే. పేపరు వర్తకం దార్లకి కాకుండా చిన్న చిన్న ప్రెస్సులకి ఋణాలు ఇవ్వటం మొదలు పెడ్తే మననష్టం లక్షల్లో వుంటుంది. అవునా"

గాంధీ మాట్లాడలేదు. రామ్మోహనరావు చెప్పేది నిజం అని అతడికి తెలుసు. అయినా అతడు ఆలోచిస్తున్నది దాని గురించి కాదు. రామ్మోహనరావు డిప్లమసీ గురించే. ఆయన మనస్సులో తన మీద కోపం, పగ, కసి, కుతకుతా ఉడుకుతున్నాయని తెలుసు. అయినా ఎంత శాంతిగా మాట్లాడుతున్నాడు! జీవితంలో పండి పోవటం అంటే ఇదేనేమో!

"మనిద్దరి మధ్యా వున్న పందెం వేరు. దాని గురించి మాట్లాడటం లేదు నేను. ఆగడువు పూర్తివటానికి ఇంకా రెండు నెలలు వుంది. దాని సంగతి వదలి పెట్టు. ఈ క్షణం నేనిలా మీ ఇంటికి వచ్చినిన్ను కారెక్కించు కొని ప్రతిమాలే అవసరం నాకేమాత్రమూలేదు. కేవలం ఇద్దరిమేలు కోరి నేనిలా చేస్తున్నాను. ఇది నా ఓటమి అని నువ్వు అనుకుంటే అది నీ పొరపాటు"

గాంధీ అప్పుడు మాట్లాడాడు. "....మనిద్దరి మేలు అన్నారు. సారీ. ఇందులో నామేలు ఏదీ లేదు. నేనెలాగూ పేపరుఫ్యాక్టరీ మూసేద్దామను కుంటు న్నాను. అందువల్ల బ్యాంకు ఎవరికి అప్పిచ్చినా నాకొచ్చే నష్టం ఏది లేదు" అన్నాడు శాంతిగా.


"ఫ్యాక్టరీ మూసేసి ఏం చేస్తావ్?"

"పందెం గడువులో యాభై లక్షలు సంపాదించటానికి ఇంకా ఏ యే మార్గలు వున్నాయో వెతుకుతాను" అంటూ నవ్వాడు.

"నాలుగు సంవత్సరలా పదినెలల్లో ఇరవై లక్షలు పూర్తిగా సంపాదించ లేనివాడివి-ఇంకో రెండు నెలల్లో ముప్పై లక్షలు సంపాదించగలవా?"

"చూద్దాం" అన్నాడు పైకి. కానీ లోలోపల ఆశ్చర్య పోయాడు. తను ఈ రోజు నాటికి ఎంత సంపాదించాడో ఇంత కరెక్టగా తెలుసుకో గలిగాడూ అంటే తన మీద అనుక్షణం ఓ కన్ను వేసే వుంచాడన్న మాట!

"పందెం సంగతి అలా వుంచితే నీకూ నాకూమధ్య ఏ వైరమూలేదు. ఆ విషయం ఒప్పుకొంటావా?"



"ఇప్పుడా ప్రసక్తి దేనికి?"

"బ్యాంక్‌ని వొకతాటిమీద నడిపించటానికి"

గాంధీ ఒకక్షణం ఊరుకొని. "మనం ఎటువెళ్తున్నాం?" అని అడిగాడు.

"ఎటైనా వెళ్ళాలా?"

"మీ ఇంటికి వెళ్దాం"

ఆ సమాధానానికి రామ్మోహనరావు విస్మయాన్ని బైటకి కనిపించ నివ్వకుండా, డ్రైవర్‌తో పోనిమ్మని చెప్పాడు.

"నాకు వొక్క విషయం మాత్రం అర్థం కావటం లేదు." కారు ఇంటి వైపు వెళ్తుంటే రామ్మోహనరావు అన్నాడు.

"ఏమిటది?"

"ఇంతవరకూ నాకు కుడి భుజంగా వ్యవహరించిన టాటా వాలా ఈరోజు అకస్మాత్తుగా నీ వైపు ఎలా తిరిగి పోయాడు?"

గాంధీకి లక్ష్మి గుర్తొచ్చింది. అతడిని తనవైపు తిప్పుకోవటానికి రెండు సంవత్సరాల పాటూ పడిన కష్టం జ్ఞాపకం వచ్చింది. ఇంత ముందు ఆలోచనతో

ఇలాటి అవసరం వస్తుందని తెలిసి, అప్పట్నుంచీ టాటా వాలని దార్లో పెట్టటానికి ప్రయత్నం చేసింది తల్చుకొంటుంటే ఆశ్చర్యం వేసింది. నిజంగా ఈ రోజు గానీ టాటా వాలా తమవైపు ఓటువేయకుండా వుండివుంటే తన ఓటమి ఎంత ఘోరంగా తయారయ్యేదో! ఆక్షణం ఎందుకో గాంధీకి—వేగంగా వెళ్తున్న ఆకారుని ఆపుచేసి దిగి, వెళ్ళి లక్ష్మిని చూడాలని పించింది'

అతడి ఆలోచనల్ని భగ్నం చేస్తూ రామ్మోహనరావు అన్నాడు. "బిజినెస్సులో స్నేహం ఏమిటి అని అంటారుగానీ, ఎంత చేసేను నేను ఆ టాటా వాలాకి! సర్వం మరిచి ఈ రోజు అతడు ఆ అంజిరెడ్డి వైపు తిరిగి పోయాడు. హూ! చూస్తాను. ఏరోజైనా దీనికి నేను సమాధానం చెప్పక పోతానా?" తనలో తనే అనుకుంటున్నట్టు ఆయన అంటున్న మాటల్ని గాంధీ తాపీగా విన్నాడు. ఇక డైరెక్టుగా ఆయన ఇస్తున్న హింట్ అర్థమైంది. 'నువ్వూ నేనూ ఒకటైతే ఈ టాటా వాలాలూ—అంజిరెడ్లూ ఎంత?' అని పరోక్షంగా చెబుతున్నాడు. కొద్దిగా బిగిస్తే- సంపాదించిన ఇరవై లక్షలూ చాల్లే - నాకూతుర్నిచ్చిచేస్తాను' అనేటట్టూ వున్నాడయన.

గాంధీకి ఈ వూహ ఎందుకో అనుకున్నంత ఆనందాన్ని ఇవ్వలేదు. పందెం గెలుస్తే ఈయన కూతుర్ని స్వీకరిస్తాడు లేక పోతే లేదు అంతే! ఇందులో రాజీ ప్రసక్తి లేదు.

మరో అయిదు నిముషాల్లో కారు రామ్మోహనరావుగారి ఇంటి ముందు ఆగింది. కారు దిగి గాంధీ లోపలికి నడవ కుండా వరండాలోనే ఆగి పోయాడు. వరండా అంచున వరసగా పూల కుండీలున్నాయి. దూరంగా గేటు దగ్గిర గూర్ఖా నిలబడి వున్నాడు. మాలీ ఓ చెట్టువక్కన చీకట్లో ఏదో పని చేస్తున్నాడు. వొక నౌఖరు వరండాకి అటు చివర సోఫా తుడుస్తున్నాడు.

"మీదగ్గర ఇంకో ముసలి నౌఖరుండాలి ఏడీ?" అని గాంధీ అడిగాడు. అతడు ఎందుకు అడుగుతున్నాడో తెలియక "ఎవరు -లక్ష్మయ్యా?" అన్నాడు. ఈలోపులో లోపల్నుంచీ ట్రేతో లక్ష్మయ్య వచ్చాడు.

అందరూ వారివారి స్థానాల్లో ప్రేక్షకుల్లా నిలబడి వుండగా గాంధీ రామ్మోహనరావుతో అన్నాడు. "మీకూ నాకూ మధ్య శతృత్వం లేనిమాట నిజమే.

ఇంకో రెండు నెలల్లో నేను ముప్పై లక్షలు సంపాదించగలనా లేదా అన్నది కూడా అనుమానమే! కానీ ప్రస్తుతం మాత్రం నేను మీకన్నా వొకమెట్టు ఎక్కువలో వున్నానన్న మాట యదార్థం. దానికి ఈరోజు బాంక్‌లో జరిగిన ఓటింగే ఋజువు! నేను ఇక మీకు ఏవిధంగాకూడ అడ్డురాను. రెండునెలల్లోపులో యాభై లక్షలూ సంపాదించిన పక్షంలో వస్తానంతే. అయితే, ఈ రోజు నుంచీ మన ఇద్దరి మధ్యా శతృత్వం చెదనటానికి నేను వప్పుకొనే ముందు మీరు నేను చేసే వొక చర్యకి వప్పుకోవాలి"

"ఏమిటిది" అనుమానంగా అడిగాడు రామ్మోహనరావు.

గాంధీ వెంటనే జవాబు చెప్పలేదు. చుట్టూ చూసేడు, తరువాత రామ్మోహనరావు వైపు తిరిగి అన్నాడు. "వొకరోజు నేను బికారిగా వుండి మీ అమ్మాయితో పెళ్ళి పందెం కట్టేను. ఆ పందేన్ని మరిచి మీరు మీ అమ్మాయికి పెళ్ళి చూపులు ఏర్పాటు చేసారు. నిస్సహాయత తప్ప మరేమీ తోడు లేక నేను వొంటరిగా వచ్చి దీన్ని యెదుర్కోబోతే, ఆ సాయత్రం మీరిక్కడే-అందరి ముందు నన్ను మెడ పట్టుకొని క్రిందికి-ఇదిగో ఆ పూల మొక్కల పక్కకి తోసేసారు రామ్మోహనరావు గారూ! జ్ఞాపకం వుందా? ఈ సారి మీరు మెడవంచండి వొకసారి-వొకేసారి ముమ్మల్ని కూడా మీ నౌఖర్ల ముందు అలానే తొయ్యనివ్వండి చాలు. దాంతో పాతవైరాలు మర్చిపోదాం. ఓ కే"

అతని మాటలు ఇంకా పూర్తికాలేదు. రామ్మోహనరావు మొహం ఎర్రగా మారిపోయింది. మనిషి ఆవేశంతో నిలువెల్లా వణికిపోసాగేడు. తర్జని చూపిస్తూ "యూ-గెటౌట్ ఫ్రం హియర్" అని గొంతు పగిలిపోయేలా అరిచాడు.

గాంధీ రెండు జేబుల్లో చేతులు పెట్టుకుని, తాపీగా మెట్లుదిగి బైటకి వచ్చి రోడ్డుమీద వెళ్తున్న టాక్సీని ఆపి ఎక్కి ఇంటివైపు సాగిపోయాడు.

26

రాష్ట్రంలో వ్యవహారాలు కొద్దికొద్దిగా విషమించసాగినయ్. నోటు పుస్తకాలు అందక విద్యార్థులు చేస్తున్న ఆందోళనకి ప్రజల సానుభూతి లభించ సాగింది. దానికితోడు టెక్స్ట్ పుస్తకాలు సకాలంలో ప్రింటు కాక మరో తలనొప్పి వ్యవహారంగా తయారయ్యాయి,

ఈ పరిస్థితి చూస్తూంటే ముఖ్య మంత్రికి మతిపోసాగింది. కాగితం విల్వలు సంతృప్తికరంగానే వున్నాయి. కాగితాన్ని ఉత్పత్తి చేసేవాళ్ళు తక్కువ ధరకి ఇవ్వటానికి సిద్ధపడ్తున్నారుకూడా, అయినా నోటు పుస్తకాలు దొరకటం లేదు. కారణం ఎక్కడుందో తెలుసుకొనేపాటి సమయం ఇవ్వకుండా ప్రతిపక్షం బంద్‌ల మీద బంద్‌లు నిర్వహిస్తూంది. అల్లర్లూ-పోలీసు కాల్పులూ మామూలే. కేంద్రంనుంచి అప్పుడే ఒక బృందం పర్యవేక్షణ పేరుతో వచ్చేసింది. ఇదంతా తన చాపక్రింద నీరు తేవటానికే అని అని ముఖ్య మంత్రికి తెలుసు. ఈ తప్పంతా హోమ్ మినిస్టర్‌ది అని అటు తోసెయ్యటానికి ప్రయత్నించసాగాడు.

హోం మినిస్టర్ సంస్కారవాది. తక్కువ స్థాయి నుంచి కష్టంమీదా పైకి వచ్చినవాడు, తెలివితేటలూ సామర్థ్యమూ వున్నవాడు. అతడికి తెలుసు- ఈ సంక్షోభానికి అంతటికీ కారణం విద్యామంత్రి చేతకానితనం అని! కేవలం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వటం తప్ప అతడేమీ చేయటంలేదు అని!!

సమస్య త్వరలో తీవ్రతరం కాబోతూంది. చిన్న పిల్లలకి నోటుపుస్తకాలు అందివ్వలేని ప్రభుత్వం అంటే ఎవరికీ సానుభూతి వుండదు. దానికారణంగా జరిగే అల్లర్లకి ప్రజల సపోర్టుకూడా వుంటుంది. దీన్ని అణచటం కష్టం. కానీ దీనికంతటికీ కారణం తనే అని అందరూ అనుకొంటారు. ఈ దెబ్బతో తనూ, ముఖ్యమంత్రీ దాదాపు సన్యాసాశ్రమం స్వీకరించాల్సిందే!

అప్పుడర్థమైంది అతడికి విద్యామంత్రి ఎత్తు.

విద్యామంత్రికి అంజిరెడ్డి సపోర్టు వుందని తెలుసు. అలాగే ముఖ్య మంత్రికి రామ్మోహనరావు సపోర్టు వుంది.

మరి తనకి ఎవరు సపోర్టు?

ఈ పేపరు పరిశ్రమ సంక్షోభంలో తనని ఆదుకొనే వాళ్ళెవరు?

అతడితో పేరు స్ఫురించింది.

గాంధీ.

o o o

ఆ మరుసటిరోజు ఎక్కడికో వెళ్తూ గాంధీ మెట్లు దిగుతూవుంటే "గుడ్ మార్నింగ్ సార్" అని వినబడింది. చూస్తే వార్డ్‌బోయ్.

"నన్ను గుర్తుపట్టారా సార్" అన్నాడు.

గాంధీ తలూపి "చాలాకాలం అయిందికదూ. దాదాపు ఐదు సంవత్సరాలు" అన్నాడు.

''అవున్సార్''

ఇద్దరూ కారు దగ్గిరకి నడిచారు.

''ఏం చేస్తున్నావ్ ఇప్పుడు?'' గాంధీ అతడిని అడిగాడు.

''న్యూస్ పేపర్లు ఇస్తున్నాన్సార్ ఇంటింటికీ తిరిగి''

గాంధీ విస్మయంతో, "అదేమిటి? ఆస్పత్రిలో నీదిమంచివుద్యోగమేగా!" అన్నాడు. అక్కడ దొరికే పై రాబడి అంత వుండదు. ఇక్కడ పేపరు అమ్మకం మీద కమీషను.

''అక్కడ నాకూ పెద్ద డాక్టరుగారికీ గొడవైంది సార్''

''ఎందుకని''

''ఆయన పేషెంటు దగ్గిర డబ్బులడిగాడని రిపోర్టు చేసాడు''.

గాంధీ తల తిరిగిపోయింది. "ఇంత మంచివాడివి ఎప్పుడయ్యావోయ్?'' అన్నాడు. అతడి మాటల్లో వెటకారం వినబడిందేమో తెలీదు కానీ - బోయ్ మాత్రం వెంటనే సమాధానం చెప్పలేదు. దించిన తల నెమ్మదిగా ఎత్తి ''మీ వల్లనే సార్'' అన్నాడు.

గాంధీ అర్థంకానట్టు ''నావల్లనా'' అన్నాడు.

''ఆరోజు ఎటువంటి పరిస్థితుల్లో మీరు నా వద్దకు వచ్చారో తెలుసు సార్. అలాంటి శవానికికూడా నేను 'మామూలు' అడిగాను అంటే నామీద నాకే అసహ్యం వేసింది. దీనికన్నా ముఖ్యకారణం ఇంకొకటికూడా వున్నది సార్. అదికూడా మీరే! మిమ్మల్ని ఆరోజునుంచీ నేను గమనిస్తూనే వస్తున్నాను. లక్ష్మిగారు మా పేటలోవున్న రోజుల్లో మీగురించి చెప్తువుండేది. నేనూ ఎనిమిదో క్లాసు వరకూ చదువుకున్నాన్సార్. నీతీ నిజాయితీల్తో ఇంత పైకి వచ్చిన మిమ్మల్ని చూసీ, మీతో నన్ను పోల్చుకొని - ఎప్పుడూ నేను సిగ్గుపడేవాణ్ణి. అప్పట్నుంచే లంచాలు తీసుకోవటం - మామూళ్ళడగటం మానేసాను. అంతే కాదు నాకు తెలిసినవాళ్ళెవరైనా అలాటి పనిచేసినా వద్దనేవాణ్ణి. . ఉద్యోగం పోయింది. పోతేపోనీండిసార్. ఇప్పుడు తృప్తిగావుంది. ఇంటింటికీ తిరిగి పేపర్లు ఇస్తున్నాను''.

గాంధీ స్తబ్ధుడయ్యాడు. వింటున్నది కలో నిజమో అర్థంకాలేదు. ఒక మనిషి ప్రవర్తన తాలూకు ప్రభావం మరో మనిషి జీవితంమీద ఇంత లా వుంటుందంటే అతడికి వెంటనే నమ్మశక్యం కాలేదు. నెమ్మదిగా తేరుకున్నాడు. "నువ్వు నా వల్ల మారినా- ఎవరివల్ల మారినా- నీ మార్పుమాత్రం నాకు సంతోషంగా వుందోయ్'' మనస్ఫూర్తిగా అన్నాడు.

''నాకు మీనుంచి చిన్న సాయం కావాలిసార్''

''ఏమిటి?''

' ప్రొద్దున్నే ప్రతీ ఇంటికీ వెళ్ళి పేపరు ఇవ్వటం ఆలస్యం అవుతూంది నాకు. మిగతావాళ్ళు తెల్లవార్నే ఇస్తూంటే నువ్వెంత ఆలస్యంగా ఎందుకిస్తున్నావ్? ఇలా అయిన పక్షంలో కుర్రాణ్ణి మార్చేస్తాం అని కోప్పడుతున్నారు అందుకని ఒక అయిదొందలు బ్యాంకునించి అప్పుగా ఇప్పిస్తే ఓ సైకిల్ కొనుక్కొంటాను.''

గాంధీ నవ్వి ''బ్యాంకునుంచి నీకు అప్పు ఇప్పించే ప్రయత్నం చేయటంకన్నా ఆ అయిదొందలూ నేనివ్వటమే సుఖం. నీకు మా బ్యాంకుల గురించి ఏమీ తెలిసినట్టులేదు'' అంటూ పర్సులోంచి డబ్బు తీసాడు. అతడు అప్రయత్నంగా అడుగు వెనక్కివేస్తూ ''వద్దుసార్. అసలు నేను మీ దగ్గిర డబ్బు తీసుకోవటానికి రాలేదు'' అన్నాడు.

గాంధీ చాలాసేపు వప్పించిన మీదట తీసుకున్నాడు. ''సార్! మీరేమీ అనుకోనంటే వాయిదాల పద్ధతిలో తీర్చుకుంటాన్సార్. కాదనకండి'' అన్నాడు.

''నువ్వు నిజాయితీగా బ్రతుకుతానంటే అందుకు సహకరించే వాళ్ళలో నేను మొదటివాణ్ణి. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్'' భుజంతట్టాడు గాంధీ.


వార్డ్ బోయ్ నమస్కారం పెట్టి వెళ్ళిపోయాడు. గాంధీకి ఇది చాలా చిత్రమైన అనుభవం. ముందు నమ్మశక్యం కాలేదు. కానీ నెల తిరిగేసరికల్లా వార్డ్ బోయ్ యాభై తెచ్చి ఇవ్వటంతో మనుష్యులమీద తిరిగి నమ్మకం కుదిరింది. తను నివసిస్తున్న ప్రపంచానికీ - దీనికీ ఎంత తేడా! అనుకున్నాడు

o o o

పది రోజులు గడిచినయ్. ఈ పది రోజుల్లోనూ రాష్ట్రంలో పరిస్థితి మరింత విషమించింది.

ముఖ్యమంత్రి ఢిల్లీ హైద్రాబాద్ ల మధ్య షటిల్ లా తిరుగుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా స్ట్రయిక్ మొదలయింది. పత్రికల్లో ప్రభుత్వ అసమర్ధత గురించి ఎడిటోరియల్స్ వ్రాయబడుతున్నాయ్ :


ముందు అనుకున్న ప్రకారం అయితే రామ్మోహనరావు ఆ వర్గపు ప్రతినిధులతో ముఖ్యమంత్రిని కలుసుకొని, పేపరు దర అయిదు కాదం



కొత్తది

క్లినిక్ స్పెషల్

కాని మీరు వదిలించుకోవల్సింది ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండు అయితే మీకు కావల్సిన షాంపూ, క్లినిక్ ని మించినదై ఉండాలి మరి



క్లినిక్ మీ చుండుపై పనిచేసిందని, మీకు సరిగా సరిపడిందని మాకు తెలుసు. అయితే ఓ పటాన లొంగని తీవ్రమైన చుండుగల వారున్నారన్న సంగతీ మాకు తెలుసు.

అందుకే ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండును తొలగించేందుకు కొత్త సూత్రీకరణను ప్రవేశపెట్టాం. క్లినిక్ మించినదది...దాని పేరు క్లినిక్ స్పెషల్. ఆ! ఇప్పుడు రెండు క్లినిక్ షాంపూలు ఉన్నాయి. మామూలు చుండుకు క్లినిక్... ఓ పటాన లొంగని తీవ్రమైన చుండుకు క్లినిక్ స్పెషల్. ఇక ఈ రెండింటి కలయిక చుండు సమస్యలన్నింటికీ నివారణే మరి.

హిందుస్తాన్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన

…గిస్తున్నట్టు ప్రకటించాలి. ఈ చర్చ పట్ల ముఖ్యమంత్రి తన హర్షం వెలిబుచ్చాలి. వెంటనే స్టాకు మార్కెటులోకి రిలీజు కాబడాలి. దాంతో ముఖ్యమంత్రి పరపతి పెరుగుతుంది. అంతకన్నా ముఖ్యంగా, సగం మిల్లులు మూతపడి, రామ్మోహనరావుకి లాభాలు పెరుగుతాయి వచ్చే సంవత్సరం ఎలాగూ ధర పదిశాతం పెంచుతాడు కాబట్టి.

ముఖ్యమంత్రికీ తనకీవున్న "మంచి" సంబంధాల దృష్ట్యా ఈ పని ఎప్పుడో చేయవల్సింది రామ్మోహనరావు. కానీ అతడిని గాంధీ బ్యాంక్ మీటింగ్‌లో అమితంగా చెదరగొట్టేసేడు. దాంతో ఇప్పుడు రామ్మోహనరావు వెనక్కి తగ్గాడు.

అతడు ఇప్పుడు ముఖ్యమంత్రికి ఒక షరతు పెట్టాడు. ఆయన ఢిల్లీ వెళ్ళి బ్యాంక్ డైరెక్టర్లతో రామ్మోహనరావు "తరపున" మాట్లాడితే, తను పేపరు ధర తగ్గించేటట్టు చూస్తానని! చాలా సులభంగా తేలిపోతుందనుకున్న ఈ సమస్య ఇలా మలుపు తిరిగేసరికి పాపం ముఖ్యమంత్రి "శాండ్‌విచ్" ఐపోయాడు. ఇన్ని కోడిపందాలు తెరవెనుక జరుగుతున్నాయని తెలియని ప్రజలు, అసలు బ్యాక్‌గ్రౌండ్ తెలుసుకోకుండా దున్నపోతుల్లా అలజడిచేస్తూనే వున్నారు.

"తొందరగా తయారవ్వు. ఈ రోజు పెద్ద పార్టీ. నువ్వు వూహించలేనంత గొప్పది ఇస్తున్నాను."

"ఎందుకు" అంది లక్ష్మి.

"టాటా వాళ్ళని చాలాగొప్పగా 'ఫూల్' చేసినందుకు"

"చేసిన ప్రతీ సాయానికి బదులు తీర్చుకోవటంనీ వ్యాపార లక్షణమైందా?" అంటూ నవ్వింది

వాడు కూడా నవ్వి "తయారవ్వు" అన్నాడు

సరిగ్గా అరగంట తర్వాత వాళ్ళిద్దరూ నగరంలోకెల్లా ఖరీదైన హోటల్లో వున్నారు.

షాండ్లియర్ వెల్తురు నీడల్ని అదృశ్యం చేస్తోంది. [illegible] [illegible] లో [illegible] ఆర్కెస్ట్రా [illegible] కదుల్తున్నాయి. అక్కడ వెయిటర్లు [illegible] [illegible] సైలెంట్ గా వున్నారు

ముందు సూప్‌కి ఆర్డరిచ్చారు గాంధీ.

"ఎలా వుంది వాతావరణం?"

"ముందుకన్నా చాలా [illegible] పిక్చర్‌పోస్టులు చూస్తున్నావ్‌గా" అంది లక్ష్మి [illegible] [illegible] [illegible] చాలా ప్రోత్సాహకరంగా వుంది.

[illegible] [illegible] చాలా గొప్పగా తయారైంది" అన్నాడు గాంధీ.

"మనకి తలనొప్పి ఏముంది? మనకి ఒకరకంగా మంచిదే. ధర పెరగొచ్చు కూడా"

"ఏమో? ప్రభుత్వం మనమీద ధర తగ్గించమని వత్తిడి తెస్తే"

"అప్పుడు చూసుకుందాంలే" అంటూ తేలిగ్గా తీసేసింది లక్ష్మి. గాంధీ చేతివేళ్ళ మధ్య స్పూన్‌ని తిప్పుతూ, ఆమె కళ్ళలోకి చూడకుండా నెమ్మదిగా అన్నాడు.

"అంతవరకూ రానివ్వకుండా మన ఫ్యాక్టరీని ఇప్పుడే మూసేద్దాం అనుకుంటున్నాను లక్ష్మి"

అతడామాట అంటున్న సమయానికి ఆమె స్పూన్‌తో సూప్ నోటిదగ్గిరకి తీసుకోబోతుంది. ఆ చెయ్యి మధ్యలోనే ఆగిపోయింది. వంచిన తలని నెమ్మదిగా - చాలా నెమ్మదిగా పైకెత్తింది. అతడు చెప్పిన దానిని అర్థం చేసుకోవటానికి ఆమెకి అంతసేపు పట్టింది. చెయ్యి అప్రయత్నంగా క్రిందికి జారిపోయింది.

"ఏమిటీ!" అని మళ్ళీ తను విన్నది నిజమో కాదో అని తెలుసుకోవటం కోసం ఇంకొకసారి "ఏమిటీ?" అని తిరిగి ప్రశ్నించింది.

గాంధీ తిరిగి చెప్పాడు. అతడికి ఆమె మొహంలోకి చూడటానికి భయంగావుంది. స్పూన్‌వైపు చూస్తూ మాట్లాడుతున్నాడు.

"ఫ్యా... ఫ్యాక్టరీని మూసేస్తున్నావా? ఎందుకు?"

"అవన్నీ చాలా లోతైన రాజకీయాలు లక్ష్మీ! అసలు.."

అతడి మాటలు ఇంకా పూర్తికాకుండానే ఆమె హెచ్చు స్వరంతో "నాకు తెలియని అంతలోతైన విషయాలు ఏమున్నాయి?" అని ప్రశ్నించింది. ఈ విషయం పట్ల ఆమె ఇంత షార్ప్‌గా రియాక్ట్ అవుతుందను కోలేదు అతడు. "ఈ స్ట్రైకు రామ్మోహనరావు చేయిస్తున్నాడు లక్ష్మీ. పేపరు ధర తగ్గించి - దాని మూలంగా తన ప్రత్యర్థి వర్గపు మిల్లుని మూసేయించటానికి - ఇదో ఎత్తు"

"కానీ నువ్వు చేస్తున్న పని మిల్లు మూసెయ్యటమేగా" అందామె. ఆమె మొహం అప్పటికే ఎర్రబడింది. ముక్కు పుటాలు అదురుతున్నాయి. గాంధీకి ఆమె ఆ ఫ్యాక్టరీని ఎంతగా ప్రేమిస్తుందో- కంటిరెప్పలా ఎంతలా చూసుకుంటుందో తెలుసు. అందుకే అనునయిస్తున్నట్టు అన్నాడు. "చూడు లక్ష్మీ - అతడి చదరంగపు ఎత్తువల్ల మూసెయ్యటం వేరు- మనమే మూసెయ్యటం వేరు. అలా మూసెయ్యటం వల్ల కొంతపాటి నష్టం వస్తుంది నిజమే. కానీ రామ్మోహనరావు మీద మానసికంగా దెబ్బ కొట్టగల్గుతాం."

"నాన్సెన్స్" అరిచిందామె.

"కొంచం నెమ్మదిగా మాట్లాడు ప్లీజ్!" చుట్టూ చూస్తూ అన్నాడు.

"యూ- అండ్ యువర్ హిపోక్రసీ. ఐ హేట్ దెమ్"

హోటల్లో అందరూ ఆ అరుపుకి ఇటు చూసేరు. ఆమె మాత్రం గాంధీనే సూటిగా చూస్తూ అన్నది. "కొద్ది కాలం పాటు మాత్రమే మనం మూసేస్తాం. మనకి "కొద్దిపాటి" నష్టమే వస్తుంది. కానీ గాంధీ -ఖరీదైన హోటల్లో నీ సూపూ ఆగదు- నీ బెడ్ రూమ్‌లో ఎయిర్ కండీషనరూ ఆగదు. కానీ నీ ఫ్యాక్టరీని నమ్ముకొని కడుపులు పట్టుకొని అడవి మధ్యలో కాపరానికొచ్చిన కార్మికుల మాటేం చేస్తావ్? వాళ్ళకి ఫ్యాక్టరీ లేనపుడు కూడా జీతాలు ఇస్తావా? మీమీ పట్టుదలల మధ్యలో వాళ్ళ కడుపులు కొడ్తావా?"

గాంధీకి ఈ మాటలకి కోపం వచ్చింది. "లెఫ్టిస్టు డైలాగులు చెప్పక" అన్నాడు విసుగ్గా.

"నా ప్రశ్నకి సమాధానం అదికాదు" అదే స్వరంతో అంది లక్ష్మి. "ఒక ఫ్యాక్టరీ జనరల్ మానేజరుగా, శిధిలావస్థలోవున్న ఒక మిల్లుని బాగుపర్చిన వ్యక్తిగా, నా కార్మికుల తరపున ఈ ప్రశ్న అడగటానికి నాకు ఎప్పుడూ ఆ హక్కువుంది. ఇష్టం వచ్చినపుడు తెరిచి, ఇష్టం లేనప్పుడు మూసెయ్యటానికి ఫాక్టరీ నీ వంటిల్లు కాదు."

"కానీ ఫాక్టరీ కొనసాగిస్తే పేపరు ధరలో అయిదు శాతం రాయితీ ఇవ్వాల్సి వస్తుంది లక్ష్మి. అర్థం చేసుకోవేం?"


"అయిదు కాకపోతే - పది శాతం ఇస్తాం. ప్రతీక్షణం ఆ ఫ్యాక్టరీలో తిరిగే నాకు చెప్తున్నావా నువ్వు- మనకి లాభం శాతం ఎంతో - ఎంత రాయితీ ఇవ్వొచ్చో—...."

"అయిదు శాతం ధర తగ్గిస్తే మనకి లాభాలు మిగలవు. లక్ష్మి."

"కానీ పూర్తిగా మూసేస్తే కొన్ని వందల కుటుంబాలు వీధిన పడ్తాయి గాంధీ."

"వాళ్ళ గురించి ఆలోచించే సమయం ఇది కాదు లక్ష్మి. ఇప్పుడు గానీ ఫ్యాక్టరీ మూసెయ్యక పోతే ఇక శాశ్వతంగా దామోదరరావు చేతుల్లోకి మనం వెళ్ళిపోయినట్టే [illegible] చేసుకో"

"[illegible]"


అలనాటి చరిత్రలు - ఈనాటి మేటి నవలలు
శ్రీ ప్రసాద్ రచనలు
(విజయ సీరియల్స్)
విజయనగర పతనం-1 —— 13.00
విజయనగర పతనం-2 —— 12.00
షాజహాన్ —— 13.00
సామ్రాట్ శ్రీరంగరాయ —— 10.00
లకుమాదేవి (లల్లాదేవి రచన ఆంధ్రభూమి సీరియల్) 15.00
ఆర్య చాణక్య —— 15.50
అప్పాజీ —— 12.00
యుగంధర్ —— 15.50
రోషనార —— 10.00
అన్ని బుక్ షాపుల్లోనూ దొరుకుతాయి దొరక్కపోతే కోరిన పుస్తకాల విలువలో ఒక రూపాయి తగ్గించి M.O పంపితే మిగిలిన మొత్తానికి VPలో పంపుతాము!
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్
విజయవాడ-520002
నవజ్యోతి పబ్లికేషన్స్

ఆమె ఈ మాట అనేసరికి గాంధీ మనసులో సూటిగా బల్లెం గుచ్చినట్లయింది. నష్టేటికి వచ్చేసరికి పడవని ఆమె ముంచేస్తున్నట్టు అనిపించింది. నేను నీ తాలుకు మనిషిని కాదుసుమా అని అంటున్నట్టు తోచింది. ఆ ఉక్రోషంతో- వెటకారంగా- "నావాళ్ళని" అంటున్నావ్-ఫ్యాక్టరీ నీదా ఏమిటి" అన్నాడు దాంతో ఆమె మరీ రెచ్చిపోయింది.

"ఫ్యాక్టరీ జనరల్ మానేజర్‌గా నిన్నుఆ ప్రశ్న అడిగే అధికారం నాకూ వుంది"

"ఆ ప్యాక్టరీ ఓనర్‌గా లాకౌట్ ప్రకటించే అధికారం నాకూ వుంది."

హోటల్లో జనం-వెయిటర్లూ అందరూ వీరినే చూడసాగారు. అయినా ఇద్దరూ దాన్ని పట్టించుకోలేదు. ఆవేశంతో దాదాపు రొప్పుతున్నారు.

"నువ్వు లాకౌటు ప్రకటించిన మరుక్షణం నీ ఫ్యాక్టరీ ముందే ఆమరణ నిరాహారదీక్ష జరుపుతాను, గాంధీ చూస్తూవుండు."

"ఓహో- లెప్పుడుంచి గాంధీగారి వైపుకు వచ్చావా" అన్నాడు గాంధీ. "ఫ్యాక్టరీ మూతపడటం అన్నది ఖాయం. నువ్వు ఆఖరిక్షణంలో రామ్మోహన రావుతో చేతులు కలుపుతానంటే నా కభ్యంతరం లేదు".

"పొరపాటు పడ్తున్నావ్! ఆఖరిక్షణంలో చేతులు మార్చటానికి నేను నీలా తుచ్ఛమైన రాజకీయాల్లో లేను. రామ్మోహన రావుపట్ల జాలితో నేను ఫ్యాక్టరీ మూసెయ్య వద్దనటంలేదు గాంధీ. అందులో పనిచేసేవాళ్ళ గురించి ఆలోచించి అంటున్నాను."

"అలా ఆలోచించబట్టే నువ్వింకా ఫ్యాక్టరీలోనే వుండిపోయావు. నేను దానికి అధికారి నయ్యాను".

అంతే.

దాంతో ఆఖరి తీగె తెగిపోయింది.

ఆమె లేచి నిలబడింది.

"అయిదు సంవత్సరాలపాటు నువ్వేంచేసినా- యెంత ఆత్మవంచన చేసుకున్నా సహిస్తూ వచ్చాను. కానీ ఈ నాడు నీలో స్వార్థం ఇంతలా పెరిగి, ఒక చిన్న మాట పట్టింపుకోసం యెంతోమందిని అన్నార్తుల్ని చేసేవరకూ యెదిగిందంటే- ఇక సహించలేను"

గాంధీ కూడా లేచి నిలబడ్డాడు. "నువ్వు అనవసరంగా పెద్దపెద్ద మాటలు ఉపయోగిస్తున్నావ్. నష్టం వచ్చేపరిస్థితులలో నా ఫ్యాక్టరీని నేను మూసేసే హక్కు నాకు చట్టరీత్యా యెప్పుడూ వుంది." అన్నాడు.

"చట్టం. హుఁ!" అంది లక్ష్మి "యీ పదాన్నిగత ఐదు సంవత్సరాల్లోనూ చాలా సార్లు ఉపయోగించావ్. చట్టం గురించి మాట్లాడినవాడివి న్యాయంగురించి

మాట్లాడవేం? ముసలమ్మని పార్ట్నర్గా చేసుకున్న క్షణంనుంచి ఆమెని యెలా వదిలించుకోవడమా అని చూశావు. నీ మొట్టమొదటి వందరూపాయల్ని పందెం ద్వారా ఇల్లీగల్గా సంపాదించావు. బినామీ బ్యాంకు స్థాపించటం అన్న న్యాయరహితమైన ఆలోచనని రామ్శెట్టికి చెప్పి డబ్బు సంపాదించావు. మంత్రికి లంచం యిచ్చి మరో చట్టవిరుద్ధమైన పని చేశావు. ఇదంతా ఆత్మవంచన కాదా— ఈ ఆత్మవంచనతో యాభయ్ లక్షలు సంపాదించినా అది నిజంగా గెలుపు అవుతుందా? గాంధీ నీకూ నాకూ మధ్య యెప్పుడూ ఏ సంబంధమూలేదు. కేవలం ఉత్సాహంతో నువ్వు యెలా పందెం గెలుస్తావో చూద్దామని నిన్ను ప్రోత్సహిస్తూ వచ్చాను. కానీ యీ రోజు.... యీ రోజు నీలో విశృంఖలంగా పెరిగిపోయిన రాక్షసుణ్ణి చూశాను. ఆ రాక్షసుడు తన క్రింద పనివాళ్ళని ఆకల్తో చంపేయగలడు. అలా చంపే క్షణంలో కూడా. న్యాయం అనే నాజూకు చిరునవ్వు ముసుగు వేసుకోగలడు.

గాంధీ- ఏ ఆకలయితే అయిదు సంవత్సరాల క్రితం నిన్ను యీ డబ్బులోకి యీడ్చి- వీళ్ళందరిమీదా పగ తీర్చుకొనేలా చేసిందో- అదే ఆకలి యీ రోజు నాకు నా కర్తవ్యం బోధపర్చింది. అయిదు సంవత్సరాల్లో ఏ క్షణమూనేను సుఖంగా లేను గాంధీ. ప్రతి క్షణమూ మనసుతో ఘర్షణ. ఆ అగ్ని పర్వతం యీ క్షణం బ్రద్దలవ్వడం దురదృష్టం. నేను నీ స్నేహితురాల్ని. యెంతో స్వచ్ఛంగా నీతో స్నేహం చేసినదాన్ని. అటువంటి నా దగ్గరకూడా రహస్యాల్ని దాచావు. కనీసం నీ పందెంలో హారికని పెళ్ళి చేసుకోవటంకూడా ఒక భాగమని నాకు చెప్పకుండా దాచేశావు, నీ స్నేహితురాల్ని నువ్వు మోసం చేశావు. కనీసం నీ పట్ల అయినా నువ్వు ఫ్రాంక్గా లేకుండా చేసింది యీ డబ్బే గాంధీ. "ఐ పిటీ యూ" అని పైటకు వెళ్లబోయి మళ్ళీ విసురుగ వెనక్కివచ్చి "నువ్వు లాకౌటు యెప్పట్నుంచి ప్రారంభిస్తున్నావో, ఏ కారణంగా అది చేస్తున్నావో తెలుసుకునే హక్కు ఒక ఉద్యోగినిగా నాకు ఉంది. ఉద్యోగస్తులతరఫు మనిషిగా నువ్వు ఫేక్టరీ మూసేసిన మరుక్షణం నుంచి మేం తీసుకోబోయే చర్య ప్రారంభం. ఆమరణ నిరాహారదీక్షచేస్తున్నా నువ్వు నీ ఫ్యాక్టరీని కాపాడుకోటానికి సిద్ధంగా ఉండు" అనేసి వెళ్ళిపోయింది.

గాంధీ మొహం తెల్లగా పాలిపోయింది. వెంటనే తేరుకుని "లిడ్సీ" అన్నాడు. అప్పటికే ఆమె కారిడార్ చివర మలుపులో కలిసిపోయింది. అతని మాటలు ఆమె వినలేదు. కనుచూపు మేరలో లేదు. అప్పటికే పడిపోవటంలో అతనికి ఏం చెయ్యాలో తోచలేదు.

చాలాసేపు అక్కడే తచ్చాడి. నిస్పృహతో కారుస్టార్ట్ చేసుకుంటూ నెమ్మదిగా ఇంటివేపు పోనిచ్చాడు. లక్ష్మి ఇచ్చిన షాక్‌నుంచి అతడు ఇంకా తేరుకోలేదు. ఆమె తనని శాశ్వతంగా విడిపోయిందంటే నమ్మశక్యం కావటం లేదు. అంతా కలలాగా వుంది. ఇన్నాళ్ళూ అగ్నిపర్వతంలా ఇదంతా తనలో దాచుకుందన్నమాట. అయినా తనకి హారిక సంగతి ఎలా తెల్సింది? తెలిసి తనని అడగలేదేం?

అతడిలో ఏదో గిల్టీకాన్షస్ ఫీలింగ్ మొదలయింది. మళ్లీ అంతలోనే తనని తను సమర్థించుకోసాగాడు. ఓ నెలరోజులపాటు ఫ్యాక్టరీ మానేస్తే ఏం పోయిందంటే? ఇంతదానికే అలిగిపోవటాలూ- విడిపోవటాలూ వచ్చేస్తాయా? తనని అర్థంచేసుకోదేం. ఇంత చిన్న విషయానికి అంత ఆవేశమా? ఆమరణ నిరాహారదీక్ష చేస్తుందట [illegible] తనకేమన్నా భయమా....? ఆలోచనలతోనే ఇల్లుచేరుకున్నాడు.

పక్కమీద ఒంటరిగా పడుకుని అటూ యిటూ దొర్లాడు. నిద్ర రాలేదు. యెవరితోనయినా తన సంఘర్షణని పంచుకోవాలని అనిపించింది. చాలాసేపు తటపటాయించి. హారికకి ఫోన్ చేశాడు. చాలాసేపటికి అవతలనుంచి రిసీవర్ యెత్తిన ధ్వని. నిద్ర గొంతుతో హారిక 'హల్లో' అనటం వినిపించింది.

'నేను' అన్నాడు. అంతలోనే ఏమి చేస్తున్నాడో అర్థమైంది. అర్ధరాత్రి పూట వొక సంస్కారవంతురాలయిన అమ్మాయికి ఫోన్‌చేయటం అసహ్యంగా కనిపించి రిసీవరు పెట్టేశాడు.

హారిక 'హల్లో' అని రెండుమూడు సార్లు అని అవతలివైపు ఫోన్ డిస్ కనెక్ట్ అవ్వడం గమనించింది. అర్ధరాత్రిపూట ఎవరు ఎందుకు ఫోన్ చేశారో అర్థంకాలేదు.

ఆమెకు మరి నిద్రపట్టలేదు.

కళ్లు మూసుకున్నా [illegible] ప్రయత్నించింది. [illegible] స్టీరియో మంద్ర స్థాయిలో పెట్టుకొంది. [illegible] పక్కమీద పడుకుని వినటం ఆమె [illegible].

టేప్‌లో [illegible] పాట [illegible] ...ం మీద వుంచి తన దృష్టి అక్కడే [illegible].

ఇంటిలో పాట ఆగిపోయింది.

ఇద్దరు మాట్లాడుకుంటున్న సంభాషణ వినబడసాగింది.

(ఇంకా వుంది)

ఆ అనుభవం కావాలి!



వి. మోహన్‌కుమార్

(జరిగి పోయిన కథ)

ఆనందరావు ఆనందంగా షికారు చేస్తూ పరబ్రహ్మాన్ని కలుసుకోబోయి కాలేజ్ అవ్ ప్రేమిస్ట్రీలోకి చేరిపోయాడు - ప్రేమ నేర్పబడే ఆ కాలేజీ తన మిత్రుడు పరబ్రహ్మాన్దే అన్తెలిసి తన కూతురు స్వప్న ప్రేమ గొడవ ఏ కరువు పెట్టాడు.

...... స్వప్న వంటరి ప్రయాణం ......

-: జరిగే కథ :-

"అవును" అన్న సమాధానం నోటిదాకా వచ్చి ఆగిపోయింది. తనలాంటి అందమైన అమ్మాయి రాత్రిపూట వంటరిగా కొత్త ఊరొచ్చిందంటే ఏమగాడికేనా అవకాశం తీసుకోవాలనిపిస్తుంది. ఆ ఆలోచన రావడంతో స్వప్న తెచ్చిపెట్టుకున్న బింకంతో "లేదు మావాళ్ళున్నారు." అని బొంకింది. 'థాంక్స్ ఫర్ ద హెల్ప్" అంటూ నవ్వి వెనక్కి తిరిగింది.

అలా నవ్వినప్పుడు వంగిన ఆ కను బొమ్మల్ని, చురుకైన చలాకీ కళ్లని, తళుక్కున మెరిసిన పలువరుసని చూస్తూ ఒక్క క్షణం అలా వుండి పోయాడు టికెట్ కలెక్టర్.

ఆమె రెండడుగులు ముందుకువేసిందో లేదో రిక్షావాళ్లు వెంట పడ్డారు.

"శ్రీనగర్ వస్తావా"

"వస్తాను"

"ఎంత"

"ఆరు రూపాయలు"

స్వప్నకి అనుమానం వచ్చింది- అక్కడికి రిక్షాఫేర్ ఎంతో అడగలేదు తను. అడిగివుండాల్సింది. ఇప్పుడు 'సరే' అని ఎక్కేస్తే తను కొత్తను కుంటాడేమో. అలా అనుకొని ఇబ్బంది పెడ్తాడేమో. ఆలోచించి "ఏంటి బాబూ ఈ ఊరికి కొత్తను కున్నావా శ్రీనగర్ అంటే ఎక్కడనుకున్నావు జవహార్ మార్కెట్ దగ్గర. అక్కడికి ఆరు రూపాయలా. మూడు చాలు" అని అతన్ని అదర గొట్టబోయింది.

"గిట్టదమ్మా"

"ఇప్పుడుపోతే వేరేవాళ్ళు వస్తారయ్యా" ముందుకి నడిచింది. మరికొందరు వచ్చారు అదే బేరం.

ఆఖరికి ఒకతను "సరే ఎక్కమ్మా. ఈ రోజు బేరాలు లేవు" అని ఎక్కించుకున్నాడు.

రిక్షా ముందుకు పోతోంది. చుట్టూ చీకటి. కీచురాళ్ళమోతలు. ఎక్కడా జన సంచారం లేదు. అలా చిమ్మచీకట్లో పోతున్న స్వప్నకి గుండె ఆగిపోయింది. అతను కరెక్ట్‌గా తీసుకెడుతున్నాడా లేక .... అతన్ని అడుగుదామంటే మొహమాటం. తను కొత్త అని ఎక్కడ తెలుస్తుందోనన్న భయం. ఆమె అరచేతుల్లో చమట పట్టసాగింది.

పోగా పోగా నాయిగుప్పట్లున్న ప్రాంతం వచ్చింది.

"ఇదే శ్రీనగర్ - ఎటు పోవాలి" అడిగాడు రిక్షాఅతను. స్వప్న గుండె గుభేల్మంది. రిక్షా అతను ఆయాస పడుతూ ఆ చలిలో కూడా నుదుటి మీద పట్టిన చమటని చేతి గుడ్డతో తుడుచుకుంటున్నాడు. ఇంటి నంబర్ చెప్పి, ఆ ఇంటికి తీసుకెళ్ళమంది.

"ఈ నంబర్ వెతుక్కుంటూ నువ్వు వెళ్ళవమ్మా, నువ్విచ్చే మూడు రూపాయలకి ఇదంతా ఎవరు చేస్తారు" అతను గొంతు పెంచాడు. స్వప్నకి అర్థమైంది. తనకి ఈ ప్రాంతం తెలియదని అతనికి తెలిసిపోయింది, ఇప్పుడు తనని వేధిస్తాడు.

"నువ్వు ఇంటికి తీసుకెడితేనే నీకు మూడు రూపాయలిస్తాను- లేకపోతే అసలు ఇవ్వను నీ ఇష్టం" అంది బింకంగా.

"సరే ఇవ్వకపోతే ఇవ్వకపోయావుగాని రిక్షా దిగు. నేను నాదారిన పోతాను."

"నేను దిగను. కావాలంటే పోలీసు స్టేషన్‌కి పోనీ" భీష్మించికూర్చుంది.

"ఏం బెదిరిస్తున్నావా అమ్మా" అతని స్వరం పెరిగింది. స్వప్నకి ఇబ్బందిగా ఉంది. అదార్లోంచి ఇంకో వ్యక్తి వెళ్ళడం కనిపించింది, రిక్షాదిగి

"ఏమండీ, ఏమండీ" అంటూ ఆ వ్యక్తి నడుస్తున్న వైపు వెళ్ళింది. ఎవరో ఒక అపరిచితమైన అమ్మాయి అలా పిలవడంతో ఒక్క క్షణం ఆగాడతను. వెనక్కి తిరిగి "ఏం కావాలి" అని అడిగాడు.

"ఈ రిక్షా అతను నన్ను ఇబ్బంది పెడుతున్నాడు"

"ఏమయ్యా ఏంది" రిక్షా అతన్ని అడిగాడు.

"లేదు దొరా ఇంత దూరానికి మూడు రూపాయలిస్తుందట. ఆరు రూపాయలు అడిగాను నేను"

"ఆరు ఇచ్చెయ్యండి ఇక్కడ రేటు అంతే" స్వప్నతో అన్నాడతను.

"నేను ఇవ్వను. ఇతనికి అసలు ఇవ్వను. కావాలంటే అడిగి తీసుకోవాలి. కాని ఇలా బెదిరించి అడిగేవాళ్ళకి అసలు ఇవ్వనే ఇవ్వను" కోపంగా అంది స్వప్న. అతను నచ్చ చెప్పబోయాడు. ఆమె వినదే. ఆఖరికి విసిగి పోయిన అతను జేబులోంచి మూడు రూపాయలు తీసి రిక్షా అతనికి ఇచ్చి

"ఆ అమ్మాయిని తీసుకెళ్ళు. తిన్నగా వెళ్ళి ఎడమవైపు తిరుగు ఆ సందులో మూడో ఇల్లు" అన్నాడు. అతనలా దాంద్రుడిలా ప్రవర్తించడంతో ఒళ్ళు మండింది స్వప్నకి. స్వప్న వైపు చూసి "వస్తా." అన్నాడు.

అతని వైపు విచిత్రంగా చూసింది స్వప్న అప్పుడు. ఆ కళ్ళలో మెరిసిన మెరుపు అతన్ని మెస్మరైజ్ చేసింది.

అతను ముందుకి నడిచాడు.

స్వప్న ఓ నిముషం ఆలోచించి రిక్షా ఎక్కింది. అతను రిక్షా కన్నా వేగంగా నడిచి పోతున్నాడు.

"తొందరగా తొక్కు" అంది స్వప్న.

రిక్షా అతన్ని చేరుకుంది. దాటి ముందుకెళ్ళింది.

"ఆపు" అంది స్వప్న- రిక్షా ఆగింది.

"ఇదిగో తీసుకెళ్ళి ఈ మూడు రూపాయలు అతనికి ఇవ్వు" అంది రిక్షా అతనితో.

అతను రిక్షాదిగాడు ఆవ్యక్తి సమీపంలోకి రాగానే. అతని దగ్గర కెళ్ళి మూడు రూపాయలిచ్చాడు. ''అమ్మాయిగారిమ్మన్నారు'' అన్నాడు.

స్వప్న రిక్షాలోంచి అతని వైపు చూస్తోంది. దాన్ని గమనించాడు అతను. తలతిప్పి ఆమెవైపు చూడబోయాడు, ఆమె చటుక్కున తల పక్కకి తిప్పుకుంది. అతను రెండడుగులు ముందుకేసి రిక్షా దగ్గర కెళ్ళాడు.

''థాంక్స్, నాపేరు ప్రశాంత్. మీ పేరు....''

ఆమె మాటాడలేదు, గంటమోగించుకుంటూ రిక్షా ముందుకి సాగిపోయింది. మాలతి ఇంటి ముందు ఆగింది. లైట్లు ఆరి ఉన్నాయి. వాళ్ళు నిద్ర పోతున్నారేమో లేపడం బాగుంటుందాని సంశయించింది స్వప్న. అయినా తన పిచ్చిగాని కొత్తగా పెళ్ళయిన పడుచు జంట అప్పుడే నిద్రపోతుందా. ఏ మూడ్‌లో ఉన్నారో, అమ్మో అలా అయితే డిస్టర్బ్ చెయ్యడం మరీ తప్పు. ఆ ఊహరాగానే స్వప్న ఇబ్బంది పడింది- పానకంలో పుడకలా ఆ కొత్తకాపురంలో తనెందుకు. అలాగే రాస్తే ఒప్పుకోలేదు మాలతి. తప్పకుండారా అని చంపుకుతింది.

చేసేది లేక 'మాలతీ మాలతీ' అంటు గేటు గొళ్ళెం కొడుతూ అరిచింది స్వప్న. రెండు నిమిషాలకి తలుపు తెరుచుకుంది.


''స్వప్నా'' చిన్నపిల్లలా గెంతుతూ పరుగునవచ్చింది మాలతి ''ఇవ్వాళ వొచ్చావేమిటే మొద్దూ. పొద్దున్న రైలుకి నువ్వు రాక పోతే రావేమో అను కున్నాం. ఇప్పటి దాకా నీగురించే మాట్లాడుకుని. ఇప్పుడే పడుకున్నాం'' అంది ఆవలిస్తూ.

''ఇప్పుడొచ్చి నేను డిస్టర్బ్ చేసానా'' అడిగింది స్వప్న.

''మేమింకా నిద్రపోలేదుగా''

''కాబట్టే ఎక్కువ డిస్టర్బెన్స్'' నవ్వింది స్వప్న.

''అయితే నీకు పెళ్ళయ్యాక మీ ఇంటికి ఎప్పుడూ రాత్రి తొమ్మిది దాటిని తర్వాత రాను. ఒక వేళ ఖర్మకాలి రావాల్సివస్తే పన్నెండు దాటాకా వస్తాను. సరేనా. అప్పుడేనా రావచ్చా ఇంకా బిజీగా వుంటావా'' స్వప్న చెవి పుచ్చుకొని అడిగింది మాలతి. మాలతి వీపు ఛెళ్ళుమంది.



''రైలు ఆలస్యంఅయింది. కనెక్టింగ్ రైలు తప్పి పోయింది. తర్వాత రైల్లో వచ్చాను'' అంది స్వప్న. ఇంతలో తలుపు దగ్గర ప్రత్యక్షమయ్యాడు ప్రతీక్.

''చూడండి మా ఫ్రెండ్ వస్తున్నాడుతోంది'' అంది మాలతి. ఇద్దరూ లోపలికి వచ్చారు.

''ఇదే మాఇల్లు. ఇది బెడ్‌రూం, ఇది మనరాజ్యం కిచెన్. ఇది డ్రాయింగ్ కం డైనింగ్‌కం లివింగ్‌కంరీడింగ్‌కంసెకెండ్ బెడ్‌రూం. మిసలేనియస్ పనులన్నీ ఇక్కడే. రైల్లో ప్రయాణంచేసి అలసిపోయావు. నువ్వు స్నానంచేయి. ఈలోగా చక చక వంట చేస్తాను." మాలతి వంటింట్లోకి బయలుదేరింది. స్వప్న బాత్ రూంలో దూరింది. బాత్‌రూంలో నీళ్ళ చప్పుడు ఆగింది.

"మహానుభావా మా స్నేహితురాలు బట్టలు కట్టుకుంటుంది, కాస్త బెడ్ రూమ్‌లోనుంచి బయటకు వస్తారా?" వంటింట్లోంచి అరిచింది మాలతి. అదివిన్న స్వప్న నవ్వుకుంది.

"సారీ" అనుకుంటూ బయటకు వచ్చాడు ప్రణీత్. స్వప్న రూమ్‌లోకి వెళ్ళింది, తలుపు బోల్టు వేసింది. ఆ గదిలో మంచంమీద తలగడలు చెదిరి ఉన్నాయి, స్వప్న బట్టలు కట్టుకోసాగింది.

"ఆడవాళ్లు బట్టలు కట్టుకుంటారు బయటకు. రావాలి అన్న జ్ఞానంలేదూ"

"ఉంది. సారీ ఉండేది"

"ఎప్పుడు? పెళ్ళికానప్పుడు. పెళ్ళయ్యాక ఆ జ్ఞానం పోయిందా?"

"పోలేదు నువ్వు పోగొట్టేశావు"

లోపల్నుంచి వాళ్ళ మాటలు విన్న స్వప్న సిగ్గుపడింది. ఆ ఇంట్లో వాళ్ళ మధ్య ఉండాలంటే డెలికేట్‌గా అనిపించింది స్వప్నకి.

ముఖానికి పౌడర్ అద్దుకుని బొట్టుపెట్టుకొని బయటికొచ్చింది. ఆలుమగలు ఇద్దరూ చెరోవైపు కూర్చొని కొసరి కొసరి తినిపించారు. కబుర్లయ్యాక ప్రణీత్ గదిలోకి వెళ్లాడు. డ్రాయింగ్ రూంలోకి ఓ పరుపు తీసుకొచ్చి పరిచింది మాలతి. స్వప్న పరుపుమీద కూర్చుంది. ఎదురుగావున్న పత్రికని తీసి తిరగేస్తోందిగదిలో. గుస గుసలు వినిపిస్తున్నాయి. సిగ్గుగావుంది స్వప్నకి, పరుపుమీద పడుకుని పత్రిక చదవడానికి ప్రయత్నించింది. ప్రయత్నిస్తోందికాని మనసు లగ్నం చేయలేకపోతోంది.

ఇంతలో పక్కనే వచ్చి పడుకుంది మాలతి. చటుక్కున లేచిందిస్వప్న "ఇదేమిటి" అంది.

"మా ఆయన దగ్గర పర్మిషన్ తీసుకొన్నాను."


"వద్దు నువ్వు మీ గదిలో పడుకో"

"పర్వాలేదు మనం పక్క పక్కనే పడుకుని కబుర్లు చెప్పుకుని చాలా రోజులైంది."

"వద్దు కావాలంటే రేపు మధ్యాహ్నం పడుకుని కబుర్లు చెప్పుకుందాం."

"పోనీ తల్లి ఓ పని చెయ్యి. ఈ రాత్రి ఇక్కడ పడుకుంటాను. దీనికి కాంపెన్సేషన్‌గా రేపు మధ్యాహ్నం మా ఆయన పక్కన పడుకుంటాను సరేనా"

"మాలా ప్లీజ్ నాకు చాలా డెలికేట్‌గా ఉంటుంది. నువ్వెళ్లు వెళ్ళకపోతే నేను రేపు ఉదయం వెళ్ళిపోతాను." స్వప్న గట్టిగా మాట్లాడాలంటే సిగ్గుగా ఉంది.



"పోనీలే. వద్దు మొర్రో అనేవాళ్ళపక్కన ఎవరు పడుకుంటారు, హాయిగా మా ఆయన పక్కనే పడుకుంటాను · గుడ్ నైట్" మాలతి స్వప్న చెంపమీద ముద్దు పెట్టుకుని లోపలికి వెళ్ళింది. గది తలుపు మూసుకుంది. లోపల బోల్టు బిగించిన శబ్దం వినిపించింది.

"ఏమిటి వచ్చేశావేం" అది ప్రణీత్ గొంతు.

"నేను మీ పక్కనే పడుకోవాల్ట"

"అది కాదు వయసులో ఉన్న అమ్మాయికి ఆడతోడు సరిపోదు, మీ ఫ్రెండ్‌కి నీతోడేం సరిపోతుంది"

"అందరూ మీలాగే అనుకోకండి" ఆ మాటలు విన్న స్వప్న సిగ్గుతో చితికిపోయింది. పుస్తకం మీద మనసు ఎంత లగ్నం చేద్దామనుకున్నా సాధ్యం కావటంలేదు. ఆ పుస్తకం పేజీల్లో వేరే బొమ్మలు కనిపిస్తున్నాయి. పావుగంట గడచిపోయింది. ఈ పాటికి మాలతి ఏం చేస్తూ ఉంటుంది. అతని కౌగిట్లో కరిగి పోయి ఉంటుంది. అతని పెదవులు...........

ఇంతలో మాలతి నవ్వు వినిపించింది.

"హుష్ ఏమిటా నవ్వు"

"మీరు ఎక్కడబడితే అక్కడ ముట్టుకోకండి."

"ముట్టుకుంటే"

"ఇలా నవ్వుతాను."

"నవ్వు"

"రోజులా కాదు. బయట గదిలో స్వప్న వుంది, వింటే అది ఏమను కుంటుంది" "ఏమీ అనుకోదు. తొందరగా పెళ్ళి చేసుకోవాలనుకుంటుంది" ఆ మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి స్వప్నకి. స్వప్న పెదవులు వణికాయి. ఆమె శరీరాన్ని ఏదో మత్తు ఆవరిస్తున్నట్టుగా అనిపించింది.


ప్రేమ తియ్యగా ఉంటుందంటారు. అదెంత తియ్యగా వుంటుందో తనకి తెలియదు. కాని ఈ రోజు ఏమిటిలా ...... తనూ ఒక రోజు పెళ్ళిచేసుకుం టుంది. ఎవరో ఒకరికి తనను తాను సమర్పించుకుంటుంది. ఆ అనుభవం ఎలా ఉంటుంది? ఎవరు? తనకు తగ్గ భాగస్వామి ఎవరు?

పెద్దలు కూర్చిన జంట దాంపత్యమే ఇలా వుందే- ప్రేమించి పెళ్ళిచేసు కుంటే ఎలావుంటుంది? ఆలోచనల ముసురులోంచి బయట పడలేకపోతోంది. స్వప్న మాలతి, ప్రణీత్‌ల సంగతి ఎలావున్నా స్వప్న ఆ రాత్రి నిద్రపోలేదు.

o o o o

2

ప్రశాంత్ పక్కకి దొర్లాలనుకున్నాడు. కాని దొర్ల లేకపోతున్నాడు. లేచి మంచం దిగి లైట్ వెలిగించాలని, మంచినీళ్ళు తాగాలని అనుకుంటున్నాడు కాని ఏదీ చెయ్యలేకపోతున్నాడు. కనీసం లేచి కూర్చోలేకపోతున్నాడు. ఏం చేయాలో తోచటంలేదు. తలభారంగా వుంది. అకస్మాత్తుగా తలుపు తెరుచు కుంది. ఎర్రటి చీరలో మెరిసిపోతున్న ఓ అమ్మాయి చేతితో దీపం పట్టుకుని లోపలికి వచ్చింది. గాలికి ఆ దీపం ఆరిపోకుండా అరచేతిని అడ్డంగా పెట్టింది. దీపకాంతిలో అసలే తెల్లగావున్న ఆ చెయ్యి బంగారంలా మెరుస్తోంది. ఆ దీపం



వెలుగులో ఆమె ముఖం దేదీప్యమానంగా వెలుగుతోంది తళుక్కుమనే అందమైన కళ్లు, చిదిమితే పాలుగారే చెక్కిళ్లు, చిన్న అందమైన పెదాలు, నల్లటి వత్తయిన కురులు, ఆమె సౌందర్యాన్ని ఇనుమడింప జేస్తున్న ఎర్రని బొట్టు. ఆమె ఏకాగ్రతతో ఆ దీపంవంకే చూస్తూ అడుగు ముందుకేసింది.

ప్రశాంత్ ఆమెని చూసి ఆశ్చర్యపోయాడు. సంభ్రమంతో లేచి కూర్చోవాలని ప్రయత్నించాడు. కాని లేవలేకపోయాడు. తన అశక్తత మరింత ఆశ్చర్యం కలిగించింది.

ఆమె మరో అడుగు ముందుకేసింది. అతను అలాగే చూస్తూ వుండిపోయాడు. ఆమె దగ్గరకొచ్చింది. దీపం పక్కనే వున్న కిటికీలో పెట్టి, దీపం ఆరిపోకుండా తలుపులు వేసింది. ఆ తర్వాత మంచంమీద అతని పక్కన కూర్చుంది, ప్రశాంత్‌కి ఏం జరుగుతుందో అంతుపట్టడంలేదు ఈ అపూర్వ సౌందర్య రాశి ఎవరో, తనెందుకిలా అశక్తుడిలా, మూఢునిలా వుండిపోతున్నాడో అర్థంకావటంలేదు.

ఆమె అతనిపక్కన కూర్చుంది. మెల్లగా అతనితలెత్తి ఒళ్లో పెట్టుకుంది. తన సుకుమారమైన వేళ్ళతో అతని నుదుటిమీద రాయటం మొదలుపెట్టింది. మెత్తని ఆమె ఒడిలో తలానడంతో అతనికెంతో హాయిగా అనిపించింది. ఆ వేళ్ళ స్పర్శకి అతని వళ్లు పులకించింది. అతను కళ్ళు తెరిచి ఆ కళ్లలోకి చూశాడు. అవి కళ్ళుకాదు, రెండు శక్తివంతమైన అయస్కాంతాలు. ఆకర్షణతో కట్టిపడేసే ఆ చూపులోంచి ఎవరూ తప్పించుకోలేరు. అలాగే ఆమె కళ్లలోకి చూస్తూ వుండిపోకుండా ఉండలేరు. ఆ అందమైన కళ్లని చూపి ఆ అనుభూతిని నేమరువేసుకోవాలని కళ్లు మూసుకున్నాడు ప్రశాంత్.

ఆమె ముందుకి వంగింది.

ఆ స్పర్శకి ఏదో విద్యుత్తు అతని నుదుటి నుంచి శరీరమంతా పాకినట్లయింది.


ఆ తర్వాత ....

అందమైన కల కొనసాగితే మధురంగా ఉండేదికాని మెలకువ వచ్చేసింది. వెధవ అలారం పానకంలో పుడకలా ఆ క్షణమే కొట్టుకుంది. కల చెదిరింది.

ఆ తర్వాత కళ్లుమూసుకుని కల కంటిన్యూ అయ్యేలా చేద్దామనుకున్నాడు. కాని అది సాధ్యం కాలేదు. ఆ స్వప్నసుందరి సాక్షాత్కరించలేదు. ఆకలవచ్చి ఇప్పటికి అరగంట అయ్యింది. ఈ ముప్పయ్ నిమిషాల్లో దాన్ని ముప్పయ్‌సార్లు తలుచుకున్నాడు. కళ్లు మూసుకుని కలలోని ఆ దృశ్యాన్ని మళ్లీ మళ్ళీ చూట్టానికి ప్రయత్నిస్తున్నాడు. కొన్ని సార్లు కృతకృత్యుడవుతున్నాడు. ఒక్కోసారి ఆ స్వప్నసుందరి కనిపించకుండా తప్పించుకుంటోంది. ఆమె అపరిచిత వ్యక్తి అయితే ఆ అందమైన కళ్లని ఎక్కడో చూసినట్టు గుర్తు.

ప్రశాంత్ కళ్లుమూసుకున్నాడు.

ఎంత ప్రయత్నించినా కల మళ్లీ కళ్లముందు సాక్షాత్కరించటంలేదు. పగటి కలలు కందామన్నా సాధ్యంకావటంలేదు. ఆ కల క్రమ క్రమంగా దూరమవుతోంది. జ్ఞాపకాల పొరల అడుక్కి పోతోంది. కళ్లుతెరిచి మరిన్ని దృశ్యాల్ని చూస్తే ఆ కల మరింత అడుక్కు పోతుందేమోనని అలాగే కళ్లు మూసుకున్నాడు



కానీ లాభం లేకపోయింది. ఆ అందమైన ముఖాన్ని మర్చిపోయానేమో అని భయపడ్డాడు.

అప్రయత్నంగా కళ్లు తెరిచాడు ప్రశాంత్.

ఎదురుగా క్రేట్ వుంది. దాంట్లో పాల పొట్లాలు చల్లగా చేతికి తగులుతున్నాయి. కాసేపట్లో వాటికోసం వస్తారు. ఆ హడావుడి తర్వాత ఎంత ప్రయత్నించినా ఈ కల గుర్తురాదు. ఇంతలో కరెంటు పోయింది. ఆ రోడ్డుమీద వెలుగుతున్న ఒకే ఒక వీధి దీపంకూడా ఆరిపోయింది. ఆ చీకట్లో ఎవరో వస్తున్నట్లు కనిపించింది.

ఒక్కొక్కరే రావటం ప్రారంభించారన్నమాట. చల్లటిగాలి రివ్వున వీచింది. సన్నగా వణికాడు ప్రశాంత్.

"ఎవరూ" దగ్గరయిన ఆకృతిని సంబోధిస్తూ అడిగాడు.

మరో రెండడుగులు వేసింది ఆ ఆకారం.

"ఇక్కడున్నావా. రాత్రంతా జ్వరమని ఒణుకుతూ పడుకున్నావు. కొంప మునిగిపోయినట్టు నాలుగ్గంటలకి లేచి ఈ చలిలో ఇక్కడ కూర్చున్నావా? నువ్వు రాకపోతే ఇక్కడ జరగదా. ఈ ఊళ్లో ఎవరికీ పట్టలేంది నీ కెందుకు" బామ్మ అరుపువిని ఉలిక్కిపడ్డాడు ప్రశాంత్. లేపితే ఎక్కడ రానివ్వదో అని భయపడి లేపకుండా వచ్చేశాడు. ఇంత చీకటి చలిలో ఆవిడ అలా రావటం ఆశ్చర్యం కలిగించింది. "ఎవరూ పట్టించుకోకపోతే యెలా? పాల సరఫరా సంఘం పాలు కావాలంటారు అందరూ. ఈ పని చేయటానికి యెవరో ఒకరు నడుం కట్టాలిగా"

"నువ్వు ఒక్కడివేనా ఈ ఊళ్లో మగాడివి. వేరే యెవరూ లేరూ రోగం నొప్పి వచ్చినాకూడా నువ్వే రావాలా"

"చెపితే వేరే యెవరయినా వస్తారు"


"అయిలే చెప్పి ఇంటికి నడు. ఈ చలిలో జ్వరం పెరిగిందంటే చేసే దిక్కు కూడా లేరు."

"అక్కర్లేదుబామ్మా నువ్వు నడు. నాకు తగ్గిపోయింది. ఇదిగో ఈ పాకెట్ తీసుకెళ్లు" పాకెట్ ఇచ్చాడు.

"వరే నీ మొండితనం నీది. ఇంటికి వచ్చాక తలనొప్పి జ్వరం అని మంచ మెక్కు నీ పని చెప్తాను" ఇద్దరు వ్యక్తులు అక్కడకు రావటంతో ఆవిడ అరుపులు కట్టిపెట్టి పాల పాకెట్ తీసుకుని వెళ్లిపోయింది.

ఇంకా ఆరుగురురావాలి. వీళ్లు యెప్పుడూ ఆలస్యమే. పాల లారీ ఉదయం నాలుగు గంటలకు వస్తుంది తను అంతకుముందే అక్కడకు వచ్చి కూర్చుంటాడు. అందరూ త్వరగా వస్తే తను త్వరగా వెళ్లిపోవచ్చు. కాని ఆఖరు వ్యక్తి వచ్చేసరికి ఆరున్నర వుతుంది. యెన్నిసార్లు చెప్పినా యెవరూ వినిపించుకోరు. త్వరగా వెళ్లకపోతే బామ్మ పులైపోతుంది. సరే రేః రోజు కూడా ఈ ఆరుగురికి ఇంటిదగ్గర ఇచ్చేసి పోదాం అనుకున్నాడు.

"నేను కూడా రానా" అడిగాడు సాయి. అతను ఆరేళ్ల కుర్రాడు. ప్రశాంత్ శిష్యులలో ముఖ్యుడు. ప్రశాంత్ లేనప్పుడు అక్కడ ఓపిగ్గా కూర్చునేది ఆ కుర్రాడే.



"నడు."

వాళ్ళిద్దరు పాల పొట్లాలని ఓ సంచీలో వేసుకుని బయల్దేరారు. ఆఖరి ఇంటి ముందు ఆగారు. ప్రశాంత్ గేటు దగ్గర నించున్నాడు. సాయి గేటు తీసుకుని లోపలికెళ్ళి తలుపు కొట్టాడు. సమాధానం లేకపోవడంతో బిగ్గరగా కొట్టాడు.

"వస్తున్నా" గదిలోంచి అంది మాలతి.

స్వప్నకి మెలుకువ వచ్చింది. ఒక నిమిషం అయినా మాలతి బయటికి రాలేదు. గాజుల గలగల వినిపిస్తోంది.

మాలతి ఏం చేస్తోందో ఊహించుకున్న స్వప్న నవ్వుకుంది. లేచి తలుపు తీసింది.

ఎదురుగా ఆరేళ్ళ కుర్రాడు పాలపొట్లం చేత్తో పుచ్చుకుని నించున్నాడు. గేటు దగ్గర పోజుగా నిలబడ్డాడు ఓ పాతికేళ్ళ యువకుడు. స్వప్న తలెత్తి అతని వైపు చూసింది. రాత్రి తనకి దారి చూపించింది ఇతనే. పోజుగా రిక్షా అతనికి డబ్బిచ్చి తనని అవమానించినప్పుడే అనుకుంది ఇతనెవరో రోడ్ సైడ్ రోమియో

అని. ఇతని ఉద్యోగం పాలు తమ్మరమా- దానికూ ఓ బుశత అసిస్టెంటు. పోజుకేం తక్కువ లేదు.

అనుకోకుండా సాక్షాత్కరించిన ఈ కొత్త వ్యక్తిని చూసి ఆశ్చర్య పోయాడు ప్రశాంత్. రాత్రి రిక్షాలో ఈ అమ్మాయి రావడం, రిక్షా అతనితో వాద నలో ఇరుక్కుపోడం గుర్తొచ్చింది. తలెత్తి ఆ కళ్ళలోకి చూసాడు. అవి మెరు స్తున్నాయి. అవే కళ్ళు. తనకి కలలో కన్పించిన కళ్ళవే. ఎవరినేనా మెస్మరైజ్ చేసి కట్టిపడేసే శక్తి వుంది వాటికి.

ప్రశాంత్ ఆమెని అలాగే చూస్తూ వుండిపోయాడు. అబ్బ ఎంత అందంగా వుంది ఈ అమ్మాయి అనుకున్నాడు. అలా ఆమెవంక చూడ్డం సభ్యత కాదేమో అనిపించినా చూడకుండా వుండలేకపోతున్నాడు. దృష్టి మరల్చలేక పోతున్నాడు.

తనని అతడు కన్నార్పకుండా చూడ్డం గమనించింది స్వప్న. చటుక్కున వెనక్కి తిరిగి లోపలికి వెళ్ళిపోయింది.

సాయి వెనక్కి తిరిగి గేటు దగ్గర కొచ్చాడు. తను వెనక్కి తిరగ్గానే గబ గబా ముందుకు నడిచిపోయే ప్రశాంత్ ఆ గేటుదగ్గర అలా నుంచుండిపోడం వాడికి ఆశ్చర్యం కలిగించింది.


తన స్వప్న బెదిరిపోలేదు.

ఆ కళ్ళను తను మరిచిపోడు.

ఒక నిపుణుడైన శిల్పి అపురూపంగా మలిచిన శిల్పంలా ఉన్న ఆ సుందరి ప్రస్తుతం ఇక్కడ ఉంది.

"రండి" సాయి ముందుకు నడిచాడు. చేసేదిలేక వాణ్ణి అనుసరించాడు ప్రశాంత్.

ఇల్లు చేరుకుని మంచంమీద విశ్రాంతిగా పడుకున్నాడు. ఆమె కళ్ళముందు ప్రత్యక్షమయింది. రాత్రి కల, ఉదయం ఎదురైన ఆమె.... అతను మరిచిపోలేక పోతున్నాడు. ఇలా ఎందుకు జరిగింది. యాదృచ్ఛికంగా భగవంతుడు కలిగించే ప్రతి సంఘటనకి ఏదో ఒక ప్రాముఖ్యత వుంటుంది. మరి తన జీవితం మీద దీని ప్రభావం ఏమిటి ? ఇది తన జీవితాన్ని ఓ మలుపు తిప్పుతుందా? లేదా ఓ



మధురస్వప్నంలా మిగిలిపోతుందా ? 'భగవంతుడా నువ్వే సమాధానం చెప్పాలి' ప్రశాంత్ కళ్ళు మూసుకున్నాడు. తలనొప్పి, జ్వరం తిరిగి వచ్చినట్టయింది.

"ఏరా మళ్ళీ జ్వరమా" నుదుటిమీద చెయ్యేసి చూసింది బామ్మ.

"లేదు" చెయ్యి తీసేస్తూ అన్నాడు ప్రశాంత్.

"లేకపోడం ఏమిటి వేడిగా వుంటే"

"జ్వరం లేదు. కొంచెం తలనొప్పి"

ఆవిడ మంచం మీద పక్కన కూర్చుంది. అతని నుదుటిమీద వేళ్ళతో నిమురుతోంది.

ప్రశాంత్‌కి ఆ దృశ్యం గుర్తొచ్చింది ఆ పులకింత గుర్తొచ్చింది. బామ్మ స్పర్శలో ఎంతో ప్రేమ, వాత్సల్యం, ఆప్యాయత.

అయితే రాత్రి కలలోని ఆ స్పర్శలో తనని వివశుణ్ణి చేసే శక్తి వుంది. ఆ స్పర్శకి తను ఎందుకలా ఉయ్యాడు ?

తను మరీ కుర్రాడు కాదు. ఆవేశం ఆలోచనని కంట్రోల్ చేసే కుర్ర తనాన్ని దాటిపోయాడు. తన వయసు ఇరవై అయిదు. 'కుర్రవాడు' అనేపదంలో 'కుర్ర' అనేది ఇప్పుడు తనకు వర్తించదు. తనకి కలలు రావడం మొదటిసారి కాదు. అమ్మాయిలు కలలోకి రావడమూ మొదటిసారి కాదు. గత పదేళ్ళలో అలాంటి కలలు ఎన్నోసార్లు వచ్చాయి. అయితే ఓ అమ్మాయి కలలో కనిపించి తనలో ఇంత సంచలనం సృష్టించడం ఇదే మొదటిసారి.

అలాగే ఆలోచిస్తూ పడుకున్నాడు.

"ప్రశాంత్" బయటనుంచి ఎవరో పిలుస్తున్నారు. ఆ గొంతు రవిది. ప్రశాంత్ లేవబోయాడు. నెత్తిమీద ఒక్కటి మొట్టి పడుకోబెట్టింది బామ్మ.

"స్నేహితుల పిలుపు వినిపిస్తే చాలు ఒళ్ళుపై తెలియదు. తలనొప్పి గిల నొప్పి ఎక్కడివక్కడ ఎగిరిపోతాయి. వాణ్ణి లోపలికి రమ్మంటాను. నువ్వు పడుకో" అని లేచింది.

రవి లోపలికి వచ్చాడు.

"ఒంట్లో బాగోలేదా" అడిగాడు.

"బాగానే ఉంది" బొద్దిగా లేచి దిండుని గోడకి ఆన్చి చేరబడ్డాడు ప్రశాంత్.

"అమ్మయ్య ఎక్కడ ఒంట్లో బాగోలేదో అని అదిరిపోయాను. రేపే చెల్లి పెళ్ళి. బోల్డంత పని పేరుకుపోయింది. నువ్వో చెయ్యి వేస్తే తప్ప జరి గదు"


"వస్తాను. ఓ అరగంటలో వస్తాను" ప్రశాంత్ అలా అనడంతో రవి సంతృప్తిగా ఊపిరి పీల్చుకున్నాడు.

"అయితే నేను వెడతాను. ఇంటిదగ్గర ఎదురుచూస్తూ వుంటాను. ఖచ్చి తంగా అరగంటలో రావాలి. సరేనా"

"సరే"

రవి వెళ్ళిపోయాడు.

"నీకసలు బుద్ధుందా. రాత్రి జ్వరం తగిలింది. తలనొప్పి అన్నావు. తెల్లారగట్ట ఏదో కొంపలు మునిగినట్టుగా లేచి వెళ్లావు. వచ్చి తలనొప్పి అని



పడుకున్నావు. మళ్లా అరగంటలో ఉరుకులు పరుగులు పెడుతూ బయల్దేరతావు. జ్వరం ఎక్కువయితే ఎవడు చేస్తాడు. ముసలిదాన్ని నన్ను నువ్వు సరిగ్గా చూసుకోడం బోయి నేను నిన్ను పసివాడిలా చూసుకోవాల్సివస్తోంది, జ్వరం వచ్చింది రాలేనని చెప్పలేవూ"

"అంత జ్వరంలేదు బామ్మా. తగ్గిపోతుంది. జ్వరంగా వుంటే ఎందుకు వెడతాను. నాకు మాత్రం ఆరోగ్యం అక్కర్లేదూ. జ్వరం పెరిగితే నాకు మాత్రం బాధ కాదూ"

"ఆమాత్రం జ్ఞానం ఉంటే ఇంక కావల్సిందేముంది. అతనలా అడిగినప్పుడు ప్రశాంత్‌కి జ్వరంగా ఉంది రాడు అని నేనే చెపుదామనుకున్నాను కాని ఇంతలో నువ్వు వస్తావు అని అభయమిచ్చావు. కలిపించుకుని చెడ్డదాన్ని అవడం ఎందుకని ఊరుకున్నాను"

బామ్మ సణుగుతోంది.

అరగంటయింది. ప్రశాంత్ షర్టు వేసుకుని బయల్దేరాడు.

"వెడుతున్నావా" కోపంగా అడిగిందావిడ.

"అవును"

"సరె నీ ఇష్టమొచ్చినట్టు ఏడుపు"

"బామ్మా ఈ రోజు షాపు చూసుకో" చెప్పాడు ప్రశాంత్.

"చూసుకుంటాను నాయనా, చూసుకుంటాను. నేను బతికున్నంత కాలం చూసుకుంటాను. నేను అడ్డం పడ్డాక యెవరు చూస్తారు. పెళ్లి చేసుకుని వోఇంటి వాడివయితే నీ గురించి నేను పట్టించుకోను నా గురించి నువ్వు పట్టించుకో నక్కరలేదు. ఇద్దరి గురించి అమ్మాయి పట్టించుకుంటుంది. కాని నువ్వు వింటావా. నీ పెళ్లి నేను చూస్తానో చూడనో"

"నీకేం ఢోకాలేదు బామ్మా. నా పెళ్ళి అయ్యాకనే నువ్వు పోతావు. నువ్వు యెక్కువకాలం ఉండాలనే నేను పెళ్ళి ఆలస్యం చేస్తున్నాను" నవ్వాడు ప్రశాంత్.

"నవ్వు నీకంతా నవ్వులాటే"


ఆవిడ తలుపు వేసుకుంది.

ప్రశాంత్ ముందుకి కదిలాడు.

నడుస్తున్న ప్రశాంత్ కాళ్ళ ఆ ఇంటి ముందు అప్రయత్నంగా ఆగి పోయాయి. సభ్యత కాదని మనసు వారిస్తున్నా అతని తల ఆ వైపు తిరిగింది. అతని కళ్ళు పరికించి చూసాయి. ఆ ప్రాంగణంలోని మల్లెపందిరి పక్కన వాలు కుర్చీలో ఉందామె, తలంటుకుని కురులారబెట్టుకుంటూందేమో పట్టు దారాల్లాంటి ఆ శిరోజాలు గాలిలో ఎగురు తున్నాయి, మంచులో తడిసినమల్లెపూవులా వుందామె.

తలెత్తి చూసింది. రోడ్డు మీద నించుని తనవైపు చూస్తున్న ప్రశాంత్ కని పించాడామెకి.

ఆమె అలా తలఎత్తి సూటిగా తన కేసి చూడ్డంతో ప్రశాంత్ గుండె వేగంగా కొట్టుకోసాగింది. అతని పెదవులు వణికాయి. తను ఇంకా నించుంటే ఆమె ఏమన్నా అనుకుంటుందేమో అని భయపడ్డాడు. తలపక్కకి తిప్పి ఏమీఎరగ నట్టు ముందుకి వెళ్ళిపోదామనుకున్నాడు. కాని అయస్కాంతపు పరిధిలోవున్న



సూది అయస్కాంతానికి దూరంగా మరో వైపు ఎలా పోలేదో అలా ఆమెను వదిలి ముందుకు వెళ్ళ లేక పోయాడు. మనసు ముందుకు లాగినా వాళ్ళ కళ్ళు మొరాయించాయి. మూఢుడిలా అలాగే కళ్ళు వ్పగించి చూస్తూ వుండి పోయాడు.

ఆమె తలవంచుకొని అలాగే కూర్చుంది,

ప్రశాంత్ మనసులో ఆనందానికి మేర లేదు. తను ఇక్కడ్నించి చూస్తున్నట్టు ఆమెకు తెలుసు. అయినా ఆమె కదలకుండా తలవంచుకూర్చుందంటే అర్థం? తను అలా ఆమెను చూడ్డం ఆమెకి ఇష్టమా ?

ఓ నవ్వని చిరునవ్వు ఆమె ముఖంలో మెరుపులా మెరిసింది. అయితే ఆ నవ్వు బయటకనిపించకుండా ఆమె పెదాల్ని నొక్కిపడుతోంది.

దాన్ని చూసిన ప్రశాంత్ మనసు వశం తప్పింది. అతనికి ముందున్న అపూర్వ సౌందర్యం తప్ప మరేమీ కనిపించటంలేదు. గేటుతెరుచుకుని లోపలికి వెళ్ళి ఆమెను దగ్గరకి తీసుకుని ఆ పెదాల్ని ముద్దెట్టుకోవాలనిపించింది. ముందు కెళ్ళడానికి కాళ్ళు తొందర పడుతున్నాయి.

(మళ్ళీ వచ్చేనెల)

ఇది అసాధ్యం కాదు !!!

మనకు ఏ కొరత ఉన్నా నిరాశావాదుల లేమి లేదు. నిస్పృహతో మాట్లాడేవారి కరువులేదు. నిర్మాణాత్మకం కాని విమర్శలో నిమగ్నమయ్యే వారి సంఖ్య అధికం- 'విమర్శ మనదేశంలో ఒకపరిశ్రమ' అని చాలా సంవత్సరాల క్రిందట జవహర్‌లాల్ అన్నారు. అయ్యో, ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి, నిత్య జీవితావసర వస్తువులు అందుబాటులో లేవు. నిరుద్యోగం వికట్టాహాసంచేస్తున్నది. నిలువ నీడలేదు, దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవారి సంఖ్య పెరిగిపోతున్నది. ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. విద్యాసంస్థలలో, వైద్య శాలలలో, రైళ్ళలో, బస్సుల్లో నిల్చొటానికైనా స్థలంలేదు... అంటూ నిరాశా నిస్పృహలతో కుమిలిపోతూ- పొరుగున ఉన్నవారికి సైతం పిరికితనం నూరిపోస్తూ, జీవితాన్ని భయంకరంగా చిత్రించుకునేవారు మన మధ్య అనేకులున్నారు—

ఈ అనేకులలో మీరొకరు కాకండి.

జీవితం అందమైంది.
సమస్యలు, సమరం జీవితంలో సహజమే—
'అడ్డంకులన్నింటిని అధిగమించగలం'
అని వివేకానందుడి వాణి మారుమ్రోగింది-
ఈనాటి జీవిత సమస్యలను పరిష్కరించడం,
అధిగమించడం అసాధ్యం కాదు.

సమస్యలను అధిగమించడానికి, నిరాశా-
నిస్పృహలను దూరంచేయడానికి
కుటుంబ నియంత్రణ, సంక్షేమ విధానం
సులువైన మార్గం.... ....

రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ

సుల్తాన్‌బజార్. హైద్రాబాద్.

జ్యోతి మినీ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

ని....(శ్శా)....నీ

— బెల్లూరి సీతా రాజేశ్వర రావు

మా వెంకటప్పయ్యకి మూడవష్టం కలిసివచ్చింది పాతిక వేలదాకా, వెంటనే నా దగ్గరకి పరిగెత్తుకుని వచ్చాడు.

"ఓ రబ్బీ! సేద్యం మానేశాను. ఈ డబ్బుని పెంచి పెద్దచెయ్యాలి. ఏదయినా సలహా చెప్పు."

వెంకటప్పయ్యకి నా మీద ఆ మాత్రం గౌరవం వున్నందుకు సంతోషించాను.. మా ఆవిడ్ని పిలిచి కాఫీ తెమ్మన్నాను.

"ఓరబ్బీ ఓ కలర్ బొమ్మ తీసిపడేయనా?"

"వద్దు మావా. మన ప్రేక్షకులు తిక్క శంకరయ్యలు. దేన్ని శభాష్ అంటారో దేన్ని తిప్పికొడతారో తెలిసి ఏడవదు. చోళాలో దిగి పాండీబజార్లో తేలతావు"

వెంకటప్పయ్య కాఫీ తాగుతూ "పోనీ! సమితి ఎలచ్చన్లో నామినేసను గుద్దేయనేటి?" అడిగాడు.

పకపకా నవ్వి "మళ్లాఇటువచ్చావా? ఇప్పుడే గాలి బలంగాలేదు. పైగానువ్వు కొత్త బిచ్చగాడివి. ఎవరూ నమ్మరు అన్నా.

"మరేటిసెయ్యను?" బట్టతల సవరించుకుంటూ అడిగాడు.


నేను సిగరెట్ వెలిగించి కుర్చీలో వెనక్కి జారగిలపడ్డాను. వెంకటప్పయ్య నాకంటే పెద్దవాడే- వయసు శతాబ్దంలో సగం. ఇప్పటిదాకా పల్లెలోనే గడిపాడు

ఏ వ్యాపారం లాభిస్తుందో ఆలోచించి చెప్పాను. వెంకటప్పయ్య పెదవి విరిచాడు "నువ్వేదో పొడిసేత్తావను కున్నాను ఇందులో ఏం సంపాదిత్తాం బాదిర?"

వెంకటప్పయ్యకి నచ్చ చెప్పాను. బోధపరిచాను"

"సరి నువ్వు చెప్తున్నావుకన దిగుతున్నాను. నీట ముంచినా, పాలముంచినా నీదేభారం"

సరిగ్గా నెల తర్వాత వెంకటప్పయ్య సంస్థ ప్రారంభమైంది ప్రారంభోత్సవం ఘనంగా చేశాడు. ఓ దారినపోయే



మంత్రిగారి సభకి అధ్యక్షుణ్ణిచేశాడు ఎలక్షన్ల కాలమూ దగ్గర్లో వుండికనక అడ్వాన్స్ ఓట్లకు అయనా వప్పుకున్నాడు.

ఉపన్యాసాల హోరయ్యాక. సిని మాల్లో తక్కువగా గుడ్డలువాడే అమ్మడి చేత నాట్యప్రదర్శన ఏర్పాటుచేశాడు.

దీంతో ప్రచారం బాగా జరిగింది అప్పటినుంచే వెంకటప్పయ్య ఆఫీసులో లక్ష్మీ కళ్యాలు! పికార్లు!

గల్లాపెట్టె పెరిగి పెద్దదయింది.

సైకిల్ వాడే టప్పయ్య అంబాసిడర్ వాడుతున్నాడు నేడు టౌన్‌లో వి ఐ పి!


"ఓరబ్బీ నీమాట యినకపోతే పాడై పోదును మా గొప్ప ఉపకారం చేశావు ఏటికావాలో అడుగు"

"మా బెబీకి యు కేజీలో సీటు...."

"ఛీ పోడివే....నన్ను అవమాన పరిచీకు"

వెంకటప్పయ్య కాన్వెంటు పెట్టి ప్రజల వీక్నెస్‌ని గొప్పగా క్యాష్ చేసుకుంటున్నా నేను అసూయ పడలేదు అతడికి వచ్చే లాభం కంటే నేనూ గొప్పగా సుఖపడ్డాను.

ఆయనే సీటుకోసం పేటకి బయలు దేనక్కర లేకపోయింది.. వెంకటప్పయ్య చదువులతల్లి ఆలయానికి పూజారి. అతడికున్న ఏకైక క్వాలిఫికేషను ?! ★


* కుక్కలు * మల్లిక్
నేను స్నానం చేసేవరకూ నా ఫ్రెండుని ఇక్కడే కూర్చోమని చెప్పాను. వాడెక్కడికి వెళ్లాడో నీకేమైనా తెల్సా?
అబ్బే... అది ఊరికే అలా హంగామా చేస్తుందిగానీ కరవదోయ్...
దాన్ని షికారుకి తీసుకెళ్లడం మీకిష్టం లేకపోతే ముందే చెప్పొచ్చుగా!
ఆ మాయదారి కుక్క కరిచిన వెంటనే ఇంజక్షను చేయించుకో మంటే ఈన విన్లేదు దేవుడోయ్.
భౌభౌ



దానికి చుక్కల చీరంటే ఇష్టం ఉండదు వదినా....
నేచేసిన కొత్తరకం హల్వా ఇందాక టామీకి పెడ్తే భలే తిన్నాడండీ.... మీక్కూడా తెమ్మంటారా?
దానికో ముద్దిచ్చెయ్యి వాయ్... వదిలేస్తుంది...
కుక్క బిస్కెట్లు డబ్బా వాడికందేలా పెట్టొద్దని అంటే విన్నారా? వాడు అన్నీ తినేశాడు....

జ్యోతి-భాగ్యలక్ష్మి లాటరీ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

బుచ్చిరెడ్డికి వంద ఎకరాల పొలం ఉంది.

జానకయ్యకు లక్షలు విలువ చేసే మేడ ఉంది.

సుబ్బిశెట్టి గల్లాపెట్టె నిండా డబ్బు ఉంది.

ఎంకమ్మకు కొడుకున్నాడు...

కాంతమ్మకు మెడనిండా సొమ్ము లున్నాయి. శాంతమ్మ చేతులకు బంగారు గాజులున్నాయి. పార్వతమ్మకు ముత్యాల ఒడ్డాణం ఉంది. ఎంకమ్మకు కొడు కున్నాడు.

గుడిసెలు ఎరుపు దుస్తులేసుకొని.... వాకిళ్ళ ముగ్గులు నవ్వుతో.... మరు నాడు గుమ్మాల మావిడి తోరణాలు ఊగుతాయి.

తెల్లవారితే పండుగ ...

ఊరంతా సందడి....

తెలుగు నేలంతా సందడి—

ఎంకమ్మ మొహానికి వెలుగొచ్చింది. ఎంకమ్మ కళ్లలో మాటిమాటికి ముత్యాలు ఊరుతున్నాయి. ఎంకమ్మకు తన కొడుకు మొగిలయ్య రేపు పట్నం నుండి వస్తాడని తెలిసింది....

రేపు పండుగ.

నిన్న కూలి దొరకక తిరిగొస్తున్న ఎంకమ్మకు వినాయకరావు కనిపించాడు. పక్కకు ఒదిగి నిల్చొంది.

ఎంకమ్మను ఎగాదిగా చూసి—

"పట్నంల మీ వోడు కనిపించిండె—" అని నవ్వి— "ఉద్యోగం చేస్తాండు- రేపు వొస్తాడ్లే-" అన్నాడు.

ఆ చల్లని మాట చెప్పిన దొరవారికి చేతులెత్తి దండం పెట్టింది ఎంకమ్మ.

కంటినిండా నిద్రమాని, కడుపు నిండా తినడం మాని....కొడుకే సర్వస్వం అని రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడి కొడుకును చదివించింది.

పెద్దపంతులు "మీ అబ్బాయి చదువులో ఉషారున్నాడు ఎంకమ్మా-" అని చెబితే సంబరపడింది. ఊరి బడిలో

సదానంద శారద



చదువు పూర్తికాగానే పై చదువులకు పట్నం పంపించింది.

అమ్మ కుండా మిగిలినవి గుడిసె, మట్టి కుండలు.... కంచుడు.

షావుకారు కాళ్ళు పట్టుకుంది. అప్పులు చేసింది. అవమానాలు భరించింది. పండుగలు, పబ్బాలను తలపులోనే మిగుల్చుకుంది. నవ్వులను వాయిదా వేసుకుంది. విశ్రాంతిని వాయిదా వేసుకుంది. కళ్ళలో కొడుకునే నిలుపుకుంది. రేపు చెల్లెను వాడే చూసుకుంటాడు అనుకుంది.

"....ఉద్యోగం చెస్తాండు - రేపు వొస్తాడ్లే."

ఆ చల్లని మాట చెప్పిన దొరవారికి చేతులెత్తి దండం పెట్టింది.

పేరు పేరున దేవతలకు దండం పెట్టింది.

పెద్దపంతులు ఇంటికిపోయి వారి పాదాలకు మొక్కింది.

"అయ్యా.... మా మొగిలిగానికి నౌకరయిందట. ఇనాయకరావు దొరకు పట్నంల కల్సిండట...." ఆ మాట లంటుంటె ఆనందంతో ఎంకమ్మ నాలుక తడబడింది-

"అంతా మె చలువ అయ్యా...."

"నాదేముంది ఎంకమ్మా.... అంతా వాడి కృషి ఫలితం. కష్టపడి చదువుకున్నాడు - వృద్ధిలోనికి వచ్చాడు-" అన్నారు పంతులుగారు-

"మీరు అచ్చరం ముక్కలుచెప్పి.... నా కొడుక్కు దారి చూపిండ్లయ్యా....

"నేను వాడికి చేసిందేమీ లేదు ఎంకమ్మా- నా ధర్మం నేను నిర్వర్తించాను అంతే- మొగిలయ్య ఉత్తరం రాశాడా?"

"లేదయ్యా- అద కొత్తపనిగదా- ఎట్లున్నదో- తీరిందో లేదో- పండుగకు వొత్తనని దొరతో అన్నడట...."

"అట్లనా.... వచ్చినంక ఒకసారి రమ్మను...."

"నేను చెప్పాల్నా అయ్యా- ఊళ్ళెకు వచ్చిండంటె మిమ్మల్ని కలువకుంట ఉంటడా...."

"ఇప్పటికైనా నీ కూతుర్ని చదివించు ఎంకమ్మా-"


"వాని ఇట్టం ఎట్లుంటె గట్లనేకాని అయ్యా- నేను వద్దంటనా-"

"పెండ్లి పేరటం అని ఇప్పుడే తొందర పడకు- ఒక సంవత్సరం ఉద్యోగం చేశాక కొంచెం ఆర్థికంగా నిలదొక్కుకొని ఆ ప్రయత్నాలు చేయడం మంచిది...."

"నేను చేస్తననాన్న వాడు చేసుకుంటడా బాంచెను.... మీ మాట వాని మాట ఒకటి...." రెండు చేతులు జోడించి చెప్పింది ఎంకమ్మ.

ం ం ం

మొగిలయ్యకు ఉద్యోగం దొరికిందని విని—



"ఎంత కష్టపడితివక్కా ఓ పూట తిని ఓ పూట ఉపాసం ఉండి కొడుకును చదివిత్తివి ఇగ నీ కష్టాలు దాపినై విమ్మ పూవుల్లి పెట్టుకొని పాత్తదే కొడుకు నువ్వు పడిన గోస మొగిలయ్యకు తెల్వదా" అంది ఎంకమ్మతో కూలిపనిచేసే చెంద్రమ్మ

"ఇంగ నీ సంసారం ఒడ్డునపడింది ఎంకమ్మా పొల్లగురించి బుగులు పడకు- ఇగ దాని అన్నే దాని సూసు కుంటడు-" అన్నాడు వెంకటాద్రి

"నీ పూలు దేవునికి ముట్టిన యక్కా" అంది పారెమ్మ

అన్నకు ఉద్యోగం దొరికిందని విని నీల లేత మనసు ఆనందంతో గంతులు వేసింది- విరగబూసిన మోదుగు కొమ్మలా ఊగింది పెద్ద చెరువు మత్తడిలా ఎగిసిపడింది

మా అన్నకు నౌకరయింది మా అన్నకు నౌకరయింది అని పదే పదే అనుకుంది

ఇక సామాన్లు ఇవ్వడానికి సావుకారు శంకించడు

తలకు నూనె లేదని పక్కింటి పుల్లమ్మ వెక్కిరించదు

చింపుల బట్టల్ని చూసి ఉన్నమ్మలు ఎత్తిపొడవరు చూపుల బాణాలు విసరరు సానుభూతి చెప్పి గుచ్చరు

పెద్దింటి రంగమ్మ కూతురు రంగా రమ్మ పట్టుకుచ్చుల లంగా మీదికి నీల మనసు పోలేదు

షావుకారు చిన్నకూతురు పట్టమ్మ బంగారు పోగులు నీల కళ్ళలో మెదల లేదు

పొరుగింటి కామాక్షి పట్టా గొలుసులు, జేజమ్మ చేతి కడియాలు, పారెమ్మ చేసె రూపాయికి నాలుగు అరిసెలు సీలకు గుర్తురాలేదు

నాయేస్తూంటె నడుం నొచ్చి విల్లువ్వనందుకు తల్లి పడే పాట్లు గుర్తొచ్చాయి .

వడ్డీ ఇవ్వలేదని పాపయ్య తిట్టే బూతులు గుర్తుకొచ్చాయి

నాలుగేండ్లకింద మూలకు పడిన పలకా, పుస్తకాలు గుర్తుకొచ్చాయి

"నేను మళ్ళ బడికి పోత. మా అన్న నన్ను సదివిస్తడు "

కూతురి కళ్ళలోని ఆనందాన్ని చూసి ఎంకమ్మ కళ్లు చెమర్చాయి

"అవ్వా- నీళ్లు తేనా?" అడిగింది సీల

"తేపో బిడ్డా "

కుండ తీసుకొని నీళ్ళకు వెళ్ళింది సీల

ఇదివరకు వాళ్ళ బావి నీళ్ళకు పోతే ఎమురింటి మల్లమ్మ నూరు తిట్టిపోసేది ఒక్కొసారి వెళ్ళగొట్టేది-

మల్లమ్మ ఇంటికి నీళ్ళకు పోవాలంటె నరకంలో అడుగుపెట్టినట్టుగా ఉండేది

కసురుకునేప్పటి ఆమె మొహం గుర్తుకొస్తె సీల జడుసుకునేది

"మందికోసం బావి తవ్వకున్నమా!" అని తిట్టే మల్లమ్మకు పంటలిచ్చె పొలాలున్నాయి పాలిచ్చె బర్లులున్నాయి వడ్డీకిచ్చే డబ్బుంది నీలను చూస్తే కోపం ఉంది పేదవాళ్ళంటె కొందరికి కోపం పేదవాళ్ళతో మాట్లాడితే, పేదలను తాకితే తని అంటుకుంటుందని భయం

అలాంటి మల్లమ్మ మొహం ఇపుడు నవ్వులాక్కొని "నీళ్లు తీసుకపోనా పెద్దమ్మా " అని సీల అడగ్గానే తనను పెద్దమ్మా అని పిలిచినందుకు మొహం చిట్లించలేదు సరికదా "తీసుకపో బిడ్డా " అంది.

"మీ అన్నకు పట్నంల నౌకరియిందట కదా?" అని అడిగింది

"అన్నతో పట్నం పోతిరా ఇక్కడ్నే ఉంటరా?" అని అడిగింది


"మీ అవ్వ శాన కష్టపడ్డది కాదు బిడ్డా! ' అంది

"ఇప్పుడు దానికేం కాలుమీద కాలేసుకొని రంగారంగా అనుకుంట బతుకుద్ది " అంది

"కుండ ఎత్తుకుంటవా ఎత్తనా!" అని అడిగింది

"అగు బిడ్డ ఇంత పిండికాయ రొక్కు ఎత్తి కొంటపోతువూ " అంది

"ఓవ్వ రేపు అన్న వచ్చేపొలకె అన్నం కూర వండి పెత్తనే- సావుకారింటికి పోయి బియ్యం తేనా '"



అని తల్లిని అడిగింది నీల

"వొద్దు బిడ్డా పాతబాకి అడుగుతాదే" అనలేకపోయింది ఎంకమ్మ.

కొడుకు రాగానే తమ తమ బాధ తేపి వాడికి తెలిసీకుండా తృప్తిగా భోజనం పెట్టాలని ఆ తల్లి మనసు తహ తహ పడుతోంది—

"ఉద్దెర రెండు శేర్లు బియ్యం ఇయ్యమని అడుగుబిడ్డా.... ఇయ్యక పోతే నేను ఎవ్వల్లన్నా బతిమిలాడి తెస్త తీయి..." అనిచెప్పింది

బెల్లంమీద వాలే ఈగల్ని. దోమల్ని కొట్టి కొట్టి మనుషుల్ని కూడా అలాగే ఈసడించుకోడానికి అలవాటు పడిన సుబ్బిసెట్టి... నీలను చూసి

"ఏం కావాలె పిల్లా.... మొహంమీద ఎంత తెలివి కనబడ్తాందె.... అప్పుడు నౌకరయిందనా!" అన్నాడు

"మా అవ్వ రెండు శేర్లు బియ్యం ఇయ్యమన్నది సేటు...."

"రెండు శేర్లుకాదె నాలుగు శేర్లు తీసుకపో-ఏడికి పోతాయి ."

అసలు బరువు పావు తక్కువ నాలుగు కిలోలు సుబ్బిశెట్టి తరాజు మాత్రం నాలుగు కిలోలని [illegible]కి పోసింది బియ్యం

"బియ్యం పక్క పెడితే... ఉప్పులు ఏం కావాలన్నా తీసుకపో-" అన్నాడు సుబ్బిశెట్టి.

నీల మొదట ఆశ్చర్యపోయినా ఆ తరువాత కావలసిన దినుసులు కొన్ని తీసుకుంది

ఖాతా పుస్తకం తీసి పద్దు రాసుకు న్నాడు సుబ్బిశెట్టి.

అమాంతం తన బతుకు మలుపు తిరిగినట్లు అనిపించింది నీలకు.

గుడిసెవైపు నడుస్తుంటె కాళ్ల గాలిలో తేలిపోతున్నాయి....

సుబ్బిశెట్టికి దయ గల మొహం మొలిచినట్టు తల్లికి చెప్పడానికి ఆ అమ్మాయి వడి వడిగా నడవసాగింది

ం ం ం

పెచ్చులూడిన గోడలకు ఎర్ర మట్టి పూసింది ఎంకమ్మ.

ఎత్తుపల్లాల నేలనున్నగా అలికింది.

"పాలు పెరుగు కావాలంటే కొం టబో ఎంకక్కా...." ఇంటిదాకా వచ్చి చెప్పిపోయింది ముత్యాలు.

చెలమయ్య వొచ్చి వాళ్ళ చెలక పేరుశెనక్కాయలు పెట్టి పోయాడు. "అత్తా. బావొస్తె కాల్చిపెట్టు." అని వరువలు కలిపాడు

"తిన్నారా చెల్లె" ఇటు మాట్లాడు తుంటే ఎటోచూసే రంగమ్మ తానే పలకరించింది.

"నీలక్క ఎక్కడికి పోయింది?"

"మా ఇంటికాడ సుద్దతెచ్చి ముగ్గు లేయరాదు పెద్దమ్మా...."

ఊరు తమను పట్టించుకుంటున్నట్లు అని పించింది ఎంకమ్మకు.

ం ం ం

ఆ రాత్రి—

"పడుకోవే...." అని పదే పదే కూతురుని అందేకాని తన కంటికి విశ్రాంతి వస్తేగా.

ఎప్పుడు తెల్లవారుతుందా....ఎపుడు కొడుకును చూసుకుంటానా అని కళ్లు ఆత్రుత పడుతున్నాయి.

"కడుపు చిన్నది చేసుకొని కళ్లు పెద్దవి చేస్కొని చదివిస్తివి...."


"తండ్రి పోయినా ఆ లోటు రాని వ్వక పిల్లల్ని పెంచితివి. నీ కష్టాలు బాసినాయి.... నువ్వు ఎదురు చూసిన రోజులు వచ్చినయ్....నీ శ్రమ వృథా పోలేదు ఎంకమ్మా...."

ఆ మాటలు ఆమె చెవుల్లో గింగురు మంటున్నాయి. తన కొడుకు ప్రయోజ కుడయ్యాడని అందరూ అనడం ఎంకమ్మకు ఆనందంగా ఉంది గర్వంగా ఉంది.

తూర్పు ఇంకా తెలతెల్లవారకముందే వెలుగురేఖలు ఇంకా చీకటి ముసుగును పూర్తిగా లాగివేయక ముందే ఎంకమ్మ వాకిలి ఊడ్చి కల్లాపి చల్లింది. ముగ్గులు పెట్టింది.

నీల అన్నం వండి కూరచేసింది. తలంటి స్నానంచేసి జడ పనులుగా అల్లుకుంది. చేమంతిపూలు పెట్టుకుంది

"అవ్వా! పొద్దటిబస్సుకు అన్న వచ్చిందేమో సూత్తానే." అని వూరి పొలిమేరదగ్గలకు పోయి నిల్చుంది.



ఆ వూళ్లోకి బస్సురాదు. రెండుమైళ్ళ దూరాన బస్సు దిగి వూళ్లోకి నడిచి రావాలి.

ఊరి పొలిమేరలో చెరువు గట్టుమీద నిల్చుంటె దూరంగా బస్సుదిగి వచ్చే జనం కన్పిస్తారు.

పొద్దుటి బస్సు వచ్చింది, వెళ్ళింది కాని నీల అన్న మాత్రం రాలేదు-

ఎదురు చూస్తూ అలాగే చెట్టుకాను కొని నిల్చుంది నీల-

వూరు పండుగ హడావిడిలో ఉండి ఓల కళ్లు దారికి హత్తుకపోయాయి..

గుడిసెలో గుండె నిలవక మాటిమాటికి బయటికొచ్చి చూస్తున్నది ఎంకమ్మ.

చూసి చూసి....తనూ చెరువు కట్ట మీదకొచ్చి నిల్చుంది-

రెండవ బస్సుకూడా వచ్చి వెళ్లి నట్టుంది-

గాజుల వీరయ్య వస్తున్నాడు..

పట్నం నుంచి గాజులు, రిబ్బన్లు తెచ్చి వూరిలో అమ్ముతుంటాడు వీరయ్య.

అతనికి ఎదురు వెళ్లి-

"వీరయ్య మావా మా అన్న

పించాడా?" అని ఆత్రంగా అడిగింది నీల.

వీరయ్య తలెత్తి నీలను వెంకమ్మని చూశాడు...

"ఆ.. కనిపించాడు," అన్నాడు మెల్లగా.

"నౌకరియిందట కదా.. మామా... ఇయ్యాల వత్తానన్నడట"

"ఎవరు చెప్పిండ్లు తల్లీ! మిమల్ని పరిహాసం చేయడానికి అట్ల చెప్పి ఉంటరమ్మా.." అని ఆగి ఏదో చెప్పడానికి సంశయించసాగాడు...

"వీరన్నా, నా కొడుకు ఎట్లున్నడు వీరన్నా...." కంగారుగా అడిగింది ఎంకమ్మ

"మొగిలయ్యకు నౌకరి దొరక్క పిచ్చివాడిలా రోడ్లమీద తిరుగుతున్నా డమ్మా. ఊరికి పోదాం రమ్మని ఎంత చెప్పినా రానన్నాడు.. "

ఆ మాట వినగానే ముందున్న చెరువు అమాంతం లేచొచ్చి మీద పడి నట్లయింది. తల్లిని చుట్టేసి బావురు మంది నీల "అవ్వ. అన్నా.." అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది.

ఎంకమ్మ ఘోరంగా కనులు మూసు కుంది.

తుమ్మముల్లాంటి ఆ కళ్లలోంచి 'రేపు' కన్నీళ్లై చెంపలమీదికి జారింది. ★

: కవితా వచనం :

సూర్యుడు కిరణాల్ని విసర్జిస్తాడు!

ఇంట్లోకి ఒక కొత్తవస్తువు నివాళ చేర్చవనుకో! మనస్సులో ఒక కొత్త భావాన్నివాళ దూర్చావనుకో! లైబ్రరీలోకి ఒక కొత్త పుస్తకాన్ని వాళ కూర్చావనుకో, చాలా రోజులుగా పేరుకున్న, మాసిపోయిన, నలిగిపోయిన, ప్రాణంకోల్పోయిన వస్తువుల్ని బయటికి పారేయవూ? పారేయక పోతే ఏదీ చోటు? కొత్త కెరటాలకు పాత కెరటాలు చోటీయవూ? ఎండ రాగానే ముసురు మబ్బులు తప్పుకోవూ? కొత్తగా పొట్ట నింపుకోబోతూ పాతను విసర్జించక పోవడం రోగం కాదూ? సూర్యుణ్ని చూడూ! కిరణాల్ని విసర్జిస్తాడు! చంద్రుణ్ని చూడూ! వెన్నెలనే విడిచివేస్తాడు! భూమిని చూడూ! బంగారాన్ని కూడా దాచుకోదు! తీగల్ని చూడూ! పరిమళాన్ని సైతం పారేయదు! పాతవ్యవస్థను వదిలేయ్ సమాజమా! కొత్త వ్యవస్థ వస్తుంది కనుక!

మిరియాల రామకృష్ణ

పందెం

మల్లాది వెంకటకృష్ణమూర్తి

గుంటూరునించి సికింద్రాబాద్ వెళ్ళే కృష్ణా ఎక్స్‌ప్రెస్ రోజులాగానే గంటంపావు ఆలస్యంగా వచ్చి, వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఆగింది.

మూడో నంబర్ కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కాడు సందీప్. ఖాళీగావున్న ఓ సీటులో కూర్చుని, వెంటనే ఎదురుగా కూర్చుని వున్న ప్రయాణీకులతో మాటలు కలిపాడు.

"ఆలస్యంగా వచ్చింది కదండీ?"

అతని ఎదురు సీట్లలలో కూర్చుని వున్న అర్థడజను మంది అమ్మాయిలు సందీప్ వంక మౌనంగా చూసారు.

"మీరు కాలేజీ స్టూడెంట్స్‌లా కనబడుతున్నారు?" ప్రశ్నించాడు.

"అవును"

"గుడ్ నేనూ స్టూడెంట్‌నే, ఇక్కడే ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్నాను" ఇంగ్లీషులో చెప్పాడు.

జేబులోంచి ఎక్స్‌లెయిర్ చాక్‌లెట్స్ తీసి ఓ అమ్మాయి అందించి చెప్పాడు..

"తీసుకోండి"

తనొకటి నోట్లో వేసుకున్నాడు..

"కొత్తవాళ్ళ దగ్గర తీసుకోం" చెప్పింది ఆ ఆరుగుర్లో ఓ అమ్మాయి

"ఆల్‌రైట్ చిన్నపందెం కడదామా పోని" అడిగాడు నవ్వుతూ.

పందెం అనగానే ఆరుగురి మొహాల్లో ఉత్సాహం తొంగిచూసింది...

"ఏం పందెం?" అడిగిందో అమ్మాయి.

కృష్ణా ఎక్స్‌ప్రెస్ కదిలింది..

సందీప్ ఓ సారి రెండువేపులా చూసి చెప్పాడు.

"నేను చైన్ లాగతాను"

"ఎందుకు?" అడిగింది చేతితో ఎక్స్‌లెయిర్స్ చాక్లెట్స్ పట్టుకున్న అమ్మాయి..

"పందేనికి ఏదో ఒకటి ఉండాలి"

"చైన్ లాగితే ఫయిన్ వేస్తారు"



చెప్పింది అంతదాకా అసలు మాట్లాడని ఓ అమ్మాయి పొద్దిగా భయంగా.

"కబుర్లే ఏం లాగలేదు" ఉడికిచ్చింది మరో అమ్మాయి.

సందీప్ ఆ అమ్మాయి వంక సీరియస్‌గా చూశాడు...

"పందెం" దృఢంగా చెప్పాడు

"చెయిన్ లాగుతారా?" అడిగింది ఓ అమ్మాయి.

"షూర్ నా పందెం వంద" జేబులోంచి వందరూపాయల నోట్లు తీసి చూపించాడు.

ఓ అమ్మాయి తక్కున వంద కాగితం లాక్కుంది.

"నా పందెం పది రూపాయలు" చెప్పింది.

"నాదీ పది" ఇంకో అమ్మాయి చెప్పింది

"అందరూ తలో పది రూపాయలూ పందెం కాయండి ఓ కే?" అడిగాడు సందీప్.

"ఓ కె ప్లెసెఎక్స్‌ప్లెయిర్స్" చెప్పింది వాటిని పట్టుకున్న అమ్మాయి.

"అందరిచేతా అప్పుసనిపించండి"

"ఈ పందెం ఇష్టమే అనేవారంతా చేతులెత్తండే" ఎక్స్ప్లెయిర్స్ అమ్మాయి చెప్పింది.

ఏడుగురు చేతులెత్తారు...

ఏదోవ్యక్తివంక చూశారు ఆ ఆరుగురు అమ్మాయిలు, సందీప్.

తెల్లటి జుట్టు, ఖద్దరులాల్చీ, ఖద్దరు పంచె మెళ్లో కనపడే బంగారపు చెయిన్.

"నేనూ పందెం కాస్తున్నాను పది నాది" చెప్పాడు ముసలాయన నవ్వుతూ

"షూర్" చెప్పాడు సందీప్

"ఆ అలారం చెయిన్ లాగాలి" చెప్పాడు దానివంక చేత్తో చూపించి.

"అవును అదే మీ మెళ్లో చెయిన్ కాదు" ఓ అమ్మాయి చప్పునచెప్పింది.

ఓ సారి చేతి గడియారం వంక చూసుకుని చెప్పాడు సందీప్.

"ఆ చెయినే"

"నీ పందెం ఎంత?" అడిగాడు ముసలాయన.

"మీదెంతో నాదీ అంతే"

"సరే మొత్తంనాది డెబ్బయ్ రూపాయలు" ఉత్సాహంతో చెప్పాడు ఆ ముసలాయన.

"రెడీ?" అడిగింది ఓ అమ్మాయి


"రెడీ"


లేచి నిలబడ్డాడు సందీప్.

"పందెం వప్పుకున్నట్లేనా?" అడిగాడు ముసలాయన అందరినీ.

తలూపారు అంతా.

"మంచిది నా సలహా ఒకటి


రామబాణం
హైదరాబాదు ఖమ్మం ఆదిలాబాదు జిల్లాలు తప్ప మన రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలూ దుర్భిక్షానికి లోనయ్యాయి! తెలుసా?!
ఈ ఏడు మొత్తం 109 లక్షల ఎకరాల్లో పైరు వేయగా 80 లక్షల ఎకరాల్లో పంట సర్వనాశన మైంది!!
విలువరూపేణా చూస్తే 605 కోట్ల రూపాయల మేరకు పంట నష్టమైంది!
నీకు తెలుసో తెలియదో! లక్షలాది రైతులూ వ్యవసాయ కార్మికులూ దుర్భిక్షానికి లోనై జీవనోపాధి కోల్పోయారు!


ఐతే మనం భయపడనక్కర్లేదు! మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని 200 కోట్లు ధన సహాయం కోరింది!!
ఆడబ్బు కేంద్రంనుండి రావడమే తరువాయి! మన కష్టాలు గట్టెక్కినట్లే!!
605 కోట్లు నష్టపోతే మనం కోరింది 200 కోట్లా! ఐనా కేంద్రం నుండి వెంటనే డబ్బొస్తుందనుకుంటున్నావా
డబ్బుమాత్రం ఛస్తే రాదు! ముందు దుర్భిక్షప్రాంతాలను పరిశీలించడానికి ఓ పెద్ద పరిశీలక బృందం వస్తుంది! ఆ తర్వాత యింతే సంగతులు!!

"ఏంటావా బాబు" అడిగాడు ముసలాయన సందీప్‌ని.

"ఏమిటి?"

"చెయిన్ లాగపు-పందెంవోడిపో. అదే నీకు లాభం" నవ్వుతూ చెప్పాడు

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగింది సందీప్‌గాదు ఆ ఆరుగురిలో ఒకరు.

గర్వంగా నవ్వాడు.

"ఆ చెయిన్ లాగటానికి సరయిన కారణం లేకపోతే. లాగినవాళ్ళకి రెండు వందల ఏభయ్ రూపాయల జరిమానా లేదా మూడు నెలలు జైలు శిక్ష లేదా ఆ రెండు విధింప బడవచ్చు" రాఫీగా చెప్పాడు.

"జైలు శిక్ష" భయంగా అడిగింది ఓ అమ్మాయి.

"అవును వైద్య సహాయంకోసం, ఇంకా ఏదైనా ఎమర్జన్సీలో మాత్రమే లాగాలి అది"

అంతా సందీప్ వంక చూశారు. వందరూపాయల నోటుని తన జాకెట్లో దాచుకుంది దానిని లాక్కున్న అమ్మాయి.

"నీవు పందెం ఓడిపోతేనే లాభం. డెబ్బయ్ రూపాయలే నష్టపోతావ్. పందెం గెలవటానికి అది లాగితే రెండు వందల ఏభయ్ రూపాయలు జరిమానా చెల్లించాలి. అంటే ఈ పందెం గెలవటంవల్ల నూట ఎనభయ్ రూపాయలు అధికంగా నష్టపోతున్నావన్నమాట" ముసలాయన గర్వంగా చెప్పాడు.

సందీప్ వంక చూశారు ఆరుగురు అమ్మాయిలే కాదు పందెం కట్టకుండా వాళ్ళ సంభాషణ వింటున్న ఇతర ప్రయాణీకులు కూడా చూశారు.

"తిక్కరోగం కుదిరింది ఊరికే కూర్చోక ఎందుకీ పందేలు?" అనుకున్నారు కొందరు మనసులో.

తాము పందెం గెల్చినట్లే అనుకుని అమ్మాయిలంతా ఎక్లెర్స్ తీసుకుని తినసాగారు నవ్వుకుంటూ.

ఎవరూ వూహించలేదు అలా జరుగుతుందని

సందీప్ ఏమాత్రం తొట్రుపాటు పడలేదు.


చేతిని చాపి అలారం చెయిన్‌కి వున్న ఎర్రటి పిడిని, దాని హోల్డర్ లోంచి బయటికి తీసి బలంగా లాగాడు చెయిన్‌ని.

ఆ ముసలాయన నమ్మలేనట్లుగా చూసాడు సందీప్ వంక.

అమ్మాయిలు నోట్లోని చాక్లెట్లని చప్పరించడం ఆపి సందీప్ వంక విభ్రాంతిగా, భయంగా చూసారు.

చెయిన్ లాగగానే అందరూ అనుకునేట్లుగా బ్రేక్ యాంత్రికంగా పడదు. ఇంజన్‌లోని డ్రయివర్‌కి

లేడీ టైపిస్టు:



తెలుస్తుంది ఎవరో చెయిన్ లాగినట్లు. వేక్యూం బ్రేక్ లోని ప్రెషర్ లో మార్పు రావడం వల్ల.

కృష్ణా ఎక్స్ప్రెస్ ఇంజన్ డ్రయివరు బ్రేక్ వేసి రైలుని ఆపాడు. ఖాజీపేటకి కిలోమీటన్నర దూరంలో ఆగింది కృష్ణా ఎక్స్ప్రెస్.

సందీప్ కూర్చుని నవ్వుతూ చూసాడు ఆ అమ్మాయిల వంక, ముసలాయనవంక.

తర్వాత మౌనంగా చేతిని చూపాడు. ముందర సందీప్ వంద అతని చేతిలో వుంచింది దాన్ని తన జాకెట్ లో దాచిన అమ్మాయి బయటికి తీసి ఆ నోటుని గట్టిగా ముద్దు పెట్టుకున్నది.

"గుడ్ మీ పదులు తీయండి" చెప్పాడు.

ఒకరి మొహాలు మరొకరు చూసుకున్నారు తర్వాత ముసలాయనతో సహా ఆ ఏడుగురు తము ఓడి పోయిన పదులని సందీప్ కి అందించారు.

"నా చాక్లెట్స్?" అడిగాడు సందీప్.

"తింటున్నాం" చెప్పింది అమ్మాయి

"వాటిని కూడా పందెం కాసాంగా ఎలా తింటారు?" గద్దించాడు సందీప్.

బిత్తర పోతూ చూసారు ఆ ఆరుగురు.

"దాని ఖరీదు ఇచ్చేయండి"

తోటి ప్రయాణీకుడొకడు సలహా ఇచ్చాడు. అప్పటికే వారి చుట్టూ చాలా మంది గుమిగూడారు.

"ఒక్కదాని ఖరీదు అయిదు రూపాయలు " చెప్పాడు సందీప్.

"అన్యాయం" అరిచారు ఇద్దరమ్మాయిలు.

"రెండురూపాయలు చేసుకోండి" వేలగా చెప్పిందీ అమ్మాయి.

మరో పన్నెండు రూపాయలు సందీప్ చేతిలో పడ్డాయి.

"ఎనభై రెండు రూపాయలు లాభం" నవ్వుతూ చెప్పాడు ఆనందంగా.

గార్డ్, ఇంజన్ డ్రయివర్ వచ్చారు రైలు ఆగిన అయిదు నిముషాల తర్వాత.

"ఎవరా చెయిన్ లాగింది?" అడిగాడు గుమిగూడిన జనాన్ని చూసి

సందీప్ లేచి నిలబడి చెప్పాడు

"నేనే-"

"ఎందుకు?"

"నా పర్స్ కిటికీలోంచి పడిపోయింది అందుకని లాగాను"

కొద్దిసేపు చర్చ జరిగాక రెండు వందల ఏభై రూపాయలు ఫైన్ వేయాలనే నిర్ణయించాడు గార్డ్.

మారు మాట్లాడకుండా ఫైన్ కట్టేసాడు సందీప్. చెయిన్ని సవరించి బయటికి వెళ్ళారు గార్డ్, డ్రయివర్, అసిస్టెంట్ డ్రయివర్.

రైలు మళ్ళీ కదిలింది పావు గంట తర్వాత.

"మీకు ఒక్కొక్కరికి పన్నెండు రూపాయలే నష్టం. నాకు మాత్రం నూట అరవై ఎనిమిది రూపాయలు నష్టం."

వెక్కిరింపుగా చెప్పింది జాకెట్లో పంద దాచిన అమ్మాయి.

సందీప్ బదులుగా నవ్వి వూరుకున్నాడు. మరో అయిదు నిముషాల తర్వాత రైలు కాజీపేట స్టేషన్లో ఆగింది.

ఆగి ఆగకుండానే దాదాపు పది మంది కుర్రాళ్ళు లోపలికి పరుగెత్తు కొచ్చారు.

"కంగ్రాట్స్ యుహేవ్ డనిట్" అని అంటూ సందీప్ని చుట్టుముట్టారు. అతనితో కరచాలనం చేసారు.

సందీప్ గర్వంగా నవ్వి లేచి నిలబడ్డాడు.

"ఏమిటి గొడవ?" అడిగాడు ముసలాయన వాళ్ళలో ఒకరిని.


"వరంగల్లో బయలు దేరిన కృష్ణా ఎక్స్ప్రెస్ పావుగంటలో కాజీపేట వచ్చేస్తుంది కాని అరగంటలోగా అది ఇవాళ రాదని పందెం వేసాం. మేం ఇంజనీరింగ్ కాలేజిలో మూడో సంవత్సరం చదువుతున్నాం ఫైనల్ ఇయర్ విద్యార్థులతో పందెం వేసుకున్నాం " ఆనందంగా చెప్పాడు ఓ విద్యార్థి ఆ ముసలాయనతో.



మీ ప్రియమైన సినీతార రాజ్‌కమల్ నూర్జహాన్ చీరలో..
రాజ్‌కమల్ చీరలు అన్ని ముఖ్య షోరూములలో దొరుకు

JYOTI DEC'82

లేడీ టైపిస్టు:



"ఎంతకి పందెం?" పెగుల్చుకొని అడిగాడు ముసలాయన.

"మా అందరికీ తలో బీర్ బాటిల్ ప్లస్ ఆరు వందల నలభై అయిదు రూపాయలు"

"ఇరు పక్షాలలో వరంగల్ రైలు బయలుదేరిన టైం ఒకరు నోట్ చేసుకుంటే ఇక్కడికి వచ్చిన టైం మరొకరు నోట్ చేసుకున్నాం.

"మేమే గెలిచాం. చెయిన్ లాగి రైలు ఆపుతానని చెప్పాడు సందీప్ నిన్నంతా ఆలోచించి"

సందీప్ ఆ అమ్మాయిల వంక చూడనయిన చూడకుండా బయటికి నడిచాడు.

ఆ ఏనభై రెండు రూపాయలు సందీప్ వ్యక్తిగతంగా గెలుచుకున్న పందెం అనీ, అతను కట్టిన రెండు వందల ఏభై రూపాయల ఫైన్ వాళ్ళు గెలుచుకున్న పందెం డబ్బులోంచి తీసేసి, మిగతాది అంతా పంచుకుంటారని అప్పుడే ఆలోచించకుండానే పందెంలో ఓడిపోయిన ఆ ఏడుగురితో పాటు మిగతా ప్రయాణీకు అందరికీ అర్థమైపోయింది. ★




ఎ.పూర్ణచంద్రరావు సమర్పించు

బాబూ ఆర్ట్స్

ఇల్లాలి కోరికలు

భారతి పదహారణాల తెలుగింటి ఆడపడుచే గాని - నూరుపైసల తెలుగింటి ఇల్లాలు కాదు. దానికి ఓ కారణం వుంది. భారతి అగ్నిసాక్షిగా పెళ్లాడి ఆనందంగా అత్తింటికి వెళ్లి పది కాలాల పాటు కాపురం చెయ్యలేదు. తాగుబోతు, తిరుగుబోతు, జూదరి అయిన భర్త చేతిలో పడి ఆత్మహత్యా లాంటి హత్యకు ఎదురయ్యింది.

ఇంటింటికో చరిత్ర
మా
ఇల్లాలిదో చరిత్ర!



అదిగో ఆనాటి నుంచి భారతికి పెళ్ళన్నా మగవాళ్ళన్నా బెరుకు పట్టుకుంది. తండ్రి కన్నీళ్ళు చూసి తట్టుకోలేక పెళ్ళిచూపులకు తయారయ్యింది. పెళ్ళిచూపుల తతంగాన్ని రివర్స్ గేరులో ప్లే చేసి పంచప్రాణాల్లాంటి అయిదు కోరికలు కోరి ఆ రకంగా ఒప్పుకొనేట్టయితేనే పెళ్ళి అంది. సురేష్ అందుకు అంగీకరించాడు -

ప్రేమ - పవిత్రం
పెళ్ళి - పవిత్రం
ఇది తరతరాల చరితం



భగవంతుడికి ఒకటే విశ్వరూపం. కానీ సమాజంలో నలుగురితో కలిసి తిరిగే మగవాడికి అనేక రూపాలు సురేష్ మొహమాటం కోసమో అలవాటు మానుకోలేకో ప్రవర్తించే ఒక్కొక్క రూపానికి ఒక్కొక్క అవతారమెత్తి ఖండించిందా ఇల్లాలు. కానీ రోజులన్నీ ఒకేలా వుండవు కదా — ఒక దుర్దినాన అవతార సమాప్తి జరిగింది.

అరచేతిలో
ప్రమాణం
ఏడడుగులు
నడిచే వరకే -




బాటసారులొకటే అయినా బాటలు వేరయ్యాయి
చేరిన వారి గమ్యాలను ఒక దరి చేర్చడానికి
భారతి తండ్రి ప్రయత్నించ లేదు. ఎందుకని?
సురేష్ తల్లిదండ్రులూ ప్రయత్నించ లేదు -
ఎందుకని? మూడు ముళ్ళు విడిపోతే కలిపే
దెవ్వరు?

ఇల్లాలికి కావలసింది
పాదాల దగ్గర చోటా? సమాన హక్కులతో
ఆయన పక్కన
సీటా?!







ముద్దుబిడ్డలా? మమతానురాగాలా? ప్రతి ఇంట్లో
అనునిత్యం తమకుటుంబ జీవితంలో ఎదుర్కొనే
సమస్యలతో - చిలిపి కలహాలతో - ఆరాట
పోరాటాలతో - నిట్టూర్పుల నిస్సహాయతలతో
సున్నితమైన హాస్యగమనంతో ప్రతి
ఇల్లాలు, ఇంటాయన చూసి
నేర్చుకోవలసిన కథాంశం. ఇల్లాలికోరికలు
అమ్మ మంచా? నాన్న మంచా?!
కలిసుంటేనే ఇద్దరూ మంచి!

ఈస్ట్‌మన్ కలర్ కెమెరా: ఎస్. గోపాలరెడ్డి, సంగీతం: చక్రవర్తి
మాటలు: పరుచూరి (బ్రదర్స్), కథ: [illegible], పాటలు: ఆత్రేయ,
వేటూరి సుందరరామమూర్తి, విడుదల: వి.ఎమ్.సి., లక్ష్మీచిత్ర,
శ్రీ లక్ష్మీచిత్ర. నిర్మాత: జి. బాబు B.Sc.,
దర్శకత్వం: జి. రామమోహనరావు

[illegible]



మరో ఆకలి కథ

ప్రసేన్



ఇంతా గమ్యానికి సగం దూరంలోనే వున్నానని విసుగుతోమండి పడుతున్నాడు సూర్యుడు. ఆ సమయంలో కూడా రద్దీగా దుకాణాలతో స్మశానంలో కాల్తున్న కాష్టంలా వెల్గిపోతోంది సెంటర్. అందాన్ని అరువు తెచ్చుకుని సామాన్యుడ్ని వూరించి వరసాలాడే పాషాణాలు....వున్నవాళ్ళకేఅవి దుకాణాలు, లేనివాళ్ళకు వస్తు ప్రదర్శన శాలలు. రద్దీ ....అంతా రద్దీ.

అద్దంలాంటి రోడ్డుమీద చీమల్లా జనం. అద్దం మూలమీదరెండు ప్రాణమున్న చిన్న, పెద్ద ముద్దలు- కొత్త గుడ్డకు మాసికల్లా వాళ్ళ ముందు పరచిన గుడ్డకూడా ఖాళీగానే వుంది - వాళ్ళ కడుపుల్లా - మనదేశంలో సోషలిజంలా వున్న చీమల నిర్దయకు ప్రతీకగా.

వళ్ళప్పగించి కళ్ళప్పగించేది రూపాయికోసం- పెద్దముద్ద ఇపుడా

అవకాశమూ లేకుండా కుళ్ళిందా వాళ్ళు ఎన్నో రూపాయలు మింగి.

చివరకు మిగిలిన, కట్టిన శాలిని తెంపుకుపోయిన పిరికితనం గుర్తొచ్చి నపుడల్లా వాడంటే జాలి- పిరికి తనపు ప్రతిరూపాన్ని చూస్తున్నపుడల్లా కడుపు కోత పెద్దముద్దకు.

చిన్న పిరికితనం బ్రతికుందంటే ఎవడూ నమ్మడు.

గాలి - కడుపుసు వీపునుండి వేరు చేయడం చూస్తే తప్ప..

చిన్న పిల్లాడు బెలూన్ వూదుతున్న అనుభూతి....

ఎపుడు పేల్తుందో అన్నట్టు గాలిని భోంచేస్తున్న కడుపుబూర.

తారాజువ్వల్ని కడుపులో త్రిప్పు తున్న ఆకలి పేగుల్ని కొరుకుతోంది తిందామని.

ఆకలిలా మండుతున్న సూర్యుణ్ని చూపి ఆ శరీరాల్లోని ప్రతి భాగం ఏడు స్తోంది చెమట కన్నీరు కారుస్తూ, అది మూడు రోజులుగా తాగుతున్న మునిసి పాలిటి కుళ్ళు నీరు, వీధిపాలిటి వరం.

కుళ్ళు శరీరం వ్యభిచారాన్ని అడుక్కోమంది. వక్క చీమా తల తిప్పి చూడటం లేదా ముద్దలవంక అదోపాపంలా ....

ఆరు పూటల ఆకలి కేకలకు భయ పడి చిన్నకళ్ళ స్పృహ పారిపోయింది.

పెద్ద కళలోంచి ముక్కలు ముక్క లుగా చూపులు.

చిన్నకళ్ళు తెరిపించాలని పెద్దకళ్ళ తపన.

తపన చేతులు చాపింది.

ఘరానా చీమలు దూరంగా జరి గాయ్.

పేద చీమల కళ్ళలో అసహాయత.

ధనవంతుల గుండెలదే లోహమో? ఎంతకూ కరగవు!

ఏదో సూటు గుండె కరిగి తనవేపు కదలడం చూసిందో చూపు ముక్క. ఆశ కళ్ళు తెరిచింది, పూర్తిగా, బల వంతంగా సూటు గుండె, జేబులో చేయిపెట్టింది.

పది రూపాయల నోటు గద్దమీద- కళ్ళలో మెరుపై మెరిపించి.

అపనమ్మకం నోటుకేసి చేతిని పంపింది.

సూటుకాలు నోటుమీదకు జరిగింది.

కళ్ళలో వెలుగు వూగిసలాడింది.

ఆకలి దీనంగా చూపింది.

సూటు ఏదో చెప్పింది. దైన్యం భయంగా దూరం జరిగింది కరిగిన గుండె కాదు కరిచే గుండె.

పది రూపాయల కోసం కొడుకు నమ్మకోవడమా? లేదు పిల్లేదు!

తిన్య

మా అమ్మా నాన్నా
జూదపు ఆటలో
నేల మీద పడ్డ పావులా
జీవిత చదరంగంలో
ఓడిపోయి
వేలం పాట వేదికమీద
నిలబడ్డాను

రాజా విజయసారథి

మళ్ళీ మళ్ళీ చెప్పింది కరిచే గుండె.

అన్నం, కన్నప్రేమ రెంటి మధ్య నోటు!

ఆకలి కన్నప్రేమను గెల్చింది, కడుపును కాల్చింది.

సూటు మొహంలో గర్వం. నోటు మించికాలు జరిగింది- జరిగిన కాలు ఎవర్నో పంపింది. ఇపుడు అద్దంమీద నొక్కుతే మాసిక. మాసిక చేతిలో నోటు- నోటులో ఇవాళ, రేపు. మళ్ళీ ఎల్లుండి మామూలుగానే అన్నమెలా అన్న ప్రశ్న.

ఇంకిద్దరు బిడ్డలున్నా బావుండేది. మరో రెండ్రోజులు సులాగ్గా గడిచి పోయేవనే వింత ఆలోచన నోటును కొనుక్కున్న ఆకలికి

పది రూపాయల్తో ఏమేం తినొచ్చో అన్నీ తినేసింది ఆకలి రెండ్రూపాయల ఎలుకల మందుతో సహా. తర్వాత గ్లాసుడు మంచినీళ్ళు తల్లిప్రేమ చచ్చి ఆకల్ని చంపింది.

బిడ్డ కూల్చిన తారాజువ్వల ఆకలి శాశ్వతంగా ఆరింది

సూటు ఇద్దరు బిడ్డల్లో వచ్చి ఆరిన ఆకల్ని దహనం చేసింది. రాని కన్నీరు ముందు చూపుతో ఓట్లకోసం.

అందమైన అద్దం మీద అడుక్కుంటూ పిరికితనం.

అడుక్కున్నది లాక్కుని సూట్ ఇచ్చే రెండు ముద్దల కూలి.

నక్కోపారి అదితినే అవకాశం కూడా ఇవ్వని జాలిలేని చీమలంటే కసి; తనంటే కసి, తన బ్రతుకంటే ఏహ్యత, లోకమంటే మంట.

పదేళ్ళ క్రితం తెరచిన తన కళ్ళు పొడిచేసిన సూటంటే కోపం.

తమ మూడు నిమిషాల సుఖం కోసం తనకు జన్మనిచ్చిన వారంటే ఎర్రబడాలన్నా ఎర్రబడని కళ్ళకు తన లాంటి వాళ్ళ కళ్ళు పొడిచి ఏసీలో మసలుతున్న సూటు గుండెల్లోగు నపాలు దింపాలనేంత పగ.

ఏమీ చెయ్యలేని నిస్సహాయత

మెదడులో మరమేకు దింపుతున్న ఆలోచన -తన చీకటికి కారకులెవరని సమాధానాలు పుట్టెడు వాటిబాధల్లా. ★

చక్రభ్రమణం

శ్రీమతి ఒగేటి (సత్యవాడ) ఇందిరాదేవి

"మేస్టారూ నా ఎస్సే దిద్దారా" అంటూ వచ్చాడు వాసు.

"అరె దిద్దలేదోయ్! ఈ మధ్య బొత్తిగా తీరిక లేని పనుల్లో పడి" అన్నాడు కామేశం.

"ఎల్లుండి రానాండీ!"

"ఆఁ రా. రేపో ఎల్లుండో రా" అంటూ ఇంట్లో కెళ్ళిపోయాడు కామేశం.

పరీక్షలు దగ్గర కొచ్చేస్తున్నై. ఈయన ఎస్సే దిద్దడు-ఇవ్వడు. వక్కో ఎస్సే మూడు పేజీలైనా లేదు. పదేసి రోజులు పడుతుంది దిద్దటానికి- తిరగలేక దుంప తెగుతోంది" అని సణుక్కుంటూ పోయాడు వాసు.

ఇంట్లోకి పోయిన కామేశం తొందరగా తయారై జనార్ధనరావు గారింటికి బయల్దేరాడు.

ఆయన వాలుకుర్చీలో తీరుబడిగా కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు.

"సార్! నమస్కారం" అంటూ పలకరించాడు కామేశం.

"ఎవరూ. నువ్వటోయ్ కామేశం- రా-రా- ఏమిటీ మధ్య రావటల్లేదూ?" అంటూ కుశల ప్రశ్నలడిగాడు జనార్ధనరావు.

"ఏదో సార్! తెమలటల్లేదు-నా కాయితాలు-" అంటూ నసిగాడు కామేశం-

"ఏం కాయితాలు? ఓహో! అవా? బియ్యే పరీక్షకు వెళుతున్నాననీ ఏవో ఎస్సేలు ప్రిపేర్ చేసుకున్నాను- దిద్ది పెట్టమని ఇచ్చావు-- అవా? అరె- మరిచే పోయినానయ్యా సరేలే మూడు నాలుగు రోజుల్లో దిద్ది ఇచ్చేస్తా లే" అన్నాడాయన తేలికగా.

ప్రాణం కొట్టుకుపోయింది కామేశానికి-

ఎంతో కష్టపడి ఎస్సేలు రాసి దిద్ది పెట్టమని ఇస్తే మరిచేపోయా నంటా

దేమిటీయన. ఆఫ్టరాల్ వొక లెక్చరరు- ప్రొఫెసరు లా పోజులు కొడతాడు పెద్ద" అనుకుంటూ ఇంటికెళ్ళాడు.

"ఇతను ఎస్సేలంచే గుర్తు కొచ్చింది. నా థీసిస్ కాయితాలు దిద్దాడో లేదో మా గురుడు. కనుక్కొస్తా- తలుపేసుకో." అని భార్యకి చెప్పి బయల్దేరాడు జనార్ధనరావు.

ప్రొఫెసరు కృషమాచారి జనర్ధన రావుకి గైడు. రెండుసార్లు బెల్లుమోగించాక ఆయన కూతురు మొహం బయట పెట్టి "నాన్నగారు లేరండి. వూరి కెళ్ళారు" అన్నది.

ఉసూరుమని పోయాడు జనార్దన రావు-

"అలాగా? మొన్న వచ్చినపుడు వూరి కెళతానని అనలేదే మేష్టారు! వరే ఎప్పుడొస్తారు?" అని అడిగాడు.




"పదిహేసు రోజులు పడుతుంది వచ్చేటప్పటికి" అని లోపలికి మాయమైందామె.

o o o

"రండి రండి- ఆచార్య వర్యా!" బోసినోరు తెరిచి నవ్వుతూ ఆహ్వానించాడు సదానంద శాస్త్రిగారు.

"అయ్యా- వున్నారా స్వామీ సమరు! నమో నమః" అంటూ నవ్వుతూ నమస్కారం చేశాడు కృష్ణమాచారి.

"ఏమిటి? ఇవాళేనా రావటం?"

"కానండి. నేను రాసిన వేదాంత గ్రంథం ఎలాగుందో సెలవిచ్చారు గాదు. ఎన్ని ఉత్తరాలు రాసినా జవాబు లేదు. పోనీ- వొకసారి తమరిని దర్శించినట్లూ వుంటుంది- నా గ్రంథం సంగతి గుర్తు చేసుకున్నట్లూ వుంటుంది అని వచ్చాను." అసలు సంగతి చెప్పేశాడు కృష్ణమాచారి.

"ఏదీ- ఈ మధ్యన ఊపిరాడనిపని' ఏడెనిమిదిమంది వాళ్ళు రాసిన పుస్తకాలు ఎలావున్నయ్యో చెప్పమని నెత్తిమీదకూచున్నారు. అవట్లా వుండగా అభిప్రాయ నివేదికకు రాయవలసినవి పది పుస్తకాలున్నై. మీ పుస్తకం ఇంకా చూడలేదండీ- పాపం అంత దూరం నుంచీ కష్టపడివచ్చారు. తొందర్లోనే చూసాను- అన్నట్టు ఈ పూట మా ఇంట్లోనే భోంచెయ్యాలి- లేవండి కాళ్ళు కడుక్కుందురుగాని" అంటూ మర్యాద చేశారు సదానంద శాస్త్రిగారు.

"భోజనం వొకటే తక్కువైంది. ఆరు నెలలైంది పుస్తకం ఇచ్చి. ఇంత వరకూ అతీగతీలేదు-" లోలోపలే ఉడుక్కుని పైకి "అలాగేనండీ" అన్నాడు కృష్ణమాచారి వినయంగా.

"మీరు వెళ్ళేప్పుడు నేను కూడా రావాలండీ మా వూరు- అక్కడమా అమ్మాయివుందిగా" అన్నాడు శాస్త్రిగారు

"నిత్యం- తప్పకుండా రండి" అన్నాడు కృష్ణమాచారి...

o o o


"అమ్మా! వీడెలా చదువుతున్నాడే-' వాసువి దగ్గరికి తీసుకుంటూ వాత్సల్యంగా అడిగారాయన కూతుర్ని- వొక్కడే మనవడు- మరి కావల్సినంత గారాబంమరి.

"ఏం చదువో ఏమో నాన్నా! వాడికి మీ సబ్జెక్టే రాదు- మిగిలినవన్నీ మంచి మార్కులేవస్తాయి గాని" అంది కూతురు.

"అదేమిట్రా - తాతకు అప్రదిష్ట తెస్తున్నావా?" అన్నారాయన నవ్వుతూ.

"కాదు తాతయ్యా! ఎంత ట్రై చేసినా రావటల్లేదు - అక్కడికీ కష్టపడి ఎస్సేలురాసి మామాష్టారి కిస్తేనా- ఆయన తొందరగా దిద్దివ్వడు-ఎప్పుడూ ఆలస్యమే" అని ఇదైనాడు పిల్లవాడు.

"ఎవర్రా ఆమేస్టారు? రేపు వెళదాం పద - వాళ్ళింటికి" అన్నాడు తాత.



"సదానంద శాస్త్రిగారూ! మీరా సార్! ఆహా! ఎన్నాళ్ళకి చూశాను- దేశంలో మీకెంత పేరూ ఏంకథా" అంటూ కాళ్ళమీద పడిపోయినాడు. కామేశం - "తమ శిష్య ప్రశిష్య వర్గంలోని వాడి..ంగ" అని పరస చెప్పుకున్నాడు.

తను వచ్చిన పని మరచిపోయి కామేశం ఇచ్చే అతిథి సత్కారాలు స్వీకరించి, సంప్రీతుడై "ఇప్పుడేం చేస్తున్నావ్ నాయనా! నువ్వు" అని అడిగాడు శాస్త్రిగారు.

"ప్రైవేటుగా బియ్యేకి కడుతున్నా నండీ - ఏ హైస్కూల్‌లోనో జిల్లా పరిషత్‌లోనో ఉద్యోగం వస్తుంది గదాని. ఇంతకీ వాను మీ మనవడాండీ? భలే చురుకైనవాడు లేండి, ఆంధ్రదేశంలో అంత పేరు పొందిన తమవంటి విద్యా వేత్తల మనవడు కదండీ మరి"

ఉబ్బిపోకూడదను కుంటూనే ఉబ్బి పోయినాడు శాస్త్రిగారు." ఏమయ్యా! నా మనవడి ఎస్సేలు దిద్ది ఇవ్వటానికి తీరిందా నీకు?" అని గట్టిగా అడుగు దామని వచ్చినవాడే నిజానికి కాని—

"మరి పగలంతా స్కూల్లో సరిపో తుందేమో - ఎప్పుడు చదువుతావు పాపం" అని సానుభూతి ప్రదర్శిం చాడు.

"ఏదో తమలాంటివారి దయవల్ల అలాగే అవస్థ పడుతున్నానండీ- జనార్ధనరావు గారని నాకు తెలిసిన కాలేజీ లెక్చరరున్నారు - ఎస్సేలన్నీ రాసి వారిచేతి కిస్తానండి. కానీ పాపం వారికి దిద్దటానికస్సలు తీరికవుండటం

వేదంతో పథ్యస - ఏందుకంటే ఆయినా రిసెర్చి వ్యవహారంలో మునిగి పోయి వున్నారు లెండి" అని సంగతంతా వివరించాడు కామేశం.

"జనార్దనరావా? ఏ కాలేజీలో చెప్పేరు? అతని గైడు ఎవరో?" యథాలాపంగా అడిగారు శాస్త్రిగారు.

"వెంకటకృష్ణా కాలేజీ లోనండి. వారి గైడు కృష్ణమాచారి గారనుకుంటా- కానీ ఆయన కేమన్యా సరిగ్గా తీరుబడి దొరక్క జనార్దనరావుగారు తయారు చేసి ఇస్తున్న థీసిస్ కరెక్ట్ చెయ్యట్లేదుటండీ పాపం - "అని చెప్పేడు కామేశం.

"కృష్ణమాచారా? మనిషి మంచి వాడేనే - విద్యార్థుల్ని డిస్కరేజ్ చెయ్యడే - ఎందుకు దిద్దట్లేదోగాని" అన్నారు శాస్త్రిగారు.

"కాసుటండీ పాపం - ఆచార్యులు గారు అపారమైన శిష్యవాత్సల్యం కలిగిన వారుటండీ - కానీ వారీమధ్య నేదో వేదాంత గ్రంథం వ్రాశారుటండీ- దాన్ని ఎవరో పెద్దలకి చదవమని ఇచ్చారుట - వారు చదివి ఓ కే - చేస్తే దాన్ని తెచ్చి అకాడమీ తరఫున ప్రచురించాలని, కానీ ఆపని కాక సతమతమై పోతున్నారు కృష్ణమాచారిగారు - మరం చేత ...."

గతుక్కుమన్నారు శాస్త్రిగారు.

"అలాగా?"

"అవును"

"సరే, నే వెళ్ళొస్తానబ్బాయ్. శీఘ్రమేవ ఉన్నత విద్యోద్యోగ ప్రాప్తిరస్తు - శ్రమనుకోకుండా ఎలాగో తెముల్చుకుని మా మనవడి ఎస్సేలు కొంచెం దిద్ది ఇవ్వబాబూ! సబ్జెక్ట్ మీద ఈ వయసులో ఇంటరెస్ట్ కలగకపోతే తర్వాత చాలా కష్టం - మొదటి మెట్టు గదా- ఎలిమెంటరీ స్కూలు వారిదే మహోత్తమ బాధ్యత. మరి నా లాంటి ముసలివాళ్ళకి బద్ధకం వదిలించి ఉత్తేజితుల్ని చెయ్యాలంటే మీరూ మీ విద్యార్థులే తగుదురు. ఇంక వస్తానయ్యా!" అంటూ సెలవివారా చెప్పేటూ నిష్క్రమించారు శాస్త్రిగారు.

తర్వాత ఇహ చెప్పేదేముంది....

పదిరోజుల్లో ...

శాస్త్రిగారు వేదాంత గ్రంథం చదివి చక్కనిపీఠికరాసి, అకాడమీకి సిఫారసు చేశారు. కృష్ణమాచారి చకచకా థీసిస్ పేపర్స్ దిద్దేసి జనార్దనరావు కిచ్చేశాడు. జనార్దనరావు బియ్యే ఎస్సేలు దిద్ది కామేశానికిచ్చాడు. కామేశం వాసు ఎస్సేలు దిద్దటమే కాదు- రోజూ ఆ అబ్బాయిని దగ్గిర కూచోపెట్టుకుని చదువుచెప్పటం మొదలు పెట్టాడు. ★

కాంప్లికేటెడ్ కేస్

భాగవతుల సుబ్రహ్మణ్యం



డాక్టర్ కరుణాకరం ఐ స్పెషలిస్ట్. ఆయన యీ మధ్యనే నగరంలోని ప్రధాన సెంటర్లలో కెల్లా అతి ప్రధానమైన చిక్కడపల్లి సెంటర్లో డిస్పెన్సరీ తెరిచాడు.

అదీ మెయిన్ రోడ్ లో మేడమీద....

అంచేత మెయిన్ రోడ్ మీద డిస్పెన్సరీలకు వచ్చే పేషంట్లుకూడా ఎక్కువగా ఉంటారనడంలో అతిశయోక్తి లేదు.

కాని....

ఆయన దగ్గరకు వచ్చే పేషంట్లు మాత్రం తక్కువే!

ఆయన జ్వరాలకీ, జలుబులకీ, దగ్గులకీ మందివ్వడు కనుక.... కంటి డాక్టరుగా స్థిరపడ్డాడు కనుక.... కేవలం కంటికి సంబంధించిన రోగులు మాత్రమే వస్తారు కనుక....

ఆయన ఉస్మానియా ఎం.బి.పూర్తి చేసి తర్వాత శాన్‌ఫ్రాన్సిస్కో యూనివర్సిటీలో కూడా ఐ స్పెషలైజేషన్ చేద్దామని చాలా వుత్సాహ పడ్డాడు కాని, అందుకు తగిన ఆర్థికావకాశమే కలగలేదు.

ఫారిన్ ఛాన్స్ రాగానే పిల్లనిచ్చిన మామగారు ఎగిరి గంతేసి, లక్షో-అర లక్షో ఇచ్చి పంపించక పోతా...అని హాసపర్జన చేస్తూండగానే కలలు కన్నాడు.

అది పూర్తి కాగానే ఫారిన్ ఛాన్స్ రానే వచ్చింది.

కాని....లక్షలు పట్టుకొని పిల్లనిస్తామంటూ మావగారెవరూ రాలేదు.

అందుక్కారణం లేక పోలేదు.

కరుణాకరానికి స్వయానా మేనమావ కూతురైన సీతాలక్ష్మి అడ్డంగా వుండటమే!

ఆమె అడ్డేమిటిమధ్యలో....?

అంటే....

టూకీగా చెప్పాలంటే....

కరుణాకరం తల్లీ, సీతాలక్ష్మితండ్రీ వీళ్ళ చిన్నప్పుడే ఇద్దరికీ పెళ్ళి చేసెయ్యాలని గాఢంగానిర్ణయించుకున్నారు.


అన్నయ్య కొడుక్కి.... అందులోనూ డాక్టరీ చదివిన మేనల్లుడికి సీతాలక్ష్మిని కట్టబెట్టడానికి ఆమె ఆశపడడంలో తప్పులేదు కదా!

అయితే పరిస్థితులు మారి కరుణాకరానికి కట్నం రూపేణా లక్షలు పలుకుతూంటే, అతని తండ్రి చెల్లెలకిచ్చిన మాట మర్చిపోయినట్టు నటించసాగాడు.

కాబోయే భర్త కదా అని సీతాలక్ష్మి చిన్నప్పట్నుంచీ కరుణాకరంతో చనువుగా మెలిగి, అది కాస్తా ఇటీవల జోరుగా సాగి, ఆ వుషార్లో కాలు జారింది.

అందుకు కరుణాకరం యెంతవరకు బాధ్యుడు అంటే— "పూర్తిగా" అని చెప్పాల్సిందే.

అంచేత సీతాలక్ష్మి తల్లి మేనల్లుడ్ని బ్రతిమాలి కావులించుకుని యేడ్చి "నాయనా! దాని బ్రతుకు బుగ్గిపాల్చేయకయ్యా!" అని అలా చేస్తే అదీ-నేనూ ఇంత విషం తీసుకుని ఛస్తామని కరుణాకరాన్ని కరిగించింది.



దేనికీ భయపడనివాడూ, చలించని వాడూ అయిన కరుణాకరం ఈమాటలు విని చలించిపోయేడు.

అతనికి సీతాలక్ష్మీమీద ప్రేమ లేక కాదు. అభిమానం లేకకాదు. కేవలం ఫారిన్ ఛాన్స్ కోసం డబ్బు సమకూర్చుకొనే ప్రయత్నంలో సాధించదల్చుకున్నది కోల్పోతున్నాను కదా—అనే బాధ తప్ప అతడికి మరేమీలేదు. అది అతడి బలహీనత.

అయితే....ఇలా దారుణంగా ఛస్తామని అత్తా, సీతాలక్ష్మి అనడంతో కరుణాకరంలో మానవత్వం మేల్కొంది.

వాళ్ళని అన్యాయం చెయ్యకూడదనుకున్నాడు........

ఆలాగని తనకు వచ్చేపీ వదులుకోకూడ దనుకున్నాడు.

అప్పుడు వాళ్ళ దగ్గర తన మనసులో మాట బయటపెట్టాడు.

అల్లుడి కోరికవిని, ఇద్దరూ ఆశ్చర్యపోయేరు.

అంత సొమ్ము ఎక్కడ్నుంచి తేగలరు?

చివరికి బేరం ఆడడం ప్రారంభిచారు.

ఫారిన్ ఛాన్స్ ఏముంది? మళ్ళీ మరోసారి వస్తుంది. ఈలోగా డిస్పెన్సరీ పెట్టి సంపాదించుకోవచ్చు కదా! కావాలంటే డిస్పెన్సరీ పెట్టడానికి అవసరమైన హంగులన్నీ సమకూరుస్తాం! ఇంకా తప్పదంటే— "మెయిన్ రోడ్

మీద ముప్ఫయ్ వేలయినా సరే ఓ చక్కటి డాబా యిల్లు కొనిస్తాం క్లినిక్ తెరవడానికి" అన్నారు.

"ఇంత డిగ్రీ చదివావు కదా అల్లుడూ! అమాత్రం వివేచనా జ్ఞానంతో ఆలోచించలేవా? ఆడపిల్లల తండ్రుల్ని పీడించి దాంతో నిచ్చెనలు వేసుకుని మీదకి వెళ్లాలనుకొనే కంటే స్వంతంగా సంపాదించుకుని పైకెళ్లడం మంచిదనీ నలుగురూ హర్షిస్తారనీ" నచ్చజెప్పారు.

చివరికి బేరం కుదిరింది....

ఆ ప్రకారంగా సీతాలక్ష్మిని పెళ్లాడేసి. చిక్కడపల్లిలో క్లినిక్ తెరిచి ప్రాక్టీస్ ప్రారంభించేశాడు కరుణాకరం.

ఫారిన్ ఛాన్స్ కోల్పోయినా కంటికి సంబంధించినటువంటి వ్యాధుల్లో ఆయన ఎన్నెన్నో ప్రయోగాలు చెయ్యాలని మహో త్సాహంగా వుండేది.

రకరకాల కంటివ్యాధుల్లో కొన్ని నయం చెయ్యబడేవి వున్నాయి. కొన్ని నయం కానివీ వున్నాయి.

అయితే అభివృద్ధి చెందిన ఆధునిక వైద్యశాస్త్రం ప్రకారం కొన్ని సాహసవంతమైన ప్రయోగాలు చేస్తే కొన్ని కంటి ఆపరేషన్లు విజయవంతమౌతాయి.

కాని....ఆ సాహస యత్నంలో సహకరించేవాళ్లు యెవరు?

తన ప్రయోగాలకు అవసరమైనవీ-పనికి వచ్చేవీ యెన్నో కేసులు ఈ దేశంలోనే వున్నా. ఆ రోగులు ఎక్స్పెరిమెంట్స్ తమమీద చేస్తామనగానే భయపడిపోయి రావడం మానేసేవారు.

మరికొందరు రోగులు మరింత స్వార్థబుద్ధి చూపించుకొనే వాళ్లున్నారు.

వాళ్ల ప్రయోగం విజయవంతమైతే డాక్టరుగా నీకు పేరొస్తుంది. మా కేమిటి ఒరిగేది? అంచేత యెంత ఇవ్వగలవో తేల్చి చెప్పు" అంటూ డబ్బుకి ముడి పెట్టి బిగుసుక్కూర్చున్నారు.

అందరికీ డబ్బే కావాలి....

తనకూ డబ్బే కావాలి....

తానుమాత్రం డబ్బుకోసం. ఫారిన్ ఛాన్స్‌కోసం అత్తతో యెంత బేరం ఆడేడు?

అయితే చివరికి తాను కాంప్రమైజ్ అయ్యేడు.

వీళ్లు కాలేదు. అంతే తేడా....!

అంచేత ఈదేశం మీదా, ఇక్కడి మనుషులమీదా ఆయన కొన్ని ప్రత్యేక అభిప్రాయాల్ని ఏర్పరచుకున్నాడు.


కరుణాకరం దృష్టి జోగులు మీద పడింది.

జోగులు అనే శాల్తీని అతడురోజూ చూస్తూనే వున్నాడు.

ఇన్నాళ్ళూ ఆయన దృష్టిని అతడు ఆకర్షించలేదు.

వాడెప్పుడూ చిక్కడపల్లి సెంటర్లోనే అడుక్కుంటాడు.

లేడీ టైపిస్టు!



ఇప్పుడు మాత్రం ఎందుకు ఆకర్షితు డయ్యాడూ అంటే జోగులుకి వో ఐ కాంప్లికేషన్ వుండటమే!

అదే కరుణాకరం ఎక్స్‌పెరిమెంట్ కోసం పనికొచ్చేది!....

కాని వాడు వో ముష్టివాడు

"గుడ్డోన్ని బాబూ! దరమం చెయ్యండి" అని అడుక్కొనే వెధవ. వాడికి తాను ఉత్తపుణ్యానికి ఆపరేషన్ చెయ్యడమా?

బాగా ఆ కేసు పరిశీలించిన మీదట కరుణాకరం ఓ నిశ్చయానికి కొచ్చాడు.

వీడికి ఆపరేషన్ చేస్తే.... అది సక్సెస్ అయితే చాలు!

తనకి ఇంకేం గావాలి?....

కావలసినంత పేరు ప్రఖ్యాతులు....

ఇంతకూ వాడు వొప్పుకోవాలి కదా!....

ఎలాగైనాసరే- వాణ్ణి వొప్పించి ఈ కేసు టేకప్ చెయ్యాలి.

వొప్పుకోక ఏం చేస్తాడు?

అంతగా అయితే ఇప్పుడు అడుక్కోవడానికి ఉన్న అవకాశం కళ్లు వచ్చాక పోగొట్టుకుంటాడు.

దానికి ప్రతిఫలంగా వొక ఐదారు వందలు పారేస్తే... వాడి బ్రతుకేదో వాడు బ్రతుకుతాడు.

అసలు ఇవన్నీ ఆపరేషన్ జరిగిన తర్వాత....

అది విజయవంతమైనాక అనుకోవలసిన మాటలు....

కరుణాకరం ఆలోచనల్లోంచి తేరు కున్నాడు.

జోగులు కోసం చూశాడు.

డిస్పెన్సరీకి పాతిక గజాల దూరంలో వున్న సినిమాహాలు దగ్గర అడుక్కుంటున్నాడు జోగులు.

కాంపౌండర్‌తో వాడిని తీసుకు రమ్మని చెప్పాడు కరుణాకరం.

కాంపౌండర్ జోగుల్ని తీసు కొచ్చాడు.

"ఏరా నీకు కంటి ఆపరేషన్ చేసి, చూపు తెప్పిద్దామని, ఒక అనాధకి నేత్రదానం చేసినట్లవుతుందని అను కుంటున్నాను. నీకు ఇష్టమేనా?" అని అడిగాడు కరుణాకరం.

"నా మీద తమరికి అంత కనికరం ఎందుకు బాబూ! నా ముస్లోడికి చూపు తెప్పిస్తే తమరికి లాభమేమి?" అన్ని ప్రశ్నించాడు.

"నీ కంటి జబ్బు ఓ స్పెషల్ కేసురా! ఇలా చాలా తక్కువ మందికి మాత్రమే వయమవుతుంది. అది ప్రాక్టికల్‌గా నేను ప్రూవ్ చేసుకుంటే నాకు పేరొస్తుంది." ఆనందంగా చెప్పుకు పోతున్నాడు డాక్టర్ కరుణా కరం.

చాలా తెలివిగా డాక్టర్ని క్రాస్ ఎగ్జా మిన్ చేసి, ఈ ఆపరేషన్ వల్ల కరుణా కరం బాగా లాభ పడతాడని అంచనా వేసుకున్నాడు జోగులు.

"మా సత్తిబాబు మావని అడిగి రేపు ఏసంగతీ చెప్తాను'" అన్నాడు వాడు.

"సరే! నీ యిష్టం. ఇందులో బల వంతం ఏమీ లేదు అని చెప్పాడు కరుణాకరం.

సత్తిబాబు మావతో వాడు ఏం సంప్రదించేదో తెలీదు కాని, మర్నాడు ఆపరేషన్‌కు సిద్ధమయ్యాడు జోగులు.

కరుణాకరం సంతోషంగా ఆప రేషన్ చేశాడు.

శాస్త్రరీత్యా అది నిజమయ్యిందో, కరుణాకరం అదృష్టం బావుండి, జోగులు కాంప్లికేషన్ కుదిరే యోగం వుండి సక్సెస్ అయ్యిందో కాని ఆప రేషన్ సరిగ్గానే జరిగి జోగులుకి చూపు వచ్చింది.

కరుణాకరం ఆనందానికి అవధు ల్లేవు....


వెంటనే ఒక మెడికల్ జర్నల్‌కి ఆపరేషన్ వివరాల్తో ఓ చక్కని ఆర్టి కల్ కూడా రాశాడు అతడు.

జోగులుకి ఓ ఆరువందలు ఇచ్చాడు- ఏదైనా వ్యాపారం చేసుకోమని.

కథ అలా సాఫీగా సాగిపోతే సర్వా లేక పోయేదే!........ కాని ఇక్కడే మలుపుతిరిగింది.

ఆపరేషన్ జరిగిన వారం రోజుల తర్వాత....

జోగులు కరుణాకరం దగ్గర కొచ్చి 'ఓ రెండు వేలు ఇవ్వమని' అడిగాడు.



కరుణాకరం ఆశ్చర్యపోయేడు- జోగులు విపరీత ధోరణికి.

"మా సత్తిబాబు మావ చెప్పేడు.... మీకు నా ఆపరేషన్ వల్ల చాలా డబ్బూ-పేరూ వస్తుందని. మీరిచ్చింది నాకు సరిపోదు. ఇంకా రావాలి" అని నిలదీసి అడిగినట్టు అడిగాడు.

కరుణాకరం 'ఇవ్వన'నలేదు. ఇవ్వ లేను అన్నాడు.

"సరే! ఎలా ఇవ్వలేవో నేనూ సూత్తాను" అనివిసురుగా వెళ్ళిపోయేడు జోగులు.

అడుక్కొనే వెధవకి కళ్లు రాగానే అవి నెత్తికెక్కి దబాయింపు ప్రారంభ మయ్యేసరికి కరుణాకరానికి నివ్వెర పాటూ, అసహ్యమూ రెండూ కలిగి వాటితో పాటే కోపం కూడా వచ్చింది.

రెండో రోజు-కల్లా జోగులు లాటి వాళ్ళచేత బెగ్గింగ్ బిజినెస్ పో వేస్తూ, కళ్ళబడ్డీలు పో వేస్తూ చేసే, సైకిల్ స్టాండు కోసమైన మావచేతలాయర్ నో టీసుయిప్పించేడు జోగులు. పరిహారంగా డబ్బు చెల్లించకపోతే, కోర్టు కెక్కాల్సి వస్తుందని. చక్రం యెలా తిప్పేడో గాని కుర్రలాయరు!

కరుణాకరం ఈ తాటాకు చప్పుళ్ళకి బెదరలేదు.

అతడికి జోగులు ప్రవర్తన చాలా చిత్రంగా అన్పించింది.

జరిగిన సంగతి అంతా వివరంగా చెప్పి, తానూ ఒక లాయర్ని పెట్టుకొని కేసు వాదించాడు కరుణాకరం.

ఇరుపక్షాల వాదనలూ విన్నాక కోర్టు వారు కేసు కొట్టేశారు.

తిక్క కుదిరింది వెధవకి అనుకున్నాడు కరుణాకరం.

ఇది జరిగిన కొన్నాళ్ళ దాకా జోగులు ఏమయ్యాడో మరి - ఆ సెంటర్లో కనిపించలేదు.

సుమారు రెండేళ్ళ తర్వాత....

కరుణాకరం దగ్గరకు దీనావస్థలో వచ్చాడు జోగులు.

చాలా దీనంగా రెండొందలు ఇమ్మని అడిగాడు.

కరుణాకరానికి జోగులు మీద జుగుప్స, అసహ్యం కలిగాయి.

ఆనాడు అలా ప్రవర్తించక పోతే, జోగులుకు తాను ఈ రోజున సహాయం చేసేవాడేమో....

కాని- దబాయించి డబ్బు గుంజాలనే ప్రయత్నం చేసినందుకు జోగుల్ని గెంటెయ్యాలనుకున్నాడు.

మళ్ళీ అంతలోనే అతడి చిత్రమైన ప్రవర్తన గుర్తుకు వచ్చింది కరుణాకరానికి.

సిగ్గున్న వాడైతే మళ్ళీ తన దగ్గరకు వచ్చి యాచించ గలడా?

మరి సిగ్గూ ఎగ్గూ వదిలేసి ఇలా దిగజారి అడిగాడంటే ఏ కారణం చేత అడిగాడో?- అనుకొని "ఎందుకు?" అని ప్రశ్నించాడు.

రోడ్డు ప్రక్క స్టౌ పెట్టుకొని మిరప కాయ బజ్జీలు అమ్ముకుంటూ బ్రతుకుతానని, పత్తిబాబు మామ తన దగ్గర డబ్బు గుంజేసుకుని గెంటివేశాడనీ అన్నాడు జోగులు.

"నేను ఇవ్వకపోతే ఏం చేస్తావ్?" కరుణాకరం సగం అనుమానంగా, సగం ఆశ్చర్యంగా అడిగాడు.

"ఏముందీ? జిల్లేడుపాలు కళ్ళలో పోసుకుని గుడివాణ్ణయి పోతాను- ఈసారి మరెవరీ నయం చేయనీసు" అన్నాడు జోగులు.

ఛెళ్లున కొరడాతో కొట్టినట్లనిపించింది జోగులు అన్న మాట- కరుణాకరానికి.

రెండు నిముషాల పాటు మౌనంగా ఆలోచించాడు.

ఆ వెంటనే డెస్క్ లోంచి రెండు వంద రూపాయి నోట్లు తీసి జోగులు చేతిలో పెట్టాడు.

జేబులో వుంచుకుంటూ వెనుదిరిగిన జోగులువంక నిర్నిమేషంగా చూస్తూ నిలబడి పోయాడు కరుణాకరం "ఐ-స్పెషలిస్ట్."

★



ఆర్ద్రత

ఘర్షణ! తరతరాలుగా.... యుగ యుగాలుగా స్త్రీపట్ల సాంప్రదాయపు విలువల బంధనాల గిరిగీసి. వెళ్ళనీ ఎరవేసి మగవాడికి సేవలు చేయిస్తూ.. స్వేచ్ఛాయుత భావ వాయువులను పీల్చుకోనివ్వని సామాజిక కట్టుబాట్లకు. 'స్త్రీ' అంటే ఏమిటో. ప్రేమను ప్రేమంటే ప్రేమంటే ఏమిటో తెలుసుకున్న ఒక స్త్రీ మానసిక సరోవరంలో నెలవవుతున్న భావ తరంగాలకు.... మధ్య ఘర్షణ! మానసిక సంఘర్షణ! 'అరుణ'లో ఆలోచనలకు, ఉద్వారాలకు మధ్య జరిగే మానసిక సంఘర్షణ!

'అరుణ, రాజేంద్ర భార్య!' అన్న భావం అరుణలో భావసంచలనాన్ని రేపుతోంది. అరుణ ఇంజనీరు భార్య! అయితేనేం....

"ఎంత భార్యనయితే మాత్రం నాకు నేనుగా ఆలోచించుకోకూడదా? నా భావాలను, నా డైరీలో రాసుకోకూడదా? నాకిష్టమైన పనిని నేను సహితం చేయకూడదా? సహానుభూతి కోసం నా కిష్టమైన వ్యక్తితో కనీసం మాట్లాడకూడదా!...." అరుణలో ఆవేశం! రాజేంద్ర ఎంత 'హార్ష్'గా ప్రవర్తించాడో....

"మాట్లాడొద్దూ అని చివరిసారిగా చెబుతున్నా" అన్నాడు ఆవేశంగా ఆ ఇంజనీరు.

"ఏం.. ఎందుకు మాట్లాడకూడదు? మాట్లాడుతాను." అంది రోషంగా ఇంజనీరు భార్య, అరుణ.

"వద్దూ అంటున్నాను...."

"మాట్లాడుతానూ అంటున్నాను..

"చెప్పేది నీకే...."

"అది నాకు బాగా తెలుసు...."

"నీ భర్తగా చెబుతున్నాను. వినక పోతే...."


"ఏం ... వినకపోతే...."

"ఏరా ఇడియట్? నేను నీ భర్తని...."

"కావొచ్చు." అంతో ఏదో అరుణ, అరుణ చెంపను తడుము కొంది. తర తరాలుగా ఉంటున్న పురుష అహంకారం. స్త్రీపైన ఆధిక్యత ఒక్కసారిగా ఉరిమింది. చెంప చెళ్ళు మెరిసింది. ఫలితంగా అరుణ చెంపలపై కన్నీరు కురిసింది!

ఆ కన్నీళ్ళలోనూ, తనే గుర్తొచ్చాడు, అరుణకు. తన కళ్ళలోనే అనురాగపు అనుభూతుల్ని, ఆత్మీయతా సంకేతాల్ని పంపే - తనే .... కార్తీక్!

ఎన్. సంజీవ్



"కార్తీక్.. స్త్రీ స్వాతంత్ర్యం గురించి, స్త్రీకి ఇవ్వాల్సిన స్వేచ్ఛ గురించి.. స్త్రీ మనోభావాలు మగాడి ఆ క్యత కింద. ఎంతగా నలిగిపోతున్నాయో.. స్త్రీ బానిసత్వం ఎంత ఉన్నతస్థాయిలో ఉందో.... నీకుమల్లే. ఈ రాజేంద్ర ఒక్కసారి.... ఒక్కసారి ఆలోచిస్తే ఎంత బావుణ్ణు !"

"కార్తీ....! నాకోసం సర్వమూ వొదులుకుంటానన్న వాడివి.... ఆ పరువూ - మొహమాటాన్నీ వొదులుకోలేవా ? రాజేంద్రను చూస్తే యెందుకు భయం ? యెందుకు బాగుండదనుకోవడం ? నా కోసం రావా.... నీకోసం చూస్తు.. రాజేంద్రనెలా భరిస్తున్నానో. మరి నువ్వే..., నాకోసం ఏద్వడం లేదా.... చెప్పు. రేపు వొస్తావుగా.."

అరుణలో ఏదో ఆశ : కార్తీక్ వొస్తాడన్న ఏకైక ఆశ !

ఆశనే.... నిరాశా నిస్పృహల్లో సతమతమవుతున్న వ్యక్తికి ప్రాణం పోస్తుంది. వసివాడుతుందన్న జీవన లతికను చివురింపజేస్తుంది.

అరుణ, కన్నీళ్ళు తుడుచుకొంటో.. వెక్కిళ్ళుచ్చుకుంటో బెడ్‌రూంలో కెళ్ళి.... మంచంపై మేను వాల్చింది.


పైన ఫాను రెక్కలు.... మూడూ వొకటై.... వొకటే తిరుగుతున్నట్టు వడిగా తిరుగుతున్నాయ్.

అరుణ ఆలోచనలూ.... వడివడిగా తిరుగుతున్నాయ్-ఫ్యాను రెక్కలమల్లే. వివిధరకాల వ్యక్తులు వివిధ మన

స్త్రీత్వాల వ్యక్తులు. సమాజంలో తిరిగే టప్పుడు అంతా మామూలుగానే. ఏమాత్రం మా నిపించకుండా మనుషుల్లా సభ్యప్రపం చంలో చలామణీ అవుతారు—

నాకెంతో. వాళ్ళవాళ్ళ ఇంట్లోకెళ్ళ గానే.... మొహమాటపు ముసుగులొన్ని తీసి.... గడియవేయగానే తమ ఇష్టం లోకమయినట్లు ఆ మగాడే రాజ్యమై నట్లు.... తన ఇష్టమున్నట్లు భార్యపై పిల్లలపై అధికారం చెలాయిస్తాడు! అదే పని స్త్రీ ఎందుకు చేయలేక పోతుంది? కనీసం ఆ అధికారాన్ని ఎందుకు ధిక్కరించలేక పోతుంది? చివరికి.... నేను సహించం ఏం చేస్తు న్నాను.... పుట్టినే స్థానానికి.... మెట్టి నిన్న మంగళసూత్రానికి బంధీ.... స్వేచ్ఛ లేశమయినా లేకుండా.... నా ఇష్టాన్ని లేశమాత్రమైనా ప్రదర్శించ కుండా.... పంజరంలో పక్షిలా విలవిల లాడుతున్నాను. నాకు స్వేచ్ఛ ఎప్పుడు? నా రాత్రి వొచ్చేదెప్పుడు?.. అప్పుడే.. నేను నిజంగా బ్రతికున్నదాన్నవుతాను. అబద్ధపు బ్రతుకులు నాకు బ్రతకాలని లేదు. రాత్రీ.... తొందరగా వొచ్చెయ్ పూ.. రాత్రీ...."

అరుణ ఆలోచనల కంతరాయం కల్గింది. రాజేంద్ర కంఠంతో! "మాధూ.... ఆఫీసుకెళ్ళి అరగంటలో



వస్తాను.... గడియవేసుకో....!"

'.......' అరుణ మౌనం!

"నీకే చెప్పేది.... వినిపిస్తుందా.... గడియవేసుకో...." ప్రాణంపై ఆఫీసర్‌లా అధికారపూర్వకమైన ఆర్డర్ జారీ చేసినట్లు చెప్పి, బూట్లు టకటకలాడిస్తో— వెళ్ళిపోయాడు!

అరుణ, నిస్సత్తువగా అలానే ఉండిపోయింది, బెడ్డుమీద. మళ్ళీ తన మనోవీధిలో కార్తీయే కనిపిస్తున్నాడు.

'కార్తీ.... అసలెందుకు కలిశావు? ఆరోజు.... అంతసేపూ మాట్లాడి ఉత్తినే వెళ్ళక నాలో ఆశలు పుట్టించి.... నన్ను నీలో ఇముడ్చుకొంటో.... నన్నెందుకు నీ వశ్యురాల్ని చేసుకున్నావ్..' అరుణ ఆ రోజు గురించి.... నెమరువేసుకొంటోంది.

ఆ సాయంత్రం.. అరుణ తలంటు పోసుకుని, కార్తీక్ స్నేహం గురించాలోచిస్తో... ఫ్యానుగాలికి కురులారబోసుకుంటో.... కిటికీనుండి బయటున్న చామంతుల్ని.... దూరంగా కనిపిస్తున్న తంగేడు పూలను చూస్తో... కరంటు తీగపై ఒకదాని నోట్లో మరోటి నోరుపెట్టి.... సరసమాడుతో పరవశిస్తున్న పిచ్చుకల్ని చూస్తోంది.

అలా.... తనకిష్టమైన దృశ్యాల్ని.. తన స్వేచ్ఛా భావ మనోవీధుల్ని.... రాజేంద్ర వుంటే చూళ్ళేదు. వుత్తినే, చాలాసేపు నుంచుని, చాలాసేపు కూర్చొని

...చ్చిన వాళ్ళందరికీ కాఫీలు తయారు చేసి.... పనిమనిషితో పంపించాలనే పనికే సరిపోతుంది.

ఆ సాయంత్రం రాజేంద్ర టూర్‌లో ఉన్నాడు ! ఏదో క్యాంప్‌కెళ్ళాలని, నాలుగు రోజులవరకూ రావడం కుదర దని, ఐదవనాడు వొస్తానని అన్ని జాగ్రత్తలూ చెప్పి వెళ్ళాడు.

ఆ నాల్గు రోజులూ ఎలా గడపాలా అన్న ఆలోచన ఎప్పుడూ రాలేదు. అలా బయటికి చూస్తో— పరవశిస్తున్న వేళ.... '.........' కాలింగ్ బెల్ మ్రోగింది, సున్నితంగా !

'అలా' మ్రోగించడంటే.... కార్తీక్ వొచ్చాడా....' అనుకొంది అరుణ. 'కార్తీకవస్తే బావుణ్ణు' అనుకొంటుంటే, 'నే వచ్చానోయ్....' అన్నట్టు మళ్ళీ అదే లయలో బెల్ మ్రోగింది.

అరుణ మనసంతా స్నేహమయపు మేఘాలు కమ్ముతోంటే.... ఆ హృది పురివిప్పిన నెమలవుతోంటే.... తలుపు తీసింది.

చిరునవ్వుతో.. మందహాసం చేస్తో.. గుమ్మంలో కార్తీక్ ! అరుణ కళ్ళ లోకి రోతునా.... దీక్షగా చూస్తో.... 'రానీవా....' అన్నట్టు కనుబొమ్మల్ని పైకెత్తుతో.... చిరునవ్వుతో కార్తి !

'రా.... !' పెదిమలనలా కదిలించి, తలనలా పంకించి, లోపలికి పిల్చి, గడియవేసింది.

'అర్థా..!' ఏగొంతులో ఉంటుందా తమకం ?

'వూ.....' దగ్గరగా వొచ్చింది అరుణ

'..........' చేరువయిన రెండు హృదయాల్లోంచి.... పెల్లుబికి వొస్తున్న అనురాగపు వెల్లువ···· యెలా వెలువడేది ?


హృదయపు లోతుల్లోకి···· తమ కంతో., తమాలతలు పెనవేసుకో బోతో.... వద్దనుకొంటో; సందేహపడు తోంచే- ఆ తనువుల తపనకు ఉప శమనమేది ?

కార్తి....' మోవికి మోవినానించి, కళ్ళల్లో కళ్ళనుంచితే కన్పించేది శూన్యం ! ఆ శూన్యమే వలపు చూపు లకు గమ్యం.

'నువ్వొస్తావని.... యెంతగా చూశా ననుకున్నావ్....' అరుణ అరమోడ్పు కళ్ళతో.... పెదిమలు సన్నగా గొణుకు తున్నాయ్.

ఆ పెదిమల్లో కలిసిపోవాలని కార్తీక్ తపన....కోరిక చొరవ తీసుకోవడం లేదు. కాని.... ఆ పెదిమల్లోనే కాలి పోవాలనుకొనే కోరిక !

'ఆ' విషయాలు ఆడవాళ్ళు బాగ గ్రహించగలరు. అరుణా గమనిం చింది. తనకూ కార్తి కావాలి.


త్రివిధచర్యగల ట్రైలో సిరి డిటర్జెంట్ బిళ్ళ
మరే ఇతర పేరెన్నికగన్న డిటర్జెంట్ బిళ్ళలకన్న 25% ధర తక్కువ
అదనంగా నురుగు
అదనంగా శక్తి
అదనంగా పొదుపు
NEW Triple action
Trilo
Extra lather • Extra power • Extra economy •
ట్రిలో వలన ఎంతో బాగుగా నురుగు—గనక మీరు మరెన్నో బట్టలను ఉతికే వీలు. మరే ఇతర డిటర్జెంట్ బిళ్ళ కన్న ఎక్కువగా!
ట్రిలో మరెంతో బాగా ఉతుకుతుంది—
బాగా మురికి పట్టేసిన మీ బట్టల్ని కూడా ఉతికే శక్తి గలది మీ బట్టలు తెల్లగా, కాంతివంతం ఉండేలా చేసేందుకుగాను నీలి మందు ఇమడ్చబడింది.
ట్రిలో ఎంతోకాలం అది వస్తుంది—
ఇది ముద్దగా అరిగిపోదు గనక పూర్తిగా అరిగిపోయేదాకా వాడే వీలు.
త్రివిధ చర్యగల కొత్త ట్రిలో మరెంత మేలైనదో చూడండి!
గోద్రెజ్ ఉత్పాదన
CHAITRA-G-120 TEL

[illegible] కిస్ మీ. ఇఫ్ యు [illegible] ఆ పలుచీరట్లో అరుణ [illegible] కవ్విస్తున్నాయ్. కైపుతో!

కార్తిక్.... పొదివిపట్టుకొన్నాడు, [illegible]. [illegible].... ఆ సుకుమారపు వేళ్ళతో [illegible].

కార్తిక్ పెదిమలు.... అరుణ పెదిమల దగ్గర.... [illegible]స్తున్నట్టు అలా తాకీ తాకనట్లు తాకుతోంటె....

'స్స్—' అరుణ, పెనవేసింది.... కార్తిక్ పెదిమల్ని! కార్తిక్.... ఆ పెదిమల్లోనే.... ఎంతసేపో!

'కార్తీ....' తలను పైకి లేపి. [illegible] చేసేసి.... హత్తుకుంది.

ఆ [illegible] ప్రణయ సామ్రాజ్యంలో.... ఆనంద డోలికల్లో.... నిశ్శబ్దంగా.... కార్తిక్ తలను తన వక్షానికి అప్పగించింది.

'ఏయ్ పిచ్చీ.... పిచ్చీ!' అరుణ తీయగా మూలిగింది. కార్తి తలను పైకి లాక్కుంది. తన మోముపైకి!

'ఏయ్.... రేపు నీ డైరీలో యేం రాసుకుంటావ్....' అరుణ ప్రశ్న!

'ఊఁ....' కార్తిక జవాబు.

'ఏయ్ చెప్పు....' తనను కుదిపింది.

'నువ్వేం రాసుకుంటావ్....' [illegible] ప్రశ్నించాడు.

'[illegible]....!' [illegible]ంగా [illegible].... [illegible] మూతి వంకర్లు తిప్పుతో.... తలను దూరంనెట్టి.... మళ్ళీ లాక్కుంది.

అదే ప్రేమ మహాత్మ్యం! వొద్దనిపించినా మళ్ళీ కావాలనిపిస్తుంది.

జుట్టు సవరిస్తో.... 'అమ్మో.... ఇంత జుట్టే....' జుట్టునొదిలి పెదిమల్ని....! పెదిమలొదిలి.... హు "చిన్న పిల్లాడివి...." ఉడికించింది. శ్వాస తీస్తో!

కార్తిక్ ఎదపై తలనాన్చింది. యెంతతృప్తి.... ఆ వదనంలో!


కార్తిక్ కళ్ళలోకి చూస్తో.... అనురాగ సంకేతాల్ని పంపిస్తోంది.

కార్తిక్, ఆమె కురులను సవరిస్తో.. బుగ్గలను తడిమాడు.... తమకంగా! రాత్రి రెండు కావొస్తోంటే.... కునుకు తీయాలనుకున్నారు.

"అర్జా.... ఇలా రాత్రి వొకదగ్గరే వొకే పక్కమీద పడుకున్నామని తెల్సిన యెవరైనా.... మనమధ్య 'అదేమీ' లేదంటే నమ్ముతారా....?" కార్తిక్ అంతరంగం!

ఉషోదయమవుతోంటే.... తను వెళ్ళిపోయాడు - జూనియరింజనీర్. కార్తిక్!— అరుణ పెదిమలపై చిర్నవ్వు విరిసింది.... ఆ రోజు.... ఇంకా మదిలో మెదుల్తుంటే!

'తలుపేసుకోలేదేం?' రాజేంద్ర కఠినంగా ప్రశ్నించేసరికి వాస్తవంలోకి వొచ్చింది.



ఆ మర్నాడే తెల్సింది. కార్తిక్‌కు ట్రాన్స్‌ఫరయిందని. అది రాజేంద్రనే చేయించాడని. అరుణలో ఆలోచనల మేఘాలు -

"రాజేంద్రా. కార్తికంటే ఎందుకంత కోపం. నన్ను ప్రేమిస్తున్నాడనా? ప్చ్. అప్పుడు నిన్నెంతగా ప్రేమించాను. నువ్వు మాత్రమే నన్ను శాసించగలవనుకొన్నాను. నిన్ను మాత్రమే ప్రేమించగలననుకొన్నాను. కాని.... నేనేం చేయను? కార్తి కన్పిస్తే.. చూడకుండా వుండలేను. మాట్లాడకుండా వుండడం నా మనసుకి చేతకాదు. ఏం చేయనేన్ను.. వొద్దంటే విను కనుడు. ప్రేమనంతా తన కళ్ళల్లో కేంద్రీకరించేసి నాలోకి లోతుగా చూస్తోంటే ... ఇక్కడ్నించి తప్పిపోన్నని నా పెదిమలా కాసి స్తాయ్? ఎలా తప్పించుకోను? మాపై అనుమానమొచ్చి.. నన్ను శాసించలేనని తెల్సి తనను ట్రాన్స్‌ఫర్ చేయించావు కదూ.... నెలకే పోయిన బాబుని. కార్తి పోలికలని ... కార్తి వాడేనని అపోహపడి అలా చేశావు గదూ." వెక్కి వెక్కి ఏడుస్తోంది బాబు గుర్తొచ్చి.

అరుణ తొలి చూలాయిగా ఉన్నప్పుడు.. మనలో కొత్తగా ప్రేమ భావాన్ని నింపిన కార్తిక్ గురించే చెప్పుకుంటూ ఆలోచిస్తుండేది. బహుశా. దాని ప్రభావమేనేమో .. బాబుకి పోలికలన్నీ కార్తిక్‌వే! మెదిలిన ఆ ముద్దు పిల్లటి పాత్రైన ఆ

నొక్కుల జుట్టు.... కార్తిదే చాయన చాయ!

'రాజేంద్రా.... అతడు నీ బాబే తెల్సా....' అరుణ ఏడుస్తోంది. ఓ వైపు కార్తి పుత్తరాలు.... మరోవైపు రాజేంద్రపైని ప్రేమ.... చివరికి మనసుని రాయి చేసుకొని కార్తిక్‌కు ఉత్తరం రాసింది, "ప్లీజ్, నన్ను మర్చిపో! నేను.... ఒక్క రాజేంద్రనే ప్రేమించగలను...."

పుత్తరం పోస్ట్ చేసినా.... కార్తి గుర్తొస్తున్నాడు. అరుణకు రాజేంద్రపై ప్రేమ యెలా తగ్గింది? రాజేంద్రనే ప్రేమించగలననుకున్న అరుణకు కార్తిక్‌పై యెందుకుంది?

మళ్ళీ కార్తిక్‌పై మనసు మళ్ళించిన కార్తిక్ ఉత్తరం....

"నీ జ్ఞాపకాల కౌగిట....

నీ ఎదద వాకిట..,

నీ చూపుకోసం వీక్షిస్తో....

నీ పల్కరింత కోసం నిరీక్షిస్తో....

నుంచున్న నన్ను....

తరిమి కొట్టాలని చూడకు

కూరిమి లేదని అనకు....

'నీ కోసం రాలేనని' నీవన్నా

నీ కోసం నేనున్నాననే నా తనువును తట్టిచూడు...

అణువణువునూ అడిగిచూడు....

ఏ వంటాయో—"

ఇంకేమీ రాయలేదు, ఆ పుత్తరంలో! వరుసగా....

రాకూడదూ.... కనీసం, నా కళ్ళకు ఒక్కసారి కన్పిస్తే....

దిల్ మే తుఝే బి రాక.... కరియాంగా మై బంధ్ అంఖే.... పూజా కరూంగా తేరీ....——

అరుణ మనసును తీయగా కోస్తో.... ఆ వుత్తరాలు. రోజురోజుకి రాజేంద్ర ఆదరణ సన్నగిల్లుతోంది.... అరుణ ఇక భరించలేదు.

స్త్రీ మనసు చలించిందా.... స్వాస క్రమంకం కావడం తటస్థించిందా? దాన్ని వరూ ఆపలేరు. యెన్ని శక్తుల్నుపయోగించైనా!

అరుణ వెళ్ళిపోయింది. 'చలం' పుస్తకం విప్పి రాజేంద్ర టేబుల్‌పై పెట్టి.... రాజేంద్ర చూస్తున్నాడా అండర్‌లైన్డ్ పేజీని.... "స్త్రీలు ప్రేమిస్తారు, నమ్మకంగా: కాని, ఎప్పుడో వొకప్పుడు.... ఎవరో కొత్తవారి మీద నిలవరాని ప్రేమ కల్గుతుంది. వారికి. వారి హృదయాలు యెవరికోసం చెయ్యబడ్డాయో.... అటువంటి వారిని కలుసుకొంటారు. అపుడు.... ఆ మహాగ్నిలో పూర్వపు ప్రేమ.... నీతి. విశ్వాసమూ అన్నీ దగ్గమవుతాయి. యెవరూ ఆపలేరు. కొన్ని బైటికొస్తాయ్.... కొన్ని...." రాజేంద్ర నిట్టూర్చాడు.

('నీ' కోసం)

★ ★

! ! !

చిన్నప్పుడు—

తెల్లగా, పోతపోసిన అద్దంలా వున్న

ఆకాశాన్ని చూసినా—

ఇంకా తెల్ల వారీ తెల్లవారక

మునుపు

తియ్య తియ్యగా

నిశ్శబ్దం మీద శబ్దాన్ని చెక్కే

పిట్టల్ని చూసినా—

రాత్రంతా మంచులో తడిసి

లే ఎండలో మెరుస్తో

ముగ్ధంగా పూగు తోన్న గడ్డి

పోచల్ని చూసినా

ఎంత ఆనందం!!!—

ఇప్పుడో;

శూన్యంగా, వెలిగా ఆకాశం.

మెదడుని పొడుస్తున్నట్టుగా

పిట్టల అరుపులు

అశ్రు బిందువుల్తో తడిసి

బిరుసెక్కిన కనురెప్పల్లా

ఆ గడ్డి పోచలు.........

పావని

సీరియల్

సౌభాగ్యలత

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి రామారావు


-- జరిగిన కథ :-

(శౌర్యసాహసిలో వంటరిగా మిగిలిన శ్రీమంత్‌ని బాల్యస్నేహితుడు సత్యం కలిశాడు. అతను క్రైంబ్రాంచి పనిమీద వచ్చి శ్రీమంత్ వాళ్ళ ఆఫీసర్‌కి నిజానిజాలు తెలియ చెప్పటంతో శ్రీమంత్‌కి ప్రమోషన్ లభించింది....సమయానికి ఆపదనుంచి కాపాడానని మామగారికి. శశికి సాయం చేయబోయిన శ్రీమంత్ వకుళలు అవమానపడ్డారు. మహేష్ కుట్ర తెలియకపోయి. రక్షించే సలహాని శశి విమర్శించింది. శ్రీమంత్ వకుళలు కొత్తయింటికి మారే సన్నాహంలో వున్నారు.)

ఇక చదవండి-

41

"ఏమిటి అర్జెంటుగా రమ్మన్నారు? మరో కాంట్రాక్టు వర్క్ ఏమైనా సృష్టించావా మహాత్మా?"



అదే మొత్తరుగా యెన్ని ఉత్తరాలు రాశాడో కార్తిక్! అరుణలో ఆపుకో లేని అనురాగం. మరోవైపు రాజేంద్ర.

చివరికి, ఓ రోజు.... రాజేంద్ర క్యాంపులో ఉన్నపుడు.... అరుణ బయల్దేరింది.... కార్తిక్ కోసమని!

చిన్న హ్యాండ్ బ్యాగ్‌లో 'చలం' అనువదించిన 'రవీంద్రుని' 'గీతాంజలి'తో కార్తిక్ వాళ్ళ ఊరువెళ్ళింది.

అరుణను చూసిన కార్తిక్ హృదయం- పున్నమి నాటి సాగరమైంది.... ఉప్పొంగింది.

ఊళ్ళో మనుషులు అర్థం చేసుకో(లే)రని.... పక్కనున్న.... సిటీకి పయనమయ్యారు.

రాత్రి వెన్నెల కాస్తుందేమో........ పున్నమి చంద్రుడు రానే వచ్చాడు. సూపర్‌ఎక్స్‌ప్రెస్‌లో ఇద్దరూ పక్క పక్క కూర్చొని.... ఆ వెన్నెల కౌగిల్లో.... బస్‌లోపలి చీకట్లో.... ఒకరి కళ్ళలోకి ఒకరు చూస్తో.... ఒకరి చెంపకు మరొకరి చెంపనానిస్తో.... వేళ్ళను వేళ్ళతో పెనవేస్తో.... యెన్ని కబుర్లో...!

ఆ బస్‌లోనే... ఆ మసక చీకట్లోనే... కార్తికి ముద్దివ్వాలని.... ఎంత తపనో అరుణకు- ఆ ప్రేమ దేవతకు.

తన పెదిమల్ని. కార్తి చెంపల కానించింది. ఆపై పెదిమలకానించింది. సిగ్గుతో... తీసేసింది.

మానవుణ్ణి !

రాతి యుగం నుంచి
రాకెట్ యుగానికి
ఎగ బ్రాకిన నేను
హృదయాంతర రోదసిలో
అనుక్షణం దిగజారుతున్న
మానవుణ్ని!

జె. నారాయణరెడ్డి

'ఏయ్.... ఆ పాట పాడవా.... వొక్కసారే....' కార్తిక్ అర్థింపు. '....నీలి నీలి నీ కన్నులలో.... నీడలైన కవితలలో....' ఎంత తీయదనం. ఆ గొంతులో!

'ఎదుట నీవు.... యెదలో నీవు....' ఇద్దరి పారవశ్యం.

దిగాల్సిన చోట దిగారు. ఆ రాత్రి.... లాడ్జిలో.... పెదిమలు.... పెదిమల్ని స్పృశించిన తర్వాత, కావలింతల్లో....

'కమాన్....' అరుణ తమకంగా లాక్కుంది, కార్తిని! ఈ సారి.... అరుణను పూర్తిగా ఆక్రమించుకున్నాడు కార్తిక్!

మరిపురాని ఆ మధురానుభూతి. కార్తి గుండెల్లో శాశ్వతంగా నిల్చిపోయింది.

ఆ తర్వాత.... అరుణ చివరి ఉత్తరం రాసింది.... "నాకెవరూ అక్కర్లేదు. నా కుటుంబం తప్ప! నాట్ విత్ హేట్రెడ్.... నాట్ విత్ వండర్.... బట్ విత్ ఎఫెక్షన్.... ఐ లీవ్ యూ., సారీ.... ఇఫ్ ఐ హర్ట్ యూ! —యువర్స్, అరుణ"

ఆ ఉత్తరాన్ని చూసి యెంతకుమిలిపోయాడో కార్తిక్! ఆ తీయటి స్మృతులు మెలిపెడుతోంటే.... చేదైన ఆ తీపి గాయాలు.... ఎన్నో గేయాలను రాయించాయ్. కార్తిక్ మనోడైరీలో కొన్ని పుటలు.... ఈ మాటలు:

ఇవ్వుడే తలస్నానం చేస్తోంటే.... నువ్విచ్చిన సేఫ్టీపిన్ మొలతాళ్ళ మెరుస్తో కన్పిస్తోంటె.... ఆ తీయటి అనుభూతులు: నీకేమీ జ్ఞాపకం రావడం లేదూ?

ఆ వొక్కరాత్రి ల మనసుకు బంధితుడైన నన్ను.... ఆ పెదిమల్తో వశ్యుడ్ని చేసుకొని.... వొక్కసారైనా నన్ను చూడకపోతే.... ఈ తీపిబాధను ఎవరికో పంచుకోను?

నన్ను రమ్మని వొక్కసారి రాయగూడదూ? నా కోసం వొక్కసారి

తన సహజ విలాసంతో వచ్చి హుషారుగా మాట్లాడేస్తున్న మహేష్‌ను చూచి శివరాం ముఖం తిప్పుకున్నాడు. కుమార్ ముఖం జేవురించగా మిర్రో వెనకు చూడసాగాడు.

సిగరెట్ వెలిగించుకుంటూ యధాలాపంగా తలెత్తిన మహేష్ అమితంగా ఆశ్చర్యం చెందాడు.

"అరె! ఏమంత 'డల్' గా వున్నారు యిద్దరికిద్దరూ? చుట్టూ ఈ సీసాలు, ఈ అమూల్యమైన కాలం వృధా చేయటానికా నన్ను పిల్చారు? కమాన్-వోపెన్ ది బాటిల్! ఎమైనా డ్యాన్స్ వగైరా కూడా ఉన్నాయా?"

"ఆ ఆ చేద్దాం అందరం కలిసి సెంట్రల్ జైల్లో!"

కుమార్ ఆవేశంగా అన్నాడు.

తెల్లబోయి చూచాడు మహేష్.

"కొంపలు మునుగుతుంటే నువ్వింత నిర్మలంగా నిశ్చింతగా ఎలా వున్నావు మహేష్? లేక ....తోడళ్లిద్దర్లూ ఏకమై మమ్మల్ని మధ్యవ ఫూల్స్ చేస్తున్నారా?"

తీవ్రంగా అడుగుతున్న శివరాంను చూచి మహేష్ ఉల్లాసం మాయమై గంభీరంగా మారిపోయాడు. విషయం యేదో జటిలమైనదేనని గ్రహించాడు.

"ఏమిటి? ఏం జరిగింది? ఏంజరిగింది? కమాన్ చెప్పండి? ఇంతవరకూ మీరేదో నన్ను హాస్యం చేస్తున్నారనుకున్నాను." ప్రతిపదంలో హాస్యం కురిపింపుతూ కుమార్ శివరాంల ముఖాలలోనిక లోతుగా చూస్తూ అడిగాడు మహేష్.

"వారెవ్వా విజంగా నీకేం తెలియదూ?" హేళనగా వింటున్న శివరాం మహేష్ వదనంలోకి చూస్తూ ఏదో అక్కడ దాగివున్న రహస్యాన్ని చదవటానికి ప్రయత్నిస్తున్నాడు.

మహేష్ కృద్ధుడయ్యాడు.

"డామిట్! ఏమిటీ న్యూసెన్స్? సంగతేమిటో సూటిగా చెప్పు"

ఆ కేకకు ఆ గది దద్దరిల్లింది.

"నీ చెమ్చాగాడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యెలా అయ్యాడు?"

ప్రతి పదం ఒత్తి ఒత్తి పలుకుతూ మహేష్ కనులలోనికి క్రూరంగా చూస్తూ ఉరిమాడు శివరాం.

మహేష్‌లో కూడా సహనం తరుగుతూన్నది.

"నీకన్నా నాకు చెమ్చాలెవరు? ఎవడు వాడు?" అన్నాడు క్రోధంలోనే ఎగతాళిగా.

మహేష్ నుండి యెటువంటి మాటవచ్చినా, ఏమి విసురువచ్చినా చచ్చి పట్టు పడివుండే ఓరిమి నేడు లేదు శివరాంలో- దెబ్బతిన్న పామువలె వున్నది అతడి స్థితి.

"ఇంకెవడు? నీ భార్య పాత ఫ్రెండ్- శ్రీమంత్ గాడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరయ్యాడు!"

మరుక్షణంలో అతడు మహేష్ కొట్టిన బలమైన చెంపదెబ్బతో నేల మీద వెల్లకిలా పడ్డాడు.

"యూ స్కౌండ్రల్..........."

ఆయాసంతో రొప్పుతున్న మహేష్ నోటివెంట వరుసగా తిట్ల వర్షం కురుస్తోంది. క్రిందపడ్డ శివరాంపైకి మరలా దూకుడుగా పోబోతున్న మహేష్‌ను కుమార్ పరుగునవచ్చి ఆపుచేశాడు.

"ఏమిటి తెలివితక్కువ?"

మహేష్ విప్పించుకునే స్థితిలో లేడు.

"రోగ్! ఏమిటి వాడు ప్రేలుతున్నది? నా మోచేతి పీశ్నకోపం భార్యగను నా కల్పించుకున్న హీనులురా మీరిద్దరూ! నీ కెంత ధైర్యం నా భార్య పేరెత్తటానికి?"

తెగ రొప్పుతూ నేలమీది శివరాంను షర్టు పట్టుకు లేపదీసి మరిన్ని దెబ్బలతో సన్మానించుతుండగా కుమార్ తీవ్రంగా ప్రతిఘటించాడు. అతి ప్రయత్నంమీద శివరాంను మహేష్ చేతులనుండి విడిపించగలిగాడు.

"స్టాపిట్ మహేష్- జరిగినది తెలుసుకో! మన రహస్యాలు మనమే ఇక్కడ అరచుకొని హేళన చేసుకుంటున్నాం ఈనాడు. రేపు ఇవన్నీ కోర్టులో పేపర్లలో పడి నదిమందీ పకపకలాడే పరిస్థితులు రాకుండా ఏదయినా ఆలోచించు"

"నో!" గది దద్దరిల్లింది మహేష్ స్వరంతో "ముందు ఆ యిడియెట్ క్షమార్పణలు చెప్పుకోవాలి. అప్పుడే నేనేమైనా వినేది."

మరి గత్యంతరం లేదన్నట్టు చూచాడు కుమార్ శివరాం తెస.

శివరాం పరిస్థితి అర్థంచేసుకున్నాడు.

మహేష్ వాలకం గమనించాడు- పచ్చినెత్తురు తాగేటట్లున్నది అతడి కనులలో కరాళనృత్యం చేస్తూన్న క్రౌర్యం. యెదురుబొదురుగా నిలబడి అతడిని తాను పడగొట్టనూలేడు–ఏమీ సాధించనూలేడు! మీదు మిక్కిలి మరిన్ని అవమానకరమైన మాటలూ దెబ్బలూ భరించటం మినహా! ముందు ఆవతలి విపత్కర స్థితి నుండి దాచే ఉపాయం చూచుకుంటే. తర్వాత యితడికి గోతులుతీసే అవకాశం యెప్పుడో దొరక్కపోదు.

అందుకే తలవాల్చి. మహేష్ రెండు చేతులనూ పట్టుకొని "సారీ" చెప్పాడు.

"సారీ మహేష్? ఐయామ్ వెరీ సారీ! అయినా మనకు మనం ఏమనుకున్నా ఫర్వాలేదులే. నేనెప్పుడో మరిచిపోయాను."

"ఊ....?" బింకంగా అన్నాడు మహేష్ అటుచూడనేలేదు.

కుమార్ ముందుకు వచ్చాడు.

"నువ్వు ఊళ్లోలేని రెండు రోజులలో ఎన్నెన్ని జరిగాయో నీకుతెలియదు. శివరాంను యెటువంటి నోటీసు లేకుండా ఈ రోజు ఉదయం ఆఫీసుకు వెళ్ళగానే రెండు నెలల జీతం ఇచ్చి, ఉద్యోగం నుండి తీసివేశారు. నన్ను విద్యున్న పాటున బాంబే బ్రాంచికి పొమ్మన్నారు. ఒక నెలలో దుబాయ్ వెళ్లే ప్రయత్నంలో ఉండమన్నారు."

కుమార్ ఎంత ఖంగారు, ఎంత గింజుకుంటూ చెప్పాడో అంత తాపీగా నిర్వికారంగా విన్నాడు మహేష్.


"ఏమిటి మహేష్? మాట్లాడవేమిటి?" పిచ్చిగా వూగిపోతూ అరిచాడు కుమార్.

"నేనిప్పుడు బాంబే వెళ్ళనూలేను, విదేశాలు అసలు వెళ్ళలేను?"

"బాస్ ఎందరెందరిదగ్గర ఎన్నెన్ని లక్షలు దిగమ్రింగి, యెన్నెన్ని సాయాలు చేస్తానని వాగ్దానాలు చేశాడో— అవన్నీ కక్కాలి. లేకుంటే కాలుకదవనీయరు నిన్ను, నిలువునా సజీవ దహనం చేస్తారు. ఆ లక్షలిచ్చినవాళ్ళు."

"మహేష్ నీకంతా ఎగతాళిగా వుందికదూ? ఇది నాకు—మాకు జీవన్మరణ సమస్య! నీకు కూడా! శివరాంసీటులో శ్రీమంత్‌ను-నీ తోడల్లుణ్ని కూర్చోబెట్టారు తెలుసా?"

లేడీ టైపిస్టు:



యెందుకన్నా మంచిదన్నట్టు కొంచెం దూరం తొలగి నిలబడ్డారు కుమార్ శ్రీమంత్ పేరును ఉచ్చరిస్తూ.

మహేష్ ఏమీ మాట్లాడకున్నా అతడు కింగ్ ఆఫ్ కింగ్స్. మూత ఓపెన్ చేసినతీరే అతడిలోని కసిని అంచనాలేసి చెప్పింది.

రెండు నిమిషాలలో సీసాను ఖాళీచేశాడు:

"ఎవడివన్నీ చేసినవాడు?"

"ఇంకెవరు? బాస్ వచ్చి పులిలా కూర్చున్నాడు ఆఫీస్‌లో!"

మహేష్ గిర్రున ఇటు తిరిగాడు.

"శ్రీ.........మంత్?"

పళ్ళ బిగువున ఉచ్చరిస్తూన్న అతడి చేతిలోని సీసా తునాతునకలై అతడి చేతినుండి రక్తం స్రవించసాగింది.

"ఇంజనీర్-అడ్మినిస్ట్రేషన్ కెలా చేరాడు?"

"ఏముంది? ప్రైవేట్ కంపెనీలలో అంతా బాస్ ఇష్టమే! ఇంజనీరేం ఖర్మ? ఓ వెల్డర్ కూడా- రేపు డైరెక్టర్ స్థానాన్ని చేరుకోవచ్చు. అలా చేరుకున్న వాళ్లు కూడా ఉన్నారుకూడా!"


కుమార్ శివరాంలవలె మహేష్ ఖంగారును ప్రదర్శించటంలేదు. అతడు కార్యవాది. ఆలోచిస్తున్నాడు నిశ్చలంగా. తన చేరుమాలుతీసి మహేష్ చేతి రక్తాన్ని తుడిచి కట్టు కడుతూ బెదురు బెదురుగా అన్నాడు కుమార్.

"ఆ రోజు శ్రీమంత్ మన చర్యలన్నీ గమనించాడని హెడ్ గుమస్తా చెప్పాడు. మనమూ చూచాము."

"ఊఁ...."

"అది నిర్లక్ష్యం చేసే యింతవరకూ తెచ్చుకున్నాం"

"…. … … … .. .. …. … … …."



ఇప్పటికీ చలనం లేని ఉక్కుమనిషిలాగా వున్నాడు మహేష్. "శ్రీమంత్ నీవాడేగనుక నువ్వే అతడిని ఆ పొజిషన్‌కు తెచ్చి మా రహస్యాలిలా చేశావేమో నని మొదట మేము అనుమానించాం. అందుకే శివరాం అలా మాట్లాడాడు!"

మండిపోతూ చూచిన మహేష్ ఏమీ మాట్లాడకున్నా అతడి చూపులు ఎదుటివాడిని కాల్చి భస్మం చేసేంత వాడిగా వున్నాయి.

ఫోన్ చేతికి తీసుకుని ఇంటినంబర్ డయల్ చేశాడు. "శశి వుందా ఇంట్లో నేను మాట్లాడాలి........ ఓ వాళ్ళ నాన్నగారింట్లోనా ? సరే"

అక్కడికి డయిల్ చేశాడు మరలా.

శశిరేఖే రిసీవ్ చేసుకుంది.

"శశీ.... మన కారు వస్తోంది నీకోసం. వున్నపళంగా ఇక్కడికి రా. డ్రైవర్‌కి తెలుసు నేనెక్కడున్నానో- అంతే ఫోన్‌లో ఏమీ చెప్పకూ, ఇక్కడ మాట్లాడుకుందాం."

"ఆమెగారెందుకిక్కడికి?"

కుమార్ శివరాంలు ఒకేసారి అడిగారు.

"మీ అనుమాన రోగాలు తీరటానికి"


"అదికాదు మహేష్ ఇప్పుడు మాకే అనుమానమూలేదు."


మహేష్ మాట్లాడకుండా అటుయిటు పచార్లు చేయసాగాడు.

శశిరేఖ వస్తూనే,

"ఎప్పుడొచ్చావు మహేష్? నువ్వు డైరెక్టుగా నాన్నగారింటికే వస్తానన్నావుకదా వూరెళ్లేముందు?" అన్నది.

"ఔననుకో ఉదయమే వచ్చాను. నీకు ఫోన్ చేసే టైముకూడా లేకపోయింది. ఇంతకూ నేను పంపిన సామానంతా........"





"ఆ.... నీవు చెప్పినట్టే అన్నీ వచ్చాయి. ఒరాప్రడు సాయంత్రమే వాళ్ళెవరో వచ్చి అవన్నీ చూసుకువెళ్లారు.".

"వ్హాట్....?" అదిరిపడుతూ అడిగారు వింటున్న కుమార్. మహేష్‌లు సంగతి మరీ ఘోరంగా వున్నది.

"ఔను వాళ్లు అని కొనుక్కున్నామన్నారు. నీకు అడ్వాన్సు ఇచ్చారంటగా?" శశి అడిగింది.

"ఆ ... పూర్తిగానే యిచ్చారు."

ఇటుతిరిగి గర్వంగా చూచాడు మహేష్ కుమార్ శివరాం వైపు.

"చూచారా? ఎవడు అరా తీసినా ఏమీ దొరకదు. సరుకు గోడౌన్సునుండి బయటకు తేకముందే నేను కొనుగోలుదారుడ్ని ఏర్పాటుచేసి వుంచుతాను. ఆ


పరుపులో ఒక్క పూచిక పుల్లకూడా నా యింట దొరకదు. నా పనులకు వాడను." శివరాం కుమార్‌లు కొంత తేలికపడ్డట్టు వూపిరి తీసుకున్నారు.


"కానీ మహేష్" శశి మెల్లగా చెప్పింది. "ఆ విషయమంతా శ్రీమంత్ నాకు తెలిపినట్టు మాట్లాడుతున్నాడు, వకుళతో సహా వేరే ఇంటికి వెళ్ళిపోయాడు.

భార్య నోటినుంచి శ్రీమంత్ విశేషాలు వినరావడం కుమార్ శివరాంల ముందు అవమానంగా తోచింది మహేష్‌కు.

"గెట్ హిమ్ గో టు హెల్" అన్నాడు కోపంగా.

"అదికాదు.................. ప్రమోషన్ వచ్చిందట........"





"స్టాప్" పైశాచిక స్వరంతో అరిచాడు. "యూ కెన్ గో మళ్లీ కారు పంపేయ్. మీ నాన్న యింటికికాదు మన యింటికి వెళ్లు"

కుమార్, శివరాంలు చూస్తుండగా జరిగిన ఈ అవమానానికి కన్నీళ్ళతో విష్క్రమించింది శశి.

మహేష్ రౌద్రాకారం శివరాంనూ కుమార్‌నూ మూగి వాళ్లను చేసి నిలబెట్టింది.

"మీ అనుమాన జాడ్యం తీరిందా?"

మ్రింగేసేట్లు చూస్తూ అన్నాడు మహేష్.

"ఎప్పుడో తీరింది కానీ ప్రస్తుతం ఆలోచించు మహేష్. నాకు కంగారొస్తోంది."


మహేష్ సిగరెట్ వెలిగించి మరికొంతసేపు ఆలోచించాడు మౌనంగా. సాలోచనగా అన్నాడు కొంతసేపటికి.

"కుమార్ శివరాంను తీసిపారేసినట్లు నిన్నెందుకు తీసేయలేదు? వాళ్ళకు నిజంగా మనమీద అనుమానమేనా? మనము వూరికే భయాలు పడుతు కుంటున్నామా?"

"అనుమానమే. ఖాయంగా నువ్వేమైనా నాకు చెప్పే అవకాశమిస్తేనా?"

"ఏమిటి?"





"వెంటనే తీసిపారెయ్యడానికి వీలున్నవాళ్లనే తీసివేస్తారు. కేవలం ఈ కంపెనీలో జేరి రెండేళ్లుమాత్రమే అయ్యింది. కానీ నేను పదేళ్లుగా వుంటున్నాను. నన్ను వాళ్లే తీసివేస్తే కొన్ని కొన్ని ప్రావిడెంట్ ఫండ్ వగైరాలు ఖచ్చితంగా ఇచ్చుకోవాలి. అంటే పెద్ద మొత్తాలన్నమాట నేనే రిజైన్ చేస్తే వాళ్ళవాన్ని ఇవ్వక్కర్లేనివి వుంటాయి. అది వాళ్లు ఆలోచించుతారు."

"ఎంక్వయిరీకి పెట్టొచ్చుగా"


"అదికాదు వేరు. ఎందుకంటే కంపెనీకి సంబంధించిన చాలా రహస్యాలు నాకు తెలుస్తాయికదా. ఇటు యూనియన్ వాళ్ళతో-అటు అనేకమంది ఉద్యోగులతో-కేసుల్లో చేసుకునే అనేక రహస్య ఒప్పందాలుంటాయి. అనేక

రహస్య ఒప్పందాలుంటాయి అనేక విషయాలలో. అందుచేత యెటువంటి తప్పులు చేసినా నా వంటి ఉద్యోగులను వెంటనే తీసివేసి శత్రువు చేసుకోలేరు. అది అన్ని విధాలా వాళ్ళకే నష్టం.

"అలాగని ఆ విషయం మరచిపోరు. అందుకే ఈ ట్రాన్స్ఫర్-ఈ ఫారిన్ ట్రిప్ ఆఫర్. ఇవి రెండూ నాకు ఉరిత్రాళ్ళే- నీవంటి పార్టీలు అనేకమంది ఉన్నారు నా చుట్టూ: వాళ్ల మొత్తాలకు జవాబు చెప్పాలి. పిల్లల్ని భార్యనూ, ముసిలి తల్లిదండ్రులనూ వదలి విదేశం వెళ్లడం అంటే అదీ కష్టమే. ఫలితంగా నా అంత నేనే రిజైన్ చేస్తే అది వాళ్లకు లాభం"

"అంతేనని మురియకండి మహానుభావా"





వక్ర చూపులతో హెడ్‌క్లార్క్ ప్రవేశించాడు.

"స్టోర్సులో వుంచే సామానంతా లెక్కలూ· తనిఖీలూ జరుగుతున్నాయి. శ్రీపంత్ బాబుగారు.........."

'నువ్వు చెప్పేది సూటిగాచెప్పి, పో యిక్కడనుండి" కర్కశంగా అన్నాడు మహేష్.


"ఏముందండీ? గొడౌన్సూ, స్టోర్సూ- అన్నీ తనిఖీలు జరుగుతున్నాయి."


"యెవరు చేస్తున్నారు?"

"ఇంకేమిటండి. యజమానులే శ్రీమంత్ బాబుగారుకూడా పెద్ద కుర్చీలో కూర్చున్నారు కదండీ"

"ఛా...!" అరిచాడు మహేష్

"ఆ....ఆ.... ఆదేమండి పెద్ద లిస్టు తయారుచేశారు. నన్నుకూడా ఏసెయి లేదుగనక యింకా ఈవాట్టిలు అటూ యిటూ మోసే అవకాశం మిగిలించినాకు" పళ్లు యికిలించే లోపున మహేష్ అరిచి చూచాడు.





"ఏమిటో గట గల ఏడవరా రాస్కెల్ నీకేం భయంలేదు. నీముడుపు నీకు యెప్పుడూ దక్కుతుంది."

మహేష్ విసిరిన వంచలకట్ట చూచిన హెడ్‌క్లార్క్ ముఖం వికసించింది. జతి పోరిజే కట్టడింది

అటు ఇటు చూచి, పాతకోటు లోపలి జేబులోనుండి కాగితం తీశాడు.

"ఇదిగో ఇది మీరే చూసుకోండి. నేను పెత్తున్నామమరి!"

పక్షి ఎగిరినట్లే వేగంగా నిష్క్రమించాడు.

ఆ కాగితంలోని వివరాలు చూసుకున్న ముగ్గురి ముఖాలు మాడిపోయాయి

మహేష్‌లో యింతవరకూవున్న బింకం సడలిపోయింది.

ముఖం కక్షతో కసితో బెబ్బులి వదనం వలె క్రౌర్యం సంతరించుకున్నది.

కుమార్ ఆ కాగితాలలోని విషయాలను తిరగాబోర్లావేసి మరీ చదువుతుంటే శివరాం గజ గజా వణకసాగాడు.

శివరాం పర్సనల్ ఫైల్ వగయిరాలు యింకా ఆఫీసులోనే వున్నాయి. అవి కలెక్టు చేసుకునేముందు, అతడు కొన్ని దర్యాప్తులకు సంజాయిషీ యిచ్చుకోవాలి

కుమార్‌ను బాంబే వెళ్ళమనడం కేవలం నామకార్థం మాత్రమే.

(సశేషం)

Edited & Published by V. Leelavathy Raghavaiah. at 3-5-1039/1 Narayanaguda. Hyderabad-20 & Printed by P. Ramakrishna at Raghava Printers. 1-8-4/1/1. Chikkadpalli. Hyderabad-500 000.